# క్రాంతి

### లోపలి పేజీల్లో...


రాష్ట్రాల పునర్విభజన..... 5
పాలస్తీనా పోరాటం..... 12
సంఖ్యావాహిని.... 14
కా॥ పురుషోత్తం హత్య.... 27
పుతిన్ పర్యటన..... 36
నూతన నిర్బంధ చట్టం..... 39



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) [పీపుల్స్‌వార్] రాష్ట్రకమిటీ అధికార పత్రిక

సంపుటి : 24 సంచిక : 6 | నవంబరు-డిసెంబరు 2000 | వెల : ఐదు రూపాయలు


## యావత్తు విప్లవ ప్రజానీకానికి స్ఫూర్తినిస్తూ, భారత భూమిపై ఒక గుణాత్మకమైన నూతన పోరాటశక్తిగా ఆవిర్భవించిన

# ''ప్రజా గెరిల్లా సైన్యం''




భారత విప్లవంలోని చారిత్రాత్మక మలుపుగా, కొనసాగుతున్న ప్రజాయుద్ధంలో మైలురాయిగా ఈ డిసెంబరు 2న ప్రజాగెరిల్లా సైన్యం ఆవిర్భవించింది. ఇది భారత చరిత్రలో అరుణాక్షరాలలో లిఖించదగ్గ విశిష్ట ఘటన. ప్రపంచ విప్లవానికి, భారత విప్లవానికి సంబంధించి ఇదొక చారిత్రక ఘట్టం. నక్సల్బరీ నుండి నేటి దాకా భారత ప్రజాయుద్ధంలో నేలకొరిగిన వేలాదిమంది కమ్యూనిస్టు విప్లవకారుల, పీడిత ప్రజల స్వప్నాల సాఫల్యమే ప్రజాగెరిల్లా సైన్యం. ఇది భారతదేశంలో కార్మికవర్గ పార్టీ నాయకత్వంలోని మొట్టమొదటి ప్రజాసైన్యం. ఇది పీడిత ప్రజానీకానికి గొప్ప ఉత్తేజాన్నిస్తుంది. సామ్రాజ్యవాదులను, వారి కావలికుక్కలను హడలెత్తిస్తుంది........

# ఆత్మరక్షణ ఎత్తుగడల ద్వారా మన బలగాలను కాపాడుకుంటూ, శత్రువుపై బలమైన దెబ్బలు తీయండి!

ప్రజాగెరిల్లా సైన్య వీరయోధులకు,

భారత భూమిపై ఒక గుణాత్మకమైన నూతన పోరాటశక్తిగా ఏర్పడటానికి ఒక కేంద్రీకృత నాయకత్వంలో సంఘటితమైన యువ గెరిల్లా యోధులందరికీ సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] అరుణారుణ విప్లవ శుభాకాంక్షలందిస్తున్నది. ఈ డిసెంబర్ 2 భారత విప్లవంలోని చారిత్రాత్మక మలుపుగా, కొనసాగుతున్న ప్రజాయుద్ధంలో మైలురాయిగా, భారతచరిత్రలో అరుణాక్షరాలతో లిఖించబడుతుంది.

భారతదేశంలోని అడవులు, మైదానాలలో తన విన్యాసాలు సాగిస్తూ అశేష రైతాంగాన్ని భూస్వామ్యం నుండి విముక్తం చేసేందుకు, వ్యవసాయకూలీ, పేద రైతాంగం నుండి వేనవేల మందిని రిక్రూట్ చేసుకుంటూ మరింత శక్తివంతమవుతూ, వెనకబడిన ప్రాంతాలను ముందుగా విముక్తం చేసి, అంతిమంగా నగరాలను పట్టుకుని దేశావ్యాప్త విజయాన్ని సాధించేటటువంటి ఎర్రసైన్యం గురించిన మహత్తర భావన మన ప్రియతను నాయకుడు కా॥ చారుమజుందార్ అమరుడైన నాటి నుండి నేటి వరకు నేలకొరిగిన కమ్యూనిస్టు విప్లవకారుల ఊహలను, స్వప్నాలను రంజింపజేస్తూ వచ్చింది. 1967 నాటి మహత్తర నక్సల్బరీ సాయుధ పోరాట వెల్లువ నుండి, భారతదేశంలో

## పి.జి.ఏ. ఆవిర్భావ దినం సందర్భంగా కేంద్రకమిటీ సందేశం !

ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకెళ్ళే క్రమంలో అసంఖ్యాకంగా వీర గెరిల్లా యోధులు నేలకొరిగారు. భారతీయ గ్రామ సీమల్లో కదం తొక్కుతూ పోయే ఎర్రసైన్యం స్వప్నాన్ని సాఫల్యం చేసేందుకు పలు ప్రయత్నాలు జరుగుతూ వచ్చాయి. 1970, అక్టోబర్ 27న వ్యవసాయకూలీ, పేద రైతాంగ యోధులు మగుర్జాన్ పోలీసు క్యాంపుపై సాయుధ గెరిల్లా దాడిచేసి పోలీసుల నుండి రైఫిల్స్ గుంజుకున్న సంఘటన, భారతదేశంలో ప్రజాసైన్య నిర్మాణ క్రమంలో ఓ మైలురాయిగా గుర్తింపు పొందింది.

ప్రజాగెరిల్లా సైన్య ఆవిర్భావం మగుర్జాన్ స్ఫూర్తిని తనదిగా చేసుకుంటుంది. మన విప్లవం యొక్క ప్రస్తుత దశలో భారత కార్మిక వర్గపు చారిత్రక కర్తవ్యాన్ని వీరోచిత సాధనంగా నెరవేర్చి విప్లవ స్వప్నాన్ని సాఫల్యం చేస్తుంది.

భారతదేశంలో కార్మికవర్గ పార్టీ నేతృత్వంలోని మొదటి ప్రజాసైన్యంగా పి.జి.ఏ. ఆవిర్భావ వార్త విప్లవ శ్రేణులకు, విప్లవ ప్రజాసంఘాలకు, భారత విప్లవాభిమానులకు, పీడిత ప్రజానీకానికి గొప్ప ఉత్తేజాన్నిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదులకు వారి కావలి కుక్కలకు వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటం చేస్తున్న పీడిత ప్రజలను, జాతులను, ప్రపంచ కార్మికవర్గ విప్లవ శక్తులను కూడా ఇది ప్రభావితం చేస్తుంది. నిజంగా, ప్రపంచ విప్లవానికి భారత విప్లవానికి సంబంధించి ఇదొక చారిత్రక ఘట్టం.

### పి.జి.ఏ. ఆవిర్భావం చారిత్రక ప్రాముఖ్యం కల్గిన ఘటన – ఎందువల్ల?

మొదటగా కార్మికవర్గ పార్టీ నాయకత్వంలో భారతగడ్డపై మొట్టమొదటి రెగ్యులర్ ప్రజా గెరిల్లా సైన్యంగా పి.జి.ఏ.కి ఎనలేని ప్రాముఖ్యత వుంది. శతాబ్దాల భారత చరిత్రలో బ్రిటీష్ వలసవాదులకు, వారి భూస్వామ్య తొత్తులకు వ్యతిరేకంగా అనేక సాయుధ పోరాట వెల్లువలు, ప్రత్యేకించి ఆదివాసీ రైతాంగ గెరిల్లా పోరాటాలు, ప్రఖ్యాత రైతాంగ సాయుధ పోరాటాలు జరిగాయి. కానీ, కార్మికవర్గ నాయకత్వ లోపం వల్ల అవన్నీ విఫలమయ్యాయి. 1946 నుండి 51 వరకు జరిగిన తెలంగాణా సాయుధ పోరాట వెల్లువ, అప్పటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వ ద్రోహ ఫలితంగా సానుకూల పరిస్థితులున్నప్పటికీ ప్రజాసైన్యాన్ని నిర్మించలేక పోయింది. మగుర్జాన్ సంఘటన సైన్య నిర్మాణానికి మొట్టమొదటి తీవ్ర ప్రయత్నం చేసినప్పటికీ, రెగ్యులర్ ప్రజాసైన్య నిర్మాణంలో విఫలమైనందున నక్సల్బరీ తరువాత విప్లవోద్యమం స్థావర ప్రాంతాలను స్థాపించే ఉన్నత స్థాయికి ఎదగలేక పోయింది.

రెండవది, శాంతియుత పద్ధతుల్లో, పార్లమెంటరీ ఎన్నికల మార్గంలో రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలనే కాలం చెల్లిన రివిజనిస్టు సిద్ధాంతాన్ని నడ్డి విరవటంలో దాని ప్రాముఖ్యత వుంది. పి.జి.ఏ. స్థాపన దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మార్గాన్ని తిరిగి ధృవీకరించడమే.

అర్ధవలస-అర్ధభూస్వామ్య భారతదేశంలో విశాల గ్రామీణ ప్రాంతంలో ముందుగా విముక్తి ప్రాంతాలను ఏర్పర్చి, అంతిమంగా నగరాలను చుట్టుముట్టి దేశవ్యాప్త విజయాన్ని సాధించడమే దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మార్గంగా వుంటుంది.

మూడవది, సామ్రాజ్యవాదం సంక్షోభంలో గొంతులోతు కూరుకపోయి, ఈ సంక్షోభ భారాన్ని ప్రపంచీకరణ, స్వేచ్ఛా పెట్టుబడి, ప్రైవేటీకరణ పేరున ప్రజలపైకి నెడుతూ, భారత పాలకవర్గాలు ప్రజా వ్యతిరేక సామూహిక దాడిని ఆరంభిస్తున్న ఫలితంగా, ప్రజలు పోరాటాల వెల్లువలోకి వస్తూ, పాలకవర్గ పార్టీలన్నీ ప్రజల అసహ్యానికి గురై, నిజమైన ప్రత్యామ్నాయం కోసం ప్రజలు అన్వేషిస్తున్న క్లిష్టమైన చారిత్రక సంధి సమయాన పి.జి.ఏ. ఆవిర్భవించటంలో దాని ప్రాముఖ్యత వుంది.

నాల్గవది, ప్రత్యేకించి, మహత్తర నక్సల్బరి సాయుధ వెల్లువ నాటి నుండి దశాబ్దాలుగా భారతదేశంలో కొనసాగుతున్న వర్గ పోరాట ఫలంగా పి.జి.ఏ. ఆవిర్భావంలో దాని ప్రాముఖ్యత వుంది. '40ల నాటి తెలంగాణా సాయుధ పోరాట వెల్లువ, తెభాగా, పునప్రావాయలర్

తిరుగుబాట్ల నుండి, '60ల చివర '70ల ప్రారంభం నాటి నక్సల్బరీ, శ్రీకాకుళం, భీర్భూమ్, ముషాహరి, దేబ్ర, గోపీవల్లభ్‌పూర్ పోరాటాల నుండి, '80ల, '90ల నుండి నేటి వరకు ఎన్.టి., డి.కె., ఏ.పి., బీహార్‌లలో కొనసాగుతున్న విప్లవ పోరాటాల ఉన్నత దశగా పి.జి.ఏ. ఏర్పాటైంది. భారతదేశంలో గుణాత్మకంగా వర్గపోరాటాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఈ పోరాటాలు, ఘటనల నుండి గట్టి గుణపాఠాలు తీసుకున్న ఫలితమే పి.జి.ఏ. ఏర్పాటు.

భారతదేశ పరిస్థితులలో ప్రజాసైన్య నిర్మాణక్రమం నిస్సందేహంగా అత్యంత కష్టభూయిష్టంగానే వుంటుంది. విప్లవ ప్రారంభం నుండే సాయుధ విప్లవం, ప్రతీఘాతుక సాయుధ విప్లవంతో ఢీకొంటూ, విప్లవం తొలినాళ్ళలోనే 1927 ఆగస్టులోనే ప్రజావిముక్తి సైన్య నిర్మాణం జరిగిన చైనా లాగ కాకుండా, భారతదేశంలో ప్రాథమిక స్థాయిలో మాత్రమే మనం సైన్యాన్ని నిర్మిస్తున్నాము. ఎన్.టి., డి.కె.లలో వర్గ పోరాటం తీవ్రమైన క్రమంలో అది సాయుధ గెరిల్లా దళాల నిర్మాణ రూపం తీసుకుని, '80ల ద్వితీయార్థంలో అది సాధారణ రూపం అయింది. అయితే 1980లో సి.పి.ఐ. (యం-యల్) (పీపుల్స్‌వార్) ఆవిర్భవించిన ప్రారంభ కాలం నుండే డి.కె.లో సాయుధ దళ నిర్మాణం ప్రధాన రూపంగా వుండింది. శత్రు సాయుధ బలగాలకు వ్యతిరేకంగా జరుగుతున్న గెరిల్లా యుద్ధంలోనే మన దళాలు మరింత రాటుదేలి, సంఖ్యలో, కాల్పుల శక్తిని పెంచుకోవటంలో రాశిలోను, వాశిలోను అభివృద్ధి సాధించాయి. క్రమంగా శత్రు బలగాలతో గెరిల్లా యుద్ధం మరింత తీవ్రమైన దశలో, మొత్తం దళాల పనివిధానంలో మిలటరీ లక్ష్యాలు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. 1995లో నిర్మాణ కర్తవ్యాల నుండి మిలటరీ కర్తవ్యాలు వేరు చేయబడి, రెగ్యులర్ సైన్యం యొక్క బీజరూపంగా డి.కె.లో మొదటి ప్లాటూన్ ఏర్పాటై, తరువాత ఎన్.టి.లో కూడా ప్లాటూన్ ఏర్పడింది. విడివిడిగా విధులను నిర్వర్తిస్తున్నప్పటికీ గడచిన 5 సం॥లలో మరిన్ని ప్లాటూన్లు, స్పెషల్ గెరిల్లా దళాలు వునికిలోకి వచ్చాయి.

వివిధ రీజియన్లలోని మన గెరిల్లా బలగాలు ఆలస్యంగానే ఒక కేంద్ర నాయకత్వం (కమాండ్) కింద సంఘటితమైనాయి. అందుచేత ఆలస్యమైనప్పటికీ భారతదేశంలో సాయుధ పోరాట వస్తుగత అభివృద్ధి మొత్తం క్రమానికి చెందిన సహజ ఫలితమే పి.జి.ఏ. ఆవిర్భావం. గెరిల్లా దళ సభ్యులుగా మీరంతా ఇప్పుడు ఒక కేంద్ర కమాండ్ కింద సంఘటితమైన, పి.జి.ఏ. ఆవిర్భవించడం వెనుక, భూస్వామ్య గూండాలు, ప్రభుత్వ పోలీసు బలగాలతో జరిగిన సుదీర్ఘ సాయుధ ఘర్షణల చరిత్ర వుంది. మీరు సంఘటితమై పి.జి.ఏ.గా ఆవిర్భవించినందుకు ఎన్.టి., డి.కె., ఈస్ట్ రీజియన్, ఏ.పి.లోని దక్షిణ తెలంగాణ, నల్లమల; బీహార్‌లోని మగధ్, కోయిల్-కైమూర్ ఉద్యమ ప్రాంతాలలోని ప్రజలతో పాటు పార్టీ కూడా గర్విస్తోంది. శత్రువుపట్ల వర్గకసితో పట్టు వీడని మీ పోరాటం, ప్రజల పట్ల, ప్రజాస్వామికంపట్ల మీ దృఢమైన విశ్వాసం, శత్రువుపై మీ వీరోచిత ప్రతిఘటన, దాడులే, విప్లవంపై ప్రజలకు విశ్వాసాన్ని పెంచి, భారతదేశంలోని ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకుపోతూ, దోపిడీ ప్రభుత్వాన్ని నాశనం చేసి, పాలకవర్గాలను కూలదోసి, సోషలిజం కమ్యూనిజాల స్థాపనలో మొదటి అడుగుగా నూతన ప్రజాస్వామిక రాజ్యాన్ని, సమాజాన్ని స్థాపించేందుకు ప్రజలను రాజకీయంగా సిద్ధం చేస్తాయి.

అన్ని విప్లవాల లాగ భారతదేశంలో కూడా సాయుధశక్తితో రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకోవడమే కేంద్ర కర్తవ్యం. బలమైన ప్రజాసైన్యం సహాయంతో మాత్రమే పీడిత ప్రజలు స్వంత రాజ్యాధికారాన్ని సాధించగలరు. ప్రజల నిర్మాణాత్మకమైన సాయుధ శక్తి యొక్క దృఢమైన వ్యక్తీకరణే ప్రజాగెరిల్లా సైన్యం.

ప్రజల ప్రజాస్వామిక రాజ్యాధికార అంగాలను స్థాపించడానికి ప్రజారాసుల ఈ సంఘటిత సాయుధ శక్తే హామీనిస్తుంది. ఎన్.టి., డి.కె.లలో ప్రజాగెరిల్లా బలగాలు శత్రుదాడులను తిప్పికొడుతూ, ఎదురుదాడులు చేసేచోటల్లా ప్రజలు తమ రాజకీయాధికారాన్ని అమలు చేయగలుగుతారు. ప్రజా రాజ్యాధికార అంగాలను నిర్మించి, శక్తివంతం చేయటంలో ప్రజలకు సహాయం చేయటం ద్వారా పి.జి.ఏ. ఆవిర్భావం మొత్తం పరిస్థితిలో గుణాత్మకమైన మార్పును తీసుకొస్తుందనటంలో సందేహం లేదు.

మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనటం పి.జి.ఏ. గొప్ప శక్తులలో ఒకటి. మన దళాల్లో మూడవ వంతు మహిళా గెరిల్లాలున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో సాయుధ పోరాటంలో మహిళలు పాల్గొనటం భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఇంతకు ముందెన్నడూ లేదు. శతాబ్దాలుగా భూస్వామ్య, సామ్రాజ్యవాద అణచివేతకు గురై భారత సమాజానికి దూరం చేయబడిన ఆదివాసీలు మన దళాల్లో పెద్ద సంఖ్యలో వుండటం మరొక ముఖ్యాంశం. పి.జి.ఏ.లో మెజారిటీ పోరాట యోధులు నిరుపేద రైతుకూలీ, పేద రైతాంగ వర్గాలు, ప్రత్యేకించి సామాజిక అణచివేతకు గురౌతున్న దళితుల నుండి వచ్చినవారే. విప్లవ అవసరాలు ప్రజలచే సంరక్షింపబడుతూ, వారి క్రియాశీల మద్దతుతో శక్తివంతమవుతున్న ప్రజల సైన్యమే పి.జి.ఏ.

నేడు, సంఖ్యాపరంగా పి.జి.ఏ. చాలా చిన్న శక్తి. కానీ, దాని రాజకీయ ప్రాముఖ్యత గొప్పది. రెండు దశాబ్దాల కాలంలో చిన్న గెరిల్లా యూనిట్లుగా శత్రువుతో నిరంతర యుద్ధంలో రాటుదేలుతూ; భూమి, భుక్తి, విముక్తి కోసం జరుగుతున్న సాయుధ విప్లవంలోనే పుట్టి, విశాల ప్రజారాసుల మద్దతును కూడగట్టుకుని దృఢమైన ప్రజాపంథా పునాదులు కలిగిన సైన్యం ఇది.

మీ బలం చిన్నదే అయినప్పటికీ మీ ఎదుట సవాళ్ళు విసిరే కర్తవ్యాలున్నాయి. నిరంతర పోరాట ఎత్తుగడల ద్వారా శత్రుబలాన్ని విచ్ఛిన్నం చేసి, మన బలగాలను కాపాడుకోవటం, ప్రజల్ని కూడగట్టి బలమైన విప్లవ ప్రజా పునాది నిర్మించటం; విప్లవ రాజకీయాధికార అంగాలను నిర్మించి, రక్షించటం, రైతాంగ యువకులను పి.జి.ఏ.లో రిక్రూట్ చేసుకుని విస్తృత ప్రజా మిలీషియాను నిర్మించటం; ఉత్పత్తిలో పాల్గొనటం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచుకోవడానికి సహాయపడటం, అన్నింటికన్నా ముఖ్యమైనది పార్టీ నిర్మాణాలను గ్రామస్థాయి వరకు అంతటా ఏర్పాటు చేయటం వంటి బృహత్తర కర్తవ్యాలు మీ ముందున్నాయి.

ఈ కర్తవ్యాలను సరిగా నిర్వర్తించినపుడే, ఎన్.టి, డి.కె.లలో గెరిల్లాజోన్లను మనం సంఘటితం చేసుకుని, వర్గ పోరాటం తీవ్రంగా వున్న ఇతర రీజియన్లలో గెరిల్లాజోన్లు స్థాపించి, మొదట డి.కె. తరువాత వరుసగా ఎన్.టి., ఇతర రీజియన్లలో విముక్తి ప్రాంతాలు ఏర్పాటు చేసే వైపుగా మనం ముందుకు పోగలం.

ఈ కర్తవ్య నిర్వహణలో పి.జి.ఏ. ప్రధాన బలగాలైన కంపెనీలు-ప్లాటూన్‌లు, ద్వితీయ బలగాలైన స్పెషల్ గెరిల్లా దళాలకు, లోకల్ గెరిల్లా దళాలకు, పునాది బలగమైన ప్రజా మిలీషియాకు సహాయ సహకారాలందించాలి. శత్రువు అన్నివైపులా పెద్ద ఎత్తున జరుపుతున్న దాడి మధ్యలోనే ఈ కఠోరమైన కర్తవ్యాలను నెరవేర్చాలి.

పి.జి.ఏ. ఏర్పాటు ఆలస్యమైనందున ఇప్పటికే కేంద్ర హోంశాఖ

నాయకత్వంలో ఏ.పి., ఎం.పి., మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా ఐదు రాష్ట్రాల జాయింట్ ఆపరేషనల్ కమాండ్ (జె.ఒ.సి.) ఏర్పడి, వివిధ రాష్ట్రాల మధ్య మంచి సమన్వయంతో గత ఏప్రిల్ నుండి మొట్టమొదటి దేశ వ్యాప్త అణచివేత క్యాంపెయిన్ ప్రారంభించడానికి తాత్కాలికంగా శత్రువు పైచేయి సాధించడానికి అవకాశమేర్పడింది. అప్పటినుండి చెప్పుకోదగిన స్థాయిలో శత్రుదాడులు పెరిగాయి. శత్రు బలగాల శిక్షణ, కాల్పుల సామర్థ్యం, సమాచార సేకరణ, పరస్పర సహకారం, చర్యల వేగం-సమన్వయం మొదలైనవి చెప్పుకోదగిన స్థాయిలో అభివృద్ధి అయ్యాయి. సాధ్యమైనంత తక్కువ సమయంలో తిరిగి చొరవను చేజిక్కించుకుని వీటన్నింటిలో మనం కూడ పురోగతి సాధించాలి. ఈరోజు మన ముందున్న అత్యంత ప్రాముఖ్యతగల తక్షణ కర్తవ్యం ఇది. పి.జి.ఏ. క్రియాశీలక పాత్రతో ఈ సవాల్‌ను అధిగమించగలమని సి.సి. పూర్తి ఆత్మవిశ్వాసంతో వుంది. ఆత్మరక్షణ ఎత్తుగడల ద్వారా మన బలగాలను కాపాడుకుంటూనే, శత్రువుపై బలమైన దెబ్బలు తీసేందుకు పి.జి.ఏ.కి. సి.సి. పిలుపునిస్తున్నది. పరస్పర సహకారంతో కూడిన దాడుల క్యాంపెయిన్ ద్వారా శత్రువు మనోస్థైర్యాన్ని దెబ్బతీసి, శత్రుదాడులకు జవాబుగా ప్రజల్ని సాయుధంగా కదిలించడం ద్వారా మీరు గొప్ప విజయాలను సాధించగలరు.

అభివృద్ధి నిరోధక భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక ధర్మయుద్ధంలో మీరు ఒంటరిగాలేరు. భారత నూతన ప్రజాసైన్యానికి, పి.జి.ఏ.కు చెందిన వీర గెరిల్లా యోధులు మీరు. అనేక ప్రపంచ కార్మికవర్గ సాయుధ సైనిక బలగాల్లో మీదొక బలగం అయింది. ఫిలిప్పైన్స్ గడ్డపై నూతన ప్రజాసైన్యానికి చెందిన మీ సహయోధులు చేస్తున్నట్లు, పెరూలో ప్రజావిముక్తి సైన్యపు సహచర కామ్రేడ్స్ చేస్తున్నట్లు, నేపాల్, టర్కీ ఇంకా అనేక దేశాల సాయుధ సైనిక శిబిరాలకు చెందిన కామ్రేడ్స్ తమ సొంతగడ్డపై చేస్తున్నట్లు, భారతగడ్డపై సామ్రాజ్యవాదం, అన్నిరకాల అభివృద్ధి నిరోధకులకు గోరీ కట్టేందుకు గోతిని తవ్వుతూ ప్రపంచ కార్మికవర్గ సైన్యంలో భారత విప్లవ బలగం భాగమైంది. చియాపాస్‌లో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటవాదులతో, పాలస్తీనా భూభాగంలో, చెచెన్యాలో, కుర్దిష్ భూభాగంలో, తమిళ ఈలం (శ్రీలంక)లో, కాశ్మీర్‌లో, అస్సాం, నాగాలాండ్, బోడో భూభాగంలో మణిపూర్ ఇంకా అనేకచోట్ల ప్రపంచవ్యాప్తంగా జాతి పోరాటాల, కార్మికవర్గ విప్లవ పోరాటాలకు చెందిన వీరయోధులతో చేయి చేయి కలిపి భారతదేశంలో సామ్రాజ్యవాదం, వారి కావలికుక్కలకు వ్యతిరేకంగా మీరు యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు.

గత కొన్ని సం॥లుగా వరుస నష్టాలు జరిగిన తర్వాత ప్రత్యేకించి, గత సం॥రం మన ముగ్గురు ప్రియతమ నాయకులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీల అమరత్వం తరువాత తీవ్రంగా బలహీనపడి పోయిందంటూ మన పార్టీ, విప్లవోద్యమంపై భారత పాలకవర్గాలు వ్యాపింపజేస్తున్న పుక్కిటి పురాణాలను బద్దలుకొడుతూ ఈ చారిత్రక దినాన పి.జి.ఏ. ఆవిర్భవించింది. వారి కలలను నిజం చేస్తూ, ఆ అమరులకు అందించే నివాళే పి.జి.ఏ. ఏర్పాటు. భారతదేశంలో ఎదుగుతున్న విప్లవోద్యమం, ప్రజా గెరిల్లా బలగాల, పార్టీ శక్తికి ఇది చిహ్నం. మనదేశంలో అజేయమైన ప్రజాయుద్ధ కొనసాగింపుకు ఇది సూచన. ఇక పాలకవర్గాలు వణికిపోక తప్పదు. భూస్వామ్య దళారీ నిరంకుశ పెట్టుబడి, సామ్రాజ్యవాదుల ముప్పేట దోపిడీనుండి ప్రజల్ని విముక్తి చేసి, సోషలిజం-కమ్యూనిజాలకు బాటలు వేసేందుకు పార్టీ నాయకత్వంలో పి.జి.ఏ. మరింతగా శక్తివంతమవుతుంది.

* ప్రజా గెరిల్లా సైన్యం వర్ధిల్లాలి!
* సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] వర్ధిల్లాలి!
* పి.జి.ఏ.లోకి అనేకమంది పోరాటయోధుల్ని రిక్రూట్ చేద్దాం!
* విముక్తి ప్రాంత లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం!
* పి.జి.ఏ.ను శత్రు ఆయుధాలతో సాయుధం చేద్దాం!

**సి.పి.ఐ. (ఎం-ఎల్) [పీపుల్స్‌వార్]**
**తేది: 2-12-2000 కేంద్రకమిటీ (ప్రొవిజనల్)**

**(7వ పేజీ తరువాయి)**

## నిజమైన ప్రజల అధికారాన్ని నెలకొల్పడానికి పోరాటాన్ని ముందుకు తీసుకుపోదాం!

ఎన్నో ప్రాంతాలు ప్రత్యేక రాష్ట్రాల్ని డిమాండ్ చేస్తున్నా కేవలం మూడింటికే ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి దొరికింది. పాలకులు వీటిని పరీక్షాత్మకంగా చూస్తున్నారు. ఫలితాల్ని బట్టి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించు కోవాలనుకుంటున్నారు. ప్రత్యేక తెలంగాణా (ఏ.పీ. నుండి), విదర్భ (మహారాష్ట్ర నుండి), కొడగు (కర్నాటక నుండి), గూర్ఖాలాండ్, కమాత్‌పూర్ (పశ్చిమబెంగాల్ నుండి), బోడోలాండ్ (అస్సాం నుండి), బుందేల్‌ఖండ్ (యు.పీ. నుండి)- ఇంకా కొన్ని వున్నాయి. ఈ ప్రాంతాల డిమాండ్లన్నీ ఇంకా నెరవేరలేదు. ఈ ప్రాంతాల్లో తీవ్రమైన పోరాటం చేస్తే తప్ప ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడటం కల్ల.

కొత్తగా ఏర్పడ్డ ఝార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో పీడిత ప్రజల్లో విప్లవ శక్తులు ఒక బలమైన పునాదిగా వున్నారు. ఈ రాష్ట్రాల ప్రజలు ఈ విప్లవోద్యమాలపై నిర్బంధాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేయాలి. ఈ రాష్ట్రాల జైళ్ళలో వున్న రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని డిమాండు చేయాలి. కేంద్ర బలగాలను వాపస్ తీసుకోవాలని డిమాండు చేయాలి. ఇంతే కాదు ఈరెండు రాష్ట్రాల్లో ఆదివాసీ జనాభా పెద్ద సంఖ్యలో వున్నారు కాబట్టి రాజ్యాంగంలో 6వ షెడ్యూల్‌లో ప్రకటించిన విధంగా స్వతంత్ర కౌన్సిల్స్ ఏర్పాటు చేయాలని డిమాండు చేయాలి.

చివరగా, ఈ రాష్ట్రాల పోరాటాన్ని ముందుకు నడిపించాలి. ప్రజల చేతిలోకి నిజమైన అధికారం వచ్చేందుకు ఈ పోరాటం వుండాలి. గ్రామ స్థాయిలో కింది నుండి పైదాకా కొత్త ప్రజాధికారాన్ని స్థాపించాలి. అధికారాన్ని చేజిక్కించుకున్న అర్ధ భూస్వామ్య-దళారీ పాలకుల్ని తొలగించి కొత్త ప్రజాధికారాన్ని స్థాపిస్తే కానీ నిజమైన ప్రజాస్వామ్యం రాదు. భూమి, అడవులు, ఇతర ప్రకృతి వనరులూ ప్రజల నియంత్రణలోకి వస్తే కానీ, నిజమైన ప్రజాస్వామ్యం వచ్చినట్లు కాదు. అధికార వికేంద్రీకరణ అయినట్లూ కాదు. ఇలాంటి ప్రక్రియ భారత ప్రజా రిపబ్లికుల స్వేచ్ఛాయుత యూనియన్‌గా ఏర్పడటంలో మొదటిమెట్టుగా వుంటుంది. ❑

# రాష్ట్రాల విభజన పోరాటాన్ని మరింత ముందుకు తీసుకుపోదాం!

## భూమి, అడవి, పరిశ్రమలపై ప్రజల అధికారాన్ని నెలకొల్పుదాం!!

ఎట్టకేలకు 2000 సం॥ నవంబర్ 1న ఉత్తరాంచల్, ఝార్ఖండ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు ఏర్పడ్డాయి. దశాబ్దాల పోరాటం తర్వాత ఈ రాష్ట్రాల ప్రజలు పాక్షిక విజయాన్ని సాధించారు. అన్ని పాలక వర్గాల పార్టీలు మొదటి నుండీ వ్యతిరేకించినా చిట్టచివరికి ప్రజల ఆకాంక్షలకు తల ఒగ్గక తప్పలేదు. అయితే అధికారం ప్రాంతీయ దళారీ, అర్ధభూస్వామ్య శక్తులకే దక్కింది. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో దొరికే ఖజానా లూటీ కోసం రాజకీయ రాబందులు కాట్లాడుకోవటం ప్రారంభమయ్యింది.

మూడు రాష్ట్రాల ఏర్పాటుకై బిల్లులు ఆమోదం పొందినప్పటి నుండీ, రాష్ట్ర రాజధానుల కోసం పోరాటం, దాంతోపాటు వచ్చే పెద్ద పెద్ద కాంట్రాక్టుల కోసం; హైకోర్టులు ఎక్కడ వుండాలి అనే విషయంలో; ముఖ్యమంత్రి పదవికోసం, ఇతర మంత్రుల పదవుల కోసం; ప్రభుత్వ యంత్రాంగంలో వున్నత పదవుల కోసం తీవ్రమైన పెనుగులాట మొదలైంది. ప్రతి ఒక్కరూ ఎంత ఎక్కువ లాభం పొందగలం అనే కాట్లాట. ఇది గుడినీ, గుడిలోని లింగాన్ని మింగే స్వార్థపర పిచ్చికుక్కల కాట్లాట. ఈ ప్రాంతాల పేద ప్రజల సంక్షేమం వీళ్ళ ఆలోచనలకు అతిదూరం.

ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని ప్రాంతాలకు ప్రాధాన్యతను ఇస్తూ, ఈ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడంతో ప్రాంతీయ అసమతుల్యం ఏర్పడింది. ఇది కాకుండా, చారిత్రక, ఆర్థిక, సామాజిక-సాంస్కృతిక అంశాలు ఈ ప్రాంతాలకు ఒక సారూప్యతను, తమదంటూ ఒక ప్రత్యేక వునికిని సంతరించుకున్నాయి. దీంతోపాటు దశాబ్దాలపాటు రాజ్యానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ఆ పోరాటంలో పోలీసుల అత్యాచారాలు, అరెస్టులూ, చిత్రహింసలూ, హత్యలూ- ఈ సమిష్టి బాధల పల్లవిలో ప్రజల మధ్య బంధం మరింత గట్టిపడింది. ఈ పోరాటంలో అమరులైన తమ సహచరుల త్యాగం, వీరి ఆకాంక్షలను పూర్తి చేయాలనే దృఢదీక్షను మరింత గట్టిచేసింది.

ఇటువంటి పోరాటాలన్నీ ప్రజల ప్రజాస్వామిక పోరాటాల్లో భాగం. అయితే ఈరోజున్న రాజకీయ నిర్మాణం బూటకపు ఫెడరల్ వ్యవస్థ. ఇది వాస్తవానికి కేంద్రీకృత రాజకీయ వ్యవస్థ. దీనికింద రాష్ట్రాలన్నీ వాస్తవానికి కేంద్రం చేతిలోని మున్సిపాలిటీలే! రాష్ట్రాలకు తమకంటూ ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాలు పూజ్యం. ఇక ఏమాత్రం మిగిలినా నామమాత్రంగా వున్న అధికారాలను సైతం బిజెపి అణగదొక్కేస్తోంది. హిందూ రాష్ట్ర సిద్ధాంతంతో ఏకశిలా సదృశ్యమైన కేంద్రంగా మార్చాలని ప్రయత్నిస్తోంది. అధికారాన్ని వికేంద్రీకరించాలనే కోరిక నుండి రాష్ట్రాల విభజన డిమాండు వస్తున్నది. బిజెపి చిన్న రాష్ట్రాల విభజన డిమాండునైతే బలపరుస్తోంది. అయితే, ఆర్థిక, రాజకీయ, సామాజిక-సాంస్కృతిక అధికారాలను కేంద్రం చేతిలో కేంద్రీకరించటం ద్వారా రాష్ట్రాల అధికారాలను మరింత కుదించాలని అది తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ప్రజల చేతికి అధికారం వచ్చినపుడే, నిజమైన వికేంద్రీకరణ జరుగుతుంది. ఇందుకోసం భూమి, అడవులు, పరిశ్రమలపై ప్రజల నియంత్రణ అవసరం. సహజంగానే, కొత్త రాష్ట్రాలు విశాల పీడిత ప్రజలకివ్వగలిగేదేమీ లేదు. ఆ ప్రాంతాల కులీన పాలకులు లాభపడ్డారు. మహా అయితే పెటీబూర్జువా వర్గంలోని ఒక చిన్న సెక్షను కొంత లాభపడ్తుంది. అందుకని ప్రజల చేతుల్లో నిజమైన అధికారం కోసం పోరాటాన్ని మరింత ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం వుంది. సామ్రాజ్యవాదుల, దళారీల దోపిడీ ప్రజలకు చెందిన విశాల ప్రకృతి వనరులను దోస్తున్నంత కాలం భూస్వాములూ, కాంట్రాక్టర్లూ, వడ్డీ వ్యాపారులూ తమ క్రూర దోపిడీని కొనసాగించేంత వరకు ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటువల్ల ప్రజల కష్టాలేమీ తీరవు. ఈ రాష్ట్రాల కొత్త పాలకులు మూడు రాష్ట్రాల ప్రజలపై దోపిడీని కొనసాగించే స్థానిక ఏజెంట్లే. ప్రజల దారుణ దారిద్ర్యం కొనసాగుతూనే వుంటుంది.

ఈ వ్యాసంలో ఈ మూడు రాష్ట్రాల గురించిన విషయాలను పరిశీలిద్దాం.

### ఉత్తరాంచల్ :

ఉత్తరాంచల్ దాదాపు కొండ ప్రాంతం. మొత్తం ఉత్తరప్రదేశ్ జనాభాలోని 16 కోట్లలో ఒక కోటిమంది ఇక్కడే వున్నారు. మొత్తం యు.పి.లో 10% ఏరియా ఉత్తరాంచల్‌ది. 70% అక్షరాస్యత కలిగి, విద్య విషయంలో మెరుగ్గా వున్నా, యు.పి.లో అన్ని ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని వెనకబడినదిగానే వుంచాయి. ఉత్తరాంచల్ ఆర్థిక పరిస్థితిని చూద్దాం. 7వ పంచవర్ష ప్రణాళికలో మొత్తం యు.పి. సంవత్సరం అభివృద్ధి రేటు 43% అయితే, ఉత్తరాంచల్‌ది 2.4% మాత్రమే. ఈ ప్రాంతపు వాస్తవ తలసరి ఉత్పత్తి 1984-85లో 1,304 రూ॥ వుండగా, 1991-92లో 1,014 రూ॥కు తగ్గింది. 1981లో ఉద్యోగాల కోసం 89,000 మంది రిజిస్టర్ చేసుకొని వుండగా 1991 నాటికి వీళ్ళ సంఖ్య 2½ లక్షలకు పెరిగింది. 1991 నాటికి సంఘటిత పరిశ్రమల్లో కేవలం 4% ఉద్యోగాలున్నాయి. నిరుద్యోగమేమో 70 శాతం వుంది.

ఈ ప్రాంతం ఏ విధంగా నిర్లక్ష్యం అయిందో చూద్దాం. 5వ పంచవర్ష ప్రణాళికలో ప్రణాళికా ఖర్చుకు కేంద్ర సహాయం 51% వుండగా, అది ప్రస్తుత ప్రణాళికలో 28.8% కి తగ్గింది. ఒక ఉధమ్‌సింగ్ నగర్ జిల్లా వదిలేస్తే, వ్యవసాయంలో కానీ, పరిశ్రమల్లోకానీ- ఏ జిల్లాలో కూడా అభివృద్ధి లేదు. మొత్తం భూమిలో వ్యవసాయ యోగ్యమైన భూమి కేవలం 9 శాతమే! వ్యవసాయంతో కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితి ఈ ప్రాంతంలో అనేక తీర్థయాత్రా స్థలాలు వుండటంతో, ఇది ఒక టూరిస్ట్ కేంద్రంగానే వుంది. దీనివల్ల సంవత్సరానికి ప్రభుత్వానికి 1,900 కోట్ల రూ॥ల ఆదాయం వస్తుంది.

ఈ రాష్ట్రాన్ని ఏర్పర్చిన చట్టాన్నే చూద్దాం. ప్రత్యేక రాష్ట్రమయితే ఏర్పడింది. కానీ ఈ రాష్ట్రం మౌలిక అధికారాలను ఇది తీసేసుకుంటోంది. ముఖ్యంగా ఈ చట్టంలో రెండు నిబంధనలు ఉత్తరాంచల్ రాష్ట్రానికి నష్టం చేకూర్చేవిగా వున్నాయి.

మొదటిది: ఈ బిల్లులో రాసిన అంశం ఏమంటే- మాతృ రాష్ట్రానికి (యు.పి.) చెందిన భూ పరిమితి చట్టమే ఉత్తరాంచల్‌కు వర్తిస్తుంది. ఇది ఉధమ్‌సింగ్ నగర్‌లోని భూస్వాములను రక్షించటం కోసమే ఉద్దేశించబడిందని వేరే చెప్పనవసరం లేదు.

79, 83 సెక్షన్లను చూద్దాం. దీనివల్ల ఉత్తరాంచల్ బిచ్చమెత్తుకునే పరిస్థితికి నెట్టివేయబడింది. ఈ సెక్షన్ల ద్వారా నీటివనరుల మీద ఉత్తరాంచల్‌కు అధికారం వుండదు. ఈ నీటి వనరులు ఉత్తరాంచల్ ముఖ్య ఆర్థిక ఆధారంగా వుండగా గంగా, యుమునా, శారదా, ఇతర ఉపనదులమీద అధికారాలన్నీ గంగా, యమునా, శారదా నీటి బోర్డుకి చెందుతాయని ఈ చట్టం చెప్తుంది. ఈ బోర్డు ప్రతినిధులుగా యు.పి, పంజాబ్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల నుండి వుంటారు. ఈ బోర్డు కింద జల విద్యుచ్ఛక్తి, నీటి పారుదలే కాదు బోటింగు, నీటి మిల్స్ కూడా ఈ బోర్డు అధికారం కిందే వస్తాయి.

విభజనతో అన్ని ముఖ్యమైన భారీ పరిశ్రమలు ఝార్ఖండ్‌లోకి వస్తాయి. అవి విద్యుచ్ఛక్తి తయారీలో 3/4 వంతు, టాటా స్టీల్ మరియు ఇంజనీరింగ్ కంపెనీ, మూడు జాతీయ స్థాయి బొగ్గు కంపెనీలు, బొకారో స్టీల్ ప్లాంటు, ఫెర్టిలైజర్ కార్పోరేషనూ. ఇవన్నీ ఝార్ఖండ్ ఏర్పాటుతో విభజింపబడిన బీహార్‌కు సాలీనా 1500 కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయంలో లోటు ఏర్పడుతుంది.

ఇంత ఎక్కువ ప్రకృతి సంపదలున్నా, ఝార్ఖండ్ ప్రజలు దేశంలో అతి పేద ప్రజలల్లో ఒకరు. ఈ రాష్ట్రంలో కేవలం 7% భూమికి మాత్రమే నీటి వసతి వున్నది. మొత్తం దేశంలో 2.5% ప్రాంతం వున్న ఝార్ఖండ్‌లో 25% ఖనిజాలు వున్నాయి. వీటిలో 100% రాగి, 52% మైకా, 58% బొగ్గూ, 38% బాక్సైటు- ఇవేగాక ముడి ఇనుము, మాంగనీసు, జిప్సమ్, యురేనియమ్ కూడా వున్నాయి.

## బి.జె.పి బూటకపు వికేంద్రీకరణ

బి.జె.పి. చెప్తున్న అధికార వికేంద్రీకరణ ఒక పెద్ద నాటకం. చిన్న రాష్ట్రాలను ఏర్పరచడం ఎందుకు? స్థానికంగా అధికారాన్ని వికేంద్రీకరణ చేయడం కోసం కాదు. పరిపాలనా యంత్రాంగం పటిష్టం చేసుకొని ప్రజల్ని అదుపు చేయడం కోసమే. నిజానికి, కొద్ది కాలం నుండి ఆర్థికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా-అన్ని రంగాల్లో అధికారాన్ని బి.జె.పి. కేంద్రీకరిస్తోంది.

ఆర్థిక రంగంలో- 11వ ఫైనాన్స్ కమీషన్ ప్రస్తుతం రాష్ట్రాలకిచ్చే బొటాబొటి కేటాయింపులను అట్లే కొనసాగిస్తోంది. కేంద్రం నిర్ణయించిన కార్యక్రమాలను అమలు జరపని రాష్ట్రాలకు నిధులను (గ్రాంటులు) ఆపేసే అధికారాలను కేంద్రానికిచ్చింది. విద్యలో హిందూత్వ సిలబస్‌ను ప్రవేశపెట్టి స్థానిక వాస్తవాలను అణగదొక్కాలని ప్రయత్నం చేస్తోంది. మాతృభాషలను నిర్లక్ష్యం చేస్తూ, హిందీని, ఇంగ్లీషును ప్రోత్సహిస్తోంది. రాజకీయ రంగంలో-హోం మంత్రిత్వ అధికారాలను పెంచే ప్రయత్నాలను బి.జె.పి. ఇటీవలే చేసింది.

''రాష్ట్రాల్లోని శాంతి భద్రతల్లో కేంద్రం జోక్యాన్ని క్రమబద్ధీకరించడం కోసం'' జూన్ 28న హోంమంత్రి ప్రధాన కార్యదర్శుల, రాష్ట్రాల పోలీసు అధికారులతో మీటింగు జరిగింది. ఈ ఉద్దేశ్యంతో '' 'పోలీసు, 'పబ్లిక్ ఆర్డర్' అనే విషయాలను రాష్ట్రాల లిస్టుల నుండి ఉమ్మడి లిస్టుకు మార్చాలనీ'' దీనికి అనుగుణంగా రాజ్యాంగంలోని 355 ఆర్టికల్‌ను మార్చాలనీ హోంమంత్రి ప్రవేశపెట్టాడు. అయితే రాష్ట్రాల నుండి వ్యతిరేకత రావటంతో ఈ ప్రయత్నం విఫలమైంది.

ఉత్తరాంచల్ ప్రజలు తెహ్రీ డ్యామ్‌ను వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇది ఆ ప్రాంతం ప్రజలపైనా, పర్యావరణంపైనా తీవ్ర పరిణామాలు కలుగజేసేదిగా వుండటమే దీనికి కారణం. కులీన వర్గాల ఆనందాలను తీర్చే విధంగా టూరిస్టు కేంద్రాలుగా అభివృద్ధి చేస్తూ, ప్రజలను నాశనం చేస్తున్నారు. ఇవన్నీ ఇలాగే కొనసాగుతాయి. అందుకే కొత్త పాలకులకు వ్యతిరేకంగా ప్రజలు తమ పోరాటాన్ని తీవ్రతరం చేయాలి. ఉత్తరాఖండ్ ప్రజలు తమ భూమి, అడవులు, నీటి వనరులపై తామే అదుపు సంపాదించుకోవాలి. భూస్వాముల, కాంట్రాక్టర్ల,ఫారెస్టు మాఫియా, రాజకీయ దళారుల అధికారాన్ని రూపుమాపాలి.


## ఝార్ఖండ్ :

ఝార్ఖండ్ బీహార్‌లోని 18 జిల్లాల నుండి ఏర్పడింది. 26 జిల్లాలతో ఏర్పడే రాష్ట్రం కోసం ఝార్ఖండ్ పోరాటం జరిగింది. దీంట్లో బీహారేకాక, పక్క రాష్ట్రాలు కూడా చేరతాయి. ప్రస్తుత ఝార్ఖండ్ బీహార్‌లోని 46% ప్రాంతంతో ఏర్పడింది. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో దళితులూ, ఆదివాసులూ కల్సి 47% వుంటారు. ఈ

ప్రత్యేక ఝార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాటాలు, ప్రత్యేక రాష్ట్రాల కోసం జరిగిన అన్ని పోరాటాల కంటే సుదీర్ఘమైనవీ, మిలిటెంట్‌వీ కూడా. బ్రిటీష్ కాలం నుండీ కూడా ఈ ప్రాంతంలోని ఆదివాసులు ముఖ్యంగా సంతాలీలకు ఒక గొప్ప, సుదీర్ఘమైన తిరుగుబాటు చరిత్ర వుంది. 1789 నుండి ఆదివాసీల తిరుగుబాటు ప్రారంభ మయింది. తర్వాత 1812-13 మధ్య 'భుమిజ్' తిరుగుబాటు జరిగింది. 1818-20 కాలాల్లో 'కో' ల తిరుగుబాటు జరిగింది. 1835-36లలో, 1855-57లలో మహత్తర సంతాలుల తిరుగుబాటు జరిగింది. 1898-99లో చోవార్ తిరుగుబాటు జరిగింది. 1895-1900లలో బిర్సాముండా తిరుగుబాటు జరిగింది. ఇవన్నీ బ్రిటీషువాళ్ళకూ, భూస్వాములకూ ఇద్దరికీ వ్యతిరేకంగా ఎక్కుపెట్టినవే. 1938 నాటికే ఆదివాసీ మహాసభ మొట్టమొదటి సారిగా ఝార్ఖండ్ డిమాండును ముందుకు తెచ్చింది. 1950లో ఝార్ఖండ్ పార్టీ ప్రారంభమయింది. ఈ పార్టీ ఝార్ఖండ్ రాష్ట్రాన్ని డిమాండు చేసింది. 1952 ఎన్నికల్లో పోటీచేసి 32 సీట్లను గెల్చుకుంది. బీహార్ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం అయింది. ఈ నాయకత్వం కాంగ్రెసుకు లొంగిపోయింది. కానీ ఝార్ఖండ్ పోరాటం

కొనసాగింది. జోతేదార్లకూ, పోలీసు, పారా-మిలటరీ బలగాలకు వ్యతిరేకంగా ఝార్ఖండ్ ప్రజలు గట్టి పోరాటాలు చేశారు. ఈ వీరోచిత పోరాటాల్లో చాలామంది అమరులయ్యారు.

1973లో మిలిటెంటు పోరాటాల్తో రంగంలోకి వచ్చిన ఝార్ఖండ్ ముక్తిమోర్చా తర్వాత లొంగిపోయింది. 'ఓట్లతో కాదు, బాణాలతో వస్తుంది ఝార్ఖండ్' అని ఝార్ఖండ్ ముక్తిమోర్చా మొదట్లో అంది. '70ల మధ్య కాలంలో (ఎమర్జెన్సీ పీరియడ్‌లో) ఇందిరాగాంధీ 20 పాయింట్ల కార్యక్రమాన్ని వీరు సమర్థించారు. ఎన్నికల రాజకీయాల్లో మునిగితేలుతున్న దగ్గర్నుంచి అవకాశవాదులుగా మారి, వివిధ పాలకవర్గాల పార్టీలకు అమ్ముడు పోయారు. ఈ అవకాశవాద నాయకులపై ప్రజల అసంతృప్తిని ఆసరాగా చేసుకొని బి.జె.పి. ఝార్ఖండ్‌లోకి పెద్ద ఎత్తున ప్రవేశించగలిగింది. ఝార్ఖండ్‌లో మెజారిటీని సంపాదించగలిగింది. 'వనాంచల్ రాష్ట్రాన్ని డిమాండు చేస్తూ ఈ ప్రత్యేక రాష్ట్ర పోరాటానికి ఉత్తొత్తి సమర్థన తెలిపింది. ఆర్.జె.డి. పార్టీ ఝార్ఖండ్‌పట్ల తన దృక్పథాన్ని అనేకసార్లు మార్చింది. ఈ పార్టీకి బీహార్‌లో అధికారంలో వుండటమే ఏకైక లక్ష్యం-ఝార్ఖండ్ ప్రజలకు స్థానిక అవకాశవాదులైనా, కేంద్రంలో వుండే దోపిడీ దొంగల పార్టీ అయినా ఒకటే-ఝార్ఖండ్ దోపిడీ కొనసాగుతూనే వుంటుంది.




## ఛత్తీసగఢ :

మధ్యప్రదేశ్‌లోని 16 జిల్లాల్తో ఛత్తీస్‌ఘడ్ ఏర్పడింది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు ఈ ప్రాంతం నుండి ప్రభుత్వ ఆదాయంలో 30%, విద్యుత్ ఉత్పాదనలో 40% వచ్చేది. అయితే అభివృద్ధిలో ప్లాను ఖర్చులో 28% మాత్రమే కేటాయించబడేది. ప్రకృతి వనరులకు ఖని ఛత్తీస్‌ఘడ్. అడవి ఉత్పత్తుల వల్ల ప్రభుత్వానికి 300 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది. ఖనిజ సంపదలతో, ఇనుప ఖనిజాలతో, బొగ్గు నిల్వలతో, బాక్సైట్ డిపాజిట్లతో తులతూగే ప్రాంతం ఛత్తీస్‌ఘడ్. ఇటీవలే పెద్ద ఎత్తున వజ్రాల నిల్వలు లభ్యమయ్యాయి.

బి.జె.పి., కాంగ్రెస్-ఐ మొదట్నుంచీ ఛత్తీస్‌ఘడ్ ప్రత్యేక రాష్ట్ర డిమాండును వ్యతిరేకిస్తూ వచ్చాయి. ఈ డిమాండును వ్యతిరేకించిన కారణంగా ఎన్నికల్లో ఇద్దరికీ డిపాజిట్లు గల్లంతు కావటంతో ప్లేటు మార్చి ఛత్తీస్‌ఘఢ్‌ను సమర్థించడం ప్రారంభించాయి.

ఉదాహరణకు బి.జె.పి. 1991 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 11 లోక్‌సభ సీట్లను ఓడిపోయింది. ప్రత్యేక రాష్ట్రాన్ని సమర్థించి, '96లో 6 సీట్లను గెల్చుకుంది. ప్రత్యేక రాష్ట్రాన్ని వాజ్‌పేయి వాగ్దానం చేశాక, మరో 2 సీట్లను గెల్చుకుంది.

1993లో దిగ్విజయ్ సింగ్ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంపై తీర్మానాన్ని ఆమోదించాడు. అంతకుముందు కాంగ్రెస్ కేంద్రంలో, రాష్ట్రంలో వున్నప్పటికీ ప్రత్యేక ఛత్తీస్‌ఘడ్ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించలేదు. ఛత్తీస్‌ఘడ్‌కు మకుటంలేని మహారాజు అని అనుకునే వి.సి. శుక్లా మే '99లో ఛత్తీస్‌ఘడ్ రాజ్య సంఘర్ష్ మోర్చా'ను ఏర్పరచాడు.

ఛత్తీస్‌ఘడ్‌లో బలంగా వుండే మన పార్టీ సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] కొత్త రాష్ట్రం ఏర్పాటుకు స్వాగతం పలుకుతూ ఆగస్టు 10న ఒక ప్రకటన చేసింది. అయితే కొన్ని విషయాలను పార్టీ అంగీకరించలేదు. బస్తర్‌ను ఛత్తీస్‌ఘడ్‌లో చేర్చకూడదనీ, ఒక స్వయం ప్రతిపత్తిగల రాష్ట్రంగా ఏర్పర్చాలనీ ప్రకటనలో పేర్కొంది. బస్తర్ ఆదివాసుల జీవన పద్ధతి, ఆచారాలు, సంస్కృతి, ఛత్తీస్‌ఘడ్ ప్రజల జీవన సంస్కృతికి పూర్తిగా భిన్నమైనదనీ పేర్కొంది.

బస్తర్ ఆదివాసులు ఒకప్పుడు మధ్యప్రదేశ్ పాలకుల దోపిడీకి గురయ్యేవారు. ఇప్పుడు ఛత్తీస్‌ఘడ్ పాలకుల దోపిడీకి గురవుతారు. బస్తర్‌లోని ప్రకృతి వనరులన్నీ అటవీ ఉత్పత్తులూ, ఇనుప ఖనిజమూ, బాక్సైటూ-సామ్రాజ్యవాదులూ, దళారీలు దోస్తారు. ఉదాIIకు బైలదిల్లా గనుల్లో వున్న ఇనుప ఖనిజాన్ని స్థానిక ప్రభుత్వ ఏజెంట్ల ద్వారా జపాన్ సామ్రాజ్యవాదులు దోస్తున్నారు. ఇది కొనసాగుతుంది. ఏజెంట్లు మారతారంతే. అంతేకాదు బస్తర్‌లోని చిన్న స్థాయి అటవీ ఉత్పత్తులకు ఏసియాలో పెద్ద మార్కెట్ వుంది. ఈ లాభాలన్నీ మధ్యప్రదేశ్ ప్రభుత్వం, కాంట్రాక్టరు ఏజెంట్ల మాఫియా కాజేస్తోంది. ఈ దోపిడీ కూడా కొనసాగుతుంది. కేంద్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు కొనసాగిస్తున్న క్రూర నిర్బంధాల్లో ఇక కొత్తగా ఏర్పడ్డ ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం కూడా పాల్గొంటుంది. కేంద్రంలో వుండే అవే పార్టీలు ఛత్తీస్‌ఘడ్‌కు కొత్త పాలకులవుతున్నాయి. కనుక బస్తర్, ఛత్తీస్‌ఘడ్ ప్రజల జీవితంలో ఏ మాత్రం మార్పు వుండదు.

పీపుల్స్‌వార్ ప్రకటనలో ప్రత్యేక రాష్ట్ర బిల్లులో ఛత్తీస్‌ఘడ్ భాషను నిర్లక్ష్యం చేసే విషయమై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర అధికార భాషగా కోటి మంది ప్రజలు మాట్లాడే ఛత్తీస్‌ఘడీ వుండాలి కానీ, హిందీ కాదని డిమాండ్ చేసింది.

**(తరువాయి 4వ పేజీలో)**

# ‘‘ఎం.సి.సి. తన బహిరంగ ప్రకటనకు కట్టుబడి వున్నట్లైతే, ఘర్షణలు వాటంతటవే ఆగిపోతాయి’’

## ఏకపక్షంగా ఘర్షణల్ని ఆపివేస్తున్నామంటూ యం.సి.సి. ఇచ్చిన బహిరంగ ప్రకటనకు సమాధానం!

సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్]తో జరుగుతున్న ఘర్షణలపై తన వైఖరిని వివరిస్తూ, 2000 జనవరి 7వ తేదీన యం.సి.సి. కేంద్రకమిటీ ఒక ప్రకటన పత్రాన్ని విడుదల చేసింది. అట్లే ఈ ఘర్షణలను తనకు తానుగా ఏకపక్షంగా ఆపివేయాలన్న తన ఉద్దేశాన్ని కూడా అది ప్రకటించింది. సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్]తో ఘర్షణల ఏకపక్ష ముగింపుకు తన క్యాడర్‌కు, సాయుధ దళాలకు పత్రికాముఖంగా పిలుపిస్తూ, తన పిలుపును అమలుపర్చేందుకు సహాయం కోసం నిజమైన విప్లవకర పార్టీలకు విజ్ఞప్తి చేస్తూ, పత్రికా ప్రకటన ఇచ్చింది.

సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] మరియు సి.పి.ఐ. (యం-యల్) (పి.యు.)లు రెండూ ఐక్యమైన తరువాత మొట్టమొదటిసారిగా మా పార్టీ క్యాడర్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దాడులను ఆపడానికి యం.సి.సి. తన క్యాడర్‌కు ఇచ్చిన పిలుపును, ఘర్షణలపట్ల దాని వైఖరిలో వచ్చిన మార్పును సి.పి.ఐ.(యం-యల్) [పీపుల్స్‌వార్] కేంద్రకమిటీ స్వాగతిస్తోంది. వారు తమ కరపత్రంలోనే అంగీకరించినట్లుగా దేశవిదేశాల్లోని పలు విప్లవ పార్టీల విజ్ఞప్తి మేరకు సంక్లిష్టమైన, గడ్డు పరిస్థితికి బదులు ఘర్షణలకు ముగింపు పలికేందుకై ప్రయత్నించాలనే సానుకూల వైఖరిని చేపట్టే తమ నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటించాల్సి వచ్చింది.

తన వైఖరిలో మార్పును యం.సి.సి. బహిరంగంగా ప్రకటించడానికి కారణాలు ఏమైనప్పటికీ, అది ఏ విప్లవకారులైనా హర్షించదగిన మంచి పరిణామం. కానీ, యం.సి.సి. అదే కరపత్రంలో బీహార్‌లో జరిగిన దురదృష్టకర పరిణామాలకు బాధ్యత వహించాలంటూ ప్రస్తుత పీపుల్స్‌వార్ గత పి.యు.లకు వ్యతిరేకంగా అసత్యాలు, నిందలు మోపటంలో నిమగ్నమైంది. ఐక్యతకు ముందు పి.యు. చేసిన ఎదురుదాడులు, ఐక్యమైన తరువాత స్వీయరక్షణకు పీపుల్స్‌వార్ చేస్తున్న ప్రతీకార దాడులే పీపుల్స్‌వార్ మరియు యం.సి.సి.ల మధ్య ఘర్షణలకు కారణాలంటూ ప్రజలకు శుద్ధ అబద్ధాలను నూరిపోయటంలో వారు అలసిపోయారు. రెండు పార్టీల మధ్య కేంద్రకమిటీ స్థాయిలో కొన్ని సమావేశాలు జరిగి సాధారణ మార్గదర్శక నియమాలు రాతపూర్వకంగా రూపొందించబడినప్పటికీ ఒడంబడికలు అందుకున్న వెంటనే నిర్దేశిత నియమాలను గత పి.యు. అతిక్రమించినదని మరొక పెద్ద అబద్ధాన్ని పేర్కొన్నారు. ఈ ఆధారాలు లేని అబద్ధాలు యం.సి.సి. తను ఇన్ని సం॥రాలు చేసిన దాడులను సమర్థించుకోవడానికి, పీపుల్స్‌వార్ ద్వేషపూరిత చర్యలకు బదులు ఘర్షణల పట్ల ఏకపక్ష ముగింపుతో తాను గొప్ప నిగ్రహాన్ని ప్రదర్శిస్తున్నట్లు ప్రజల్ని నమ్మించి, తప్పుదోవ పట్టించడానికి ఉద్దేశించినవే.

### వాస్తవాలు ఏమిటి?

మొదటగా ద్వైపాక్షిక చర్చల ద్వారా సమస్యను పరిష్కరించు కోవాలని, దాడులు ఆపి, చర్చలకు ముందుకు రావాల్సిందిగా నూతనంగా ఐక్యమైన సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] కేంద్రకమిటీ, యం.సి.సి.కి విజ్ఞప్తి చేసిన సంగతి అన్ని విప్లవ పార్టీలు, ప్రజలు ఎరిగినదే. అదే సమయంలో యం.సి.సి. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినప్పటికీ, ప్రతీకారం చేయవద్దని తన క్యాడర్‌కు విజ్ఞప్తి చేస్తూ ‘98 ఆగస్టు నెలలో పీపుల్స్‌వార్ నూతన కేంద్రకమిటీ ఒక తీర్మానాన్ని జారీ చేసింది. యం.సి.సి.కి వ్యతిరేకంగా ప్రతిదాడులను ఆపుతూ చేసిన ఏకపక్ష నిర్ణయాలను, 1998 ఆగస్టులో రెండు పార్టీల ఐక్యతానంతరం ఒక నెలలోపే బీహార్‌లో మరియు మా పార్టీ అన్ని స్థాయిలకు, యధావిధిగా యం.సి.సి.కి తెలియజేశాము. పీపుల్స్‌వార్ తీసుకున్న ఈ సూత్రబద్ధ నిర్ణయం కేవలం రివాజు ప్రకారం చేసిన ప్రకటన కాదని, అత్యంత కష్టతరమైన పరిస్థితుల్లో యం.సి.సి. సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తూ, పూర్తి విశ్వసనీయత, నిబద్ధతలతో చేసిందనేందుకు ‘98 సెప్టెంబర్ నుండి ‘99 జూలై వరకు జరిగిన సంఘటనలే సాక్ష్యాలు.

కానీ, యం.సి.సి. ఈ పిలుపును లక్ష్యపెట్టక మా నిగ్రహాన్ని, మా బలహీనతగా, సైనిక అశక్తతగా తీసుకుంది. వాస్తవంలో దీన్ని మా పార్టీ క్యాడర్‌ను, నాయకత్వాన్ని, ప్రజాసంఘాల క్రియాశీల కార్యకర్తల్ని, సానుభూతిపరుల్ని, హత్యచేస్తూ, పద్ధతి ప్రకారం ఇంకా దాడుల్ని మరొక్క మెట్టు పెంచడానికి ఉపయోగించుకుంది. రెండు పార్టీల మధ్య జరిగిన అన్ని ద్వైపాక్షిక చర్చల్లో కూడా బీహార్ పరిస్థితిపై నిష్పక్షపాతంగా చర్చించడానికి అది మొండిగా తిరస్కరించింది. 1998 సెప్టెంబర్ నుండి సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] సి.సి. పలుమార్లు విజ్ఞప్తులను చేసినప్పటికీ ద్వైపాక్షిక చర్చలకు రావడానికి యం.సి.సి. ఎలాంటి ఆసక్తి కనబరచలేదు. ఏకపక్షంగా మేము చూపిన నిగ్రహం వెలుగులో మా పార్టీ క్యాడర్‌ను నిర్మూలించాలనే తన మిలటరీ పంథాను పునరాలోచించేందుకు, ఘర్షణల పరిష్కారానికి ద్వైపాక్షిక చర్చ కొరకై మా ఆహ్వానాలకు అనుకూలంగా స్పందించడానికి బదులు అది తన భయోత్పాత దాడుల పరంపరను కొనసాగించింది.

డజన్ల సంఖ్యలో ఇండ్లను తగలబెట్టడం, డైనమైట్లతో పేల్చటం చేశారు. ఏకపక్షంగా నిగ్రహం వహిస్తూ, కేంద్రకమిటీ నిర్ణయాన్ని మా పార్టీ నిబద్ధతతో అమలుపరుస్తున్న సమయంలో వారు జరిపిన హంతక దాడుల సంఘటనలు కొన్ని క్రింద పేర్కొంటున్నాం.

* బ్రహ్మపూర్‌లో ఘోరాతి ఘోరంగా జరిపిన కా॥ దేవర్‌పాల్ హత్య.

* కమాండర్ కా॥ అవధేష్‌తో సహా ఐదుగురు దళసభ్యుల్ని హతమార్చిన రత్వాగ్ (బ్రహ్మపూర్)లో సంస్మరణ సభపై సాయుధ దాడి.

* బెల్వోరా (బ్రహ్మపూర్)లో కా॥ సుధీర్ (రామశేష్)తో పాటు ఇద్దరి హత్య.

* ఔరంగాబాద్‌లోని తన స్వగ్రామంలో అనారోగ్యం నుండి కోలుకుంటూ విశ్రాంతి తీసుకుంటున్న కా॥ సత్యేంద్రను క్రూరంగా హత్య చేయడం.

* కుర్తాలో కా॥ పప్పు హత్య.

ఘర్షణలు నివారించడానికి, సమస్య పరిష్కారానికి చర్చలకు రావలసిందిగా విజ్ఞప్తి చేస్తూ పీపుల్స్‌వార్ తన ప్రతిదాడులను పూర్తిగా ఆపివేసినప్పుడు, పీపుల్స్‌వార్‌కు వ్యతిరేకంగా అందరినీ నిర్మూలించే యుద్ధాన్ని యం.సి.సి. దళాలు ఈ విధంగా ప్రారంభించాయి. ఈ సందర్భంగా మా బీహార్ రాష్ట్రకమిటీ, కేంద్రకమిటీలు, యం.సి.సి.కి ఉత్తరాలు పంపాయి. కానీ, ఈ విజ్ఞప్తులన్నీ చెవిటివాని ముందు శంఖమూదినట్లైంది.

ఈ స్థితిలో యం.సి.సి. దాడులకు మా దళాలు గట్టి ప్రతిఘటన ఇచ్చినందువల్లనూ, '99 జూలై నుండి 3, 4 నెలల వరకు తీవ్ర నష్టాలు కల్గించినందుకే, సైనిక పద్ధతుల్లో ఘర్షణలకు పరిష్కారం వెతికే తన విధానాన్ని పునరాలోచించే స్థితికి యం.సి.సి. నెట్టబడింది. స్పష్టమైన వాస్తవాలు ఇవి కాగా, ఏకపక్షంగా దాడులు ఆపివేస్తున్నాని ప్రకటన చేయడం ద్వారా యం.సి.సి. ముందుగా తానే ఏకపక్షంగా దాడులను ఆపివేసినట్లుగా అందరినీ నమ్మింపజూస్తోంది. కానీ, యం.సి.సి. చేసిన గత సంఘటనల చరిత్రకు వెళితే, ఇది కూడా రాజకీయమైన మోసపుటెత్తుగడేనా లేక రెండు పార్టీల మధ్యనున్న దురదృష్టకరమైన ఘర్షణల ముగింపును ఉద్దేశించిన విశ్వసనీయమైన ప్రకటనా అనేది చెప్పటం కష్టం. వారి ఆచరణే నిజాన్ని నిరూపించగలదు. మా పార్టీ పలుమార్లు చేసిన విజ్ఞప్తుల్ని పట్టించుకోక పోయినప్పటికీ, సోదర పార్టీల నుండి చేసిన విజ్ఞప్తులపట్లనైనా ఎట్టకేలకు యం.సి.సి. శ్రద్ధ చూపినందుకు మేము నిజంగా సంతోషిస్తున్నాము. 1995 జనవరి నుండి యం.సి.సి. గత పి.యు.ల మధ్య కుదిరిన మార్గదర్శక నియమాలను అతిక్రమించి యం.సి.సి. పలుమార్లు ఒడంబడికలను విచ్ఛిన్నం చేయటాన్ని చవిచూశాం. కాబట్టే దాడులు ఆపివేయడంపై యం.సి.సి. ప్రకటించిన అభిప్రాయాల చిత్తశుద్ధిపై మా అనుమానాలకు మా ఈ గత అనుభవాలే కారణం. ద్వైపాక్షిక చర్చల తర్వాత ఒడంబడికలు చేతికందిన వెంటనే, మా పార్టీకి తీవ్ర నష్టాలకు కారణమైన హంతక దాడులు నిర్వహించి యం.సి.సి. ఆ ఒడంబడికను అతిక్రమిస్తుంది.

1995 జనవరి 19, 20 తేదీలలో జరిగిన సమావేశం తర్వాత ఇరుపక్షాలు అంగీకరించి రూపొందించుకున్న ప్రవర్తనా నియమాలు ఏమంటే:

1. ఒకరికి వ్యతిరేకంగా మరొకరు సాయుధ దాడులను ఆపివేయాలి.

2. ఒక సంఘటన జరిగినప్పుడు ఒకరికి వ్యతిరేకంగా మరొకరు నినాదాలివ్వటం, కరపత్రాలు పంచడం, బహిరంగ సమావేశాలు నిర్వహించటం మొదలైనవి ఆపివేయాలి.

3. ఎవరైనా పి.ఆర్. లేక క్రియాశీల మద్దతుదారునిపై తీవ్రమైన ఆరోపణ వున్నట్లైతే ఇరు పార్టీలకు చెందిన స్థానిక నాయకత్వం అతనిపై ప్రజాకోర్టు నిర్వహించి, వారిని పరిశీలించి, మెజారిటీ ప్రజల అభిప్రాయాల మేరకు సమస్యను పరిష్కరించాలి.

పై ప్రవర్తనా నియమావళి రూపొందించబడినప్పటికి, ఈ ప్రవర్తనా నియమావళికి కట్టుబడేందుకు యం.సి.సి. ప్రతినిధులు ఎలాంటి చిత్తశుద్ధి, నిజాయితీ కనబర్చక పోవటం తిరిగి అదే సమావేశంలో జరిగింది. ఆ సమావేశంలోనే గత పి.యు.కు వ్యతిరేకంగా నిందారోపణలతో కూడిన పత్రాలు పంపిణీ చేయబడ్డాయి.

ఆ ఒడంబడిక జరిగిన తర్వాత కొద్ది కాలానికే, గర్వా జిల్లాలోని రాంకాలో పి.యు. ప్రజాసంఘానికి చెందిన బ్రహ్మదేవ్‌సింగ్ అనే ఆర్గనైజర్ హత్య చేయబడ్డాడు. 1995 ఆగష్టు 17న మరొకసారి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ''అక్కడక్కడ జరిగిన కొన్ని సంఘటనలు మినహా ప్రవర్తనా నియమావళిని అమలు పరిచిన తర్వాత పరిస్థితిలో మెరుగుదల వుందని'' ఇరుపక్షాలు అభిప్రాయ పడినాయి. భవిష్యత్తులో ఈ నియమావళిని మరింత దృఢంగా అమలు చేయాలని నిర్ణయించబడింది. కానీ, ఈ ఒడంబడిక జరిగిన తర్వాత కొద్దికాలానికే వెస్లీగంజ్‌లో పి.యు.కు చెందిన స్థానిక ఆర్గనైజర్ కా॥ సుధీన్‌మియాన్‌ని యం.సి.సి. చంపివేసింది. పైన ప్రస్తావించిన రెండు దఫాల చర్చలు గ్రాండ్‌ట్రంక్ రోడ్ దక్షిణంవైపు ఏరియాకి సంబంధించినవే. 1995 సెప్టెంబర్ 11న, జి.టి.రోడ్డుకు ఉత్తరం వైపున గల ఏరియాకు సంబంధించి కూడా పై విధమైన ఒడంబడిక కుదిరి ఇరుపక్షాలు ఒక ప్రవర్తనా నియమావళిని ఏర్పర్చుకున్నాయి. కానీ, అతికొద్ది కాలంలో ఈ నియమావళి కూడా అతిక్రమించ బడింది. '95 డిసెంబర్ 31న ఏరియా కమిటీ సభ్యుడు, దళ కమాండరైన కా॥ నాగేంద్ర మిస్త్రీ (దినకర్) ని ముందుగా రూపొందించుకున్న పథకం ప్రకారం హత్య చేసారు. అప్పుడుగూడా కేంద్ర స్థాయిలో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. 1996 డిసెంబర్ 12, 13 తేదీలలో జరిగిన కేంద్ర స్థాయి ద్వైపాక్షిక చర్చల్లో మరొకసారి మార్గదర్శక నియమాలు రూపొందించబడ్డాయి. కానీ అదే సంవత్సరం డిసెంబర్ 30న యం.సి.సి. మరొకసారి మార్గదర్శక నియమాలను అతిక్రమించి, ఛత్రపూర్ (పలాము) లోని చిల్హో గ్రామంలో పి.యు. సానుభూతిపరుడు కా॥ లల్లూసింగ్‌ను చంపివేసింది.

1996 ఆగష్టు 19న, ఒకరికి వ్యతిరేకంగా మరొకరు దాడులన్ని ఆపివేయాలంటూ యం.సి.సి., అప్పటి పి.యు.లు ఒక ఉమ్మడి పత్రికా ప్రకటన ఇచ్చాయి. అదే సమయంలో, ఉమ్మడి పత్రికా ప్రకటన ఇచ్చిన తర్వాత, యం.సి.సి.లో చేరిన వ్యక్తి అని తెలియక '96 సెప్టెంబర్‌లో అప్పటి పి.యు. ఒక ప్రజా వ్యతిరేకిని చంపివేసింది. హతుడు తమ సానుభూతిపరుడని యం.సి.సి తర్వాత ప్రకటించింది. పి.యు. వైపు నుండి మార్గదర్శక నియమాలు ''అతిక్రమించడం'' జరిగిందని చెప్పబడుతున్న సంఘటన ఇది మాత్రమే. హతుడు వారి పార్టీకి చెందిన వాడనే అవగాహన లేకపోవటంతో ఇది జరిగిందని తర్వాత యం.సి.సి.కి వివరించటం జరిగింది.

కనుక, సహజంగానే మార్గదర్శక నియమావళిని యం.సి.సి.

పలుమార్లు అతిక్రమించటం తెలిసిన వారెవరైనా ఘర్షణలు ఆపాలనే వారి పిలుపు గురించి అవగాహన చేసుకోగలరు. గతంలో ప్రవర్తనా నియమావళిని, మార్గదర్శక సూత్రాలను పలుమార్లు అతిక్రమించడం గురించి కనీసమైన తమ స్వయంవిమర్శ ఇంతవరకు లేదు. పైన పేర్కొన్న ఒకే ఒక సంఘటనలో మావైపు నుండి తప్పు జరిగిందని మేము అంగీకరించాము. తనవైపు నుండి ఎలాంటి స్వయంవిమర్శ చేసుకోవడం లేకపోగా, అందుకు భిన్నంగా ఆత్మరక్షణ కోసం యం.సి.సి. ప్రతిచర్యలు మాత్రమే తీసుకున్నదని, కొనసాగుతున్న ఘర్షణలకు మా పార్టీ ఎదురుదాడులే కారణమని పైగా, అప్పటి పి.యు. ఒడంబడికలను నిరంతరం అతిక్రమించిందని, ఆధారాలు లేని ఆరోపణలను యం.సి.సి. చేస్తూ వచ్చింది. ఈ అబద్ధాన్ని నిరూపించడానికి, ''యం.సి.సి.ని తుడిచిపెట్టండి'' అని పి.యు. తన క్యాడర్‌కు పిలుపునిచ్చినట్లు యం.సి.సి. పదేపదే ప్రచారం చేసింది. యం.సి.సి. నాయకత్వానికి దీని గురించిన వాస్తవాలు చాలా స్పష్టంగా తెలిసి వున్నప్పటికీ, గత మూడు సంవత్సరాల వారి హంతక దాడులను సమర్థించుకోవడానికి, దీన్ని మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. వాస్తవమేమిటి?

బీహార్ రాష్ట్రకమిటీగానీ, కేంద్రకమిటీగానీ ''యం.సి.సి.ని తుడిచిపెట్టండి'' అనే నినాదం ఇవ్వలేదు. యం.సి.సి. ఎడతెగని దాడులకు దిగినపుడు మొదట్లో, మగధ్‌లోని మా స్థానిక కమిటీ '97లో ఈ నినాదం ఇచ్చింది. కానీ, వెనువెంటనే దీన్ని వెనక్కి తీసుకొని కేంద్రస్థాయి సమావేశాలతో సహా ద్వైపాక్షిక సమావేశాలు అన్నింటిలో, అదే విధంగా మా పత్రికలోని వ్యాసాల్లో దీనిపై స్వయంవిమర్శ చేసుకోవటం జరిగింది. 1997లోనే ఈ నినాదాన్ని మేము వెనక్కి తీసుకున్నప్పటికీ, పి.యు. గూండాలను, అభివృద్ధి నిరోధకులను, ఇతర ప్రజా వ్యతిరేకుల్ని చేర్చుకుంటున్నదని, అత్యాచారాలకు పాల్పడుతున్నారని పలు కరపత్రాల్లో నిందారోపణలు చేయటం, గోడ రాతల్లో ''పి.యు.ని తుడిచివేయండి'' అనే నినాద ప్రచారాన్ని యం.సి.సి. కొనసాగించింది.

మమ్మల్ని దోషులుగా చూపించి, మా పార్టీకి వ్యతిరేకంగా అటువంటి నిరాధార అబద్ధాల్ని వ్యాపింపజేసి, యం.సి.సి. మాపై తన దాడుల్ని సమర్థించుకోవడానికి ప్రయత్నించింది. మరొక విప్లవ పార్టీకి వ్యతిరేకంగా ఇటువంటి అసభ్యమైన భాషనుపయోగించి నందుకుగాను, అది ఎప్పుడూ పశ్చాత్తాప పడలేదు. ప్రస్తుత పీపుల్స్‌వార్, గత పి.యు.లను తుడిచివేయాలనే పథకం, నిజంగా వారి కేంద్రంచే ఆమోదించబడిన పథకమైనందునే, 1997లో మొదలుపెట్టిన తన దాడుల పరంపరను ఇప్పటి వరకు అది ఆపకుండ కొనసాగిస్తున్నది. యం.సి.సి.కి వ్యతిరేకంగా ఆ ఎదురుదాడులు మేము ఎప్పుడూ తీసుకోలేదు. ప్రతీకార చర్యలు మాత్రమే తీసుకున్నామనే విషయాన్ని మా పార్టీకి మొదటినుండి గట్టిపట్టున్న ప్రాంతాల్లో మాత్రమే ఈ సంఘటనలు జరిగాయనే చిన్న వాస్తవమే రుజువు చేస్తుంది. ఎదురుదాడులు మా పార్టీ అన్నిచోట్లా తీసుకున్నట్లైతే, వారివని చెప్పుకుంటున్న ప్రాంతాల్లో ఘర్షణలు ఎందుకు లేవు? అంతేగాక, '98 ఆగస్టులో ఐక్య సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] ఏర్పడినప్పటినుండి దానిపై కొనసాగుతున్న హంతక దాడులకు యం.సి.సి. సంజాయిషీ ఏమిటి? ప్రత్యేకించి, యం.సి.సి. వైపు నుండి ప్రేరేపించినప్పటికి, ఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకోవటాన్ని ఆపివేసే విధానాన్ని మేము ఏకపక్షంగా అమలుచేస్తూ, నిగ్రహాన్ని చూపిస్తున్నప్పుడు, డైనమైట్లతో ఇండ్లను పేల్చివేసి, గ్రామాలన్నింటా భయోత్పాతాన్ని సృష్టించటం, దళాల నుండి ఆయుధాలు గుంజుకోవటం, పీపుల్స్‌వార్‌కి చెందిన అనేకమంది ముఖ్యమైన కామ్రేడ్స్‌ని ఎందుకు చంపినట్లు? ఈ హత్యలన్నీ స్వీయ రక్షణకు సంబంధించినవేనా? మా పార్టీపై దాని భీతావహ దాడులకు సంబంధించి, స్వయంవిమర్శ చేపట్టాలనే ఎలాంటి సంసిద్ధత లేనప్పుడు, యం.సి.సి. నాయకత్వపు నిజాయితీని మేము ఎలా నమ్మగలం? ఇప్పుడు అంతా సవ్యంగానే వుందని మా క్యాడర్, నాయకత్వం నిర్లక్ష్యంగా వుండేలా చేసి మరింతగా హంతక దాడులను ఆరంభించే ఇంకొక్క పథకం కాదా ఇది?

యం.సి.సి.కి మా పార్టీకి మధ్య ఘర్షణలకు అసలు కారణాలేమిటి? రాజకీయమైన కారణాలే అనేది మేము పూర్వం నుంచి చెబుతున్నాము. మా పార్టీ పట్ల యం.సి.సి.కున్న తప్పుడు రాజకీయ అవగాహన వల్లనే ఇది జరిగింది. రివిజనిస్టు పార్టీలపట్ల వుండే లాంటిదే మా పార్టీపట్ల దాని అవగాహన. పార్లమెంట్ ఎన్నికల్లోకి ఇప్పుడు మా పార్టీ వెళ్తున్నదని పలుమార్లు అది ప్రచారం చేసింది. ఈ పుక్కిటి పురాణాలన్నీ తన క్యాడర్ అంతటికి నూరిపోసింది. (తర్వాత ఈ జోస్యం నిజం కాదని తెలుసుకుని యం.సి.సి. క్యాడర్ తమ నాయకత్వం ముందు ఇప్పుడు ప్రశ్నలు లేవనెత్తింది). యం.సి.సి.కి ఇప్పటి పీపుల్స్‌వార్, గత పి.యు. లకు మధ్య ఘర్షణలకు రెండు ప్రధాన కారణాలు వున్నాయి.

1. వారి పిడివాద దృక్పథం, ఆలోచనల నుండి పెరిగిన ఒంటెత్తు ఆచరణ మరియు మా పట్ల యం.సి.సి. రాజకీయ అవగాహనలో మార్పు.

2. మా పార్టీ పనిచేస్తున్న ఏరియాలన్నింటినీ సైనిక పద్ధతులలో స్వాధీనం చేసుకుని విస్తరించాలనే యం.సి.సి. దుర్మార్గపు పథకం

**ఈ కార్యాన్ని సాధించడానికి యం.సి.సి. మూడు పద్ధతుల్ని ఆచరణలోకి తెచ్చింది.**

ఎ. మా ఏరియాలలోకి వాళ్లు ప్రవేశించిన వెంటనే ఘర్షణలు రేపెట్టడం.

బి. మా ఏరియాలలో తన ఆధిపత్యాన్ని స్థాపించడానికి తుపాకిని ఆశ్రయించటం, ప్రజాస్వామిక పద్ధతుల స్థానంలో విస్తరణ పద్ధతులను చేపట్టడం.

సి. ఆధారాలు లేని ఆరోపణలు, సుద్ద అబద్ధాలను ప్రజలకు, తన క్యాడర్‌కు నూరిపోయటం, మా పార్టీకి వ్యతిరేకంగా ద్వేషపూరిత నిందారోపణల ప్రచారాన్ని ఆశ్రయించడం.

క్లుప్తంగా చెప్పాలంటే, పై అంశాలే ఘర్షణలకు కారణాలు. పైగా అవి మా పార్టీ పట్ల వారి రాజకీయ అవగాహన, దృక్పథం యొక్క వ్యక్తీకరణ కూడా. వారి ఆలోచనా విధానంపై ఈ వస్తుగత పునాది ఆధిపత్యం సాగించినంతకాలం, ఘర్షణలకు పరిష్కారం విషయంలో రివాజు ప్రకారం చేసే పత్రికా ప్రకటనలు నిజమైన సహాయాన్ని

కలిగించలేవు. కానీ, వారి పత్రికా ప్రకటన, కరపత్రాలు చూసాక వారి గత తప్పులకు ఎలాంటి పశ్చాత్తాపంగానీ, స్వయంవిమర్శ చేసుకోవడంగానీ జరగలేదని, వర్గసంఘాను, చర్చలను విడిచిపెట్టి మా ఏరియాలోని అభివృద్ధి నిరోధకులను, నేరస్తులను కూడగట్టే ఆచరణను కూడా వారు సమీక్షించుకోవడం లేదని కూడా మాకు అర్థం అయింది.

అందుచేత, వారి తప్పులపై స్వయంవిమర్శతో ముందుకు రావాలని, వారి గత ఒంటెత్తు ఆచరణను మార్చుకోవాలని మరోసారి యం.సి.సి.కి. మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఇక మా వంతుగా ఇతరులెవరైనా మా తప్పులను గుర్తింపజేస్తే వాటిని అంగీకరించడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా వుంటామని నొక్కి చెబుతున్నాము. ఇప్పటి వరకూ మేము ఇలాగే చేస్తూ వచ్చాం కూడా.

మా పార్టీకి వ్యతిరేకంగా దాడుల విరమణకు యం.సి.సి. చేసిన బహిరంగ ప్రకటనల వెలుగులో, తన ప్రకటనకు అంటిపెట్టుకున్నంత వరకు, యం.సి.సి.కి వ్యతిరేకంగా ఎలాంటి దాడులకు పాల్పడబోమని దేశవిదేశాలలోని విప్లవ పార్టీలన్నింటికి మేము కూడా హామీని ఇస్తున్నాము. దీనికి యం.సి.సి. అంటిపెట్టుకున్నట్లైతే ఘర్షణలు వాటంతటవే ఆగిపోతాయి.

యం.సి.సి.కి వ్యతిరేకమైన దాడులకు ఏ సమయాల్లోనైనా మొదటగా ప్రయత్నించవద్దని, నిగ్రహం వహించాలని మా పార్టీ క్యాడర్‌కు పిలుపునిస్తున్నాము. అదే సమయంలో యం.సి.సి. గత సంఘటనల చరిత్రను దృష్టిలో పెట్టుకున్నట్లయితే, మా సాయుధ గెరిల్లా దళాలు, పార్టీ క్యాడర్ తమ అప్రమత్తతను కోల్పోవటం జరగదు. మా సానుభూతిపరులపై, ప్రజాసంఘాల క్రియాశీల కార్యకర్తలపై, దళాలపై, మా పార్టీ క్యాడర్‌పై దాడులకు యం.సి.సి. పూనుకున్నట్లయితే మేము వాటిని వమ్ము చేయాల్సి వుంటుంది. అంతేగాక, యం.సి.సి. దాడులనే కొనసాగించినట్లైతే, అవసరమైన చోట, ప్రతీకారానికి అవసరమైన నిర్ణయాలు తీసుకోవడానికి, నిగ్రహం వహించాలనే ప్రస్తుత విధానం మార్చుకోవడానికి, స్థానిక పార్టీ కమిటీలకు స్వేచ్ఛ వుంటుంది. అయినప్పటికీ రాజకీయంగా యం.సి.సి.పై పోరాడటంపైనే, ఎల్లవేళలా మేము కేంద్రీకరిస్తాము.

**కేంద్రకమిటీ (ప్రొవిజనల్)**

**మార్చి 10, 2000** **సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్]**

## 'ఏకపక్షంగా ఘర్షణల విరమణ'పట్ల ఎం.సి.సి. 'చిత్తశుద్ధికి' కొన్ని ప్రశ్నార్థకాలు!

2000 సం॥రం ఆగస్టు 19న కా॥ గనౌరిమాలా, రఘునాధ్ రాజ్‌వర్ (సాధుజి) నరేష్ రామ్‌లు బిస్రామ్‌పూర్‌లోని కర్కట్టా రైల్వేస్టేషన్‌కు వెళ్ళారు. ఆ ఉదయం 7.30 గం॥కు అక్కడకొచ్చే రైలులో 'సాధుజి' వెళ్ళాల్సి వుంది. అప్పుడు హఠాత్తుగా ఎం.సి.సి. పార్టీకి చెందిన ముగ్గురు ఆయుధాలతో వచ్చి, పీపుల్స్‌వార్ పార్టీకి చెందిన ఈ ముగ్గురు కార్యకర్తలను ఎటువంటి కవ్వింపు లేకపోయినా పట్టుకెళ్ళారు. ఆ ముగ్గురినీ అతి దారుణంగా కొట్టారు. కామ్రేడ్ సాధుజీ సీనియర్ కార్యకర్త అనే కాకుండా, ముసలివాడు అని కూడా చూడలేదు. తర్వాత గనౌరీమాలాను గొంతుకోసి చంపారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని నడిపించినవాడు హన్సరాజ్. (పార్టీ యూనిటీలో మాజీ సభ్యుడైన హన్సరాజ్ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి. దానిపై పార్టీయూనిటీ సంజాయిషీ ఇవ్వమని అడగటంతో, పార్టీ నుండి ఆయుధాలతో సహా పారిపోయి, ఎం.సి.సి. పార్టీలో చేరాడు).

జాప్లాలో వున్న పీపుల్స్‌వార్ దళానికి ఈ విషయం తెల్సి, వెంటనే బిస్రామ్‌పూర్ వచ్చింది. అక్కడే షెల్టర్ వున్న ఎం.సి.సి. దళంతో తీవ్రంగా ఎదురుకాల్పులు జరిగినాయి. ఆ కాల్పులలో వెనుకంజ వేసి ఎం.సి.సి. అక్కడనుండి రిట్రీట్ అయింది. అయితే ఆ కాల్పుల్లో పీపుల్స్‌వార్ దళ సభ్యుడు ఒకరికి గాయమైంది.

ఆ తర్వాత, ఎం.సి.సి. బెంగాల్-బీహార్ స్పెషల్ కమిటీ, జరిగిన సంఘటనకు విచారిస్తూ, ఒక పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, పీపుల్స్‌వార్‌తో 'ఏకపక్షంగా ఘర్షణ విచారణ' జరుపుతున్నామని జనవరిలో ఎం.సి.సి. ఎంతో ఆర్భాటంగా ప్రకటించింది.

పొరపాటుకు విచారం ప్రకటిస్తూ ప్రకటన ఇచ్చిన తర్వాత కూడా నబీ నగర్ (ఔరంగబాద్ జిల్లా) లోకల్ గెరిల్లా దళ కమాండర్ అయిన సత్యేంద్ర సింగ్ భార్యను, తండ్రిని, ఇతర కుటుంబ సభ్యులను; సత్యేంద్ర పీపుల్స్‌వార్ పార్టీ నుండి బయటకు రాకపోతే, కుటుంబం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వుంటుందని బెదిరించారు.

తిరిగి, సెప్టెంబర్‌లో లోకల్ గెరిల్లా దళ సభ్యుడు వైద్యం చేయించుకున్న తర్వాత, పాంకీలోని అతని స్వగ్రామమైన కోన్‌వాయి వెళ్తే, అతన్ని ఎం.సి.సి.వాళ్ళు అరెస్టు చేసారు. తర్వాత ఆ కామ్రేడ్‌ని వదిలేసినా, అది తమ ఏరియా అని అందుకే అరెస్టు చేసామని, నాయకత్వం 'ఘర్షణలకు విరమణ' ప్రకటించినా, తాము మాత్రం దాడులను ఆపేది లేదని చెప్పారు.

ఈ దాడుల పరంపర తర్వాత, ఎం.సి.సి.కి తన 'ఘర్షణల విరమణ' ప్రకటన పట్ల నిజాయితీ లేకపోయి అయినా వుండాలి లేక క్యాడర్‌పై పట్టైనా కోల్పోయి వుండాలని' అంటూ పీపుల్స్‌వార్, కోయిల్-కైమూర్ జోనల్ కమిటీ ఇచ్చిన ప్రకటనతో ఎవరైనా ఏకీభవించక తప్పదు. ❑

అంతర్జాతీయం

# పైరో ''ఇంఫాదా'' పథంలో పాలస్తీనా పోరాటం

సహనానికీ ఓ హద్దంటూ వుంటుంది. ఈ హద్దులు దాటి చివరికి మధ్యప్రాచ్యం చిచ్చులా మండుతోంది. 'శాంతి చర్చల' ముసుగు తొలగిపోయింది. యూదు జాతీయ ఉన్మాదుల (జియోనిస్ట్) రాక్షస పన్నాగాలు వెల్లడయ్యాయి. వీళ్ళ క్రూరత్వం నగ్నంగా బయటపడింది. సెప్టెంబరు 28 నుండి రగులుకొంటున్న రణరంగంలో 4వేల పాలస్తీనా ప్రజలు గాయపడ్డారు; 120 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిలో 26 మంది 20 ఏళ్ళ లోపు వాళ్ళే. గాయపడ్డ వాళ్ళలో వేయిమంది పిల్లలున్నారు.

అమెరికాకు తొత్తుగా మారిన యాసర్ అరాఫత్ జరుపుతున్న ఎడతెగని 'శాంతి చర్చలు' పాలస్తీనా ప్రజల సహనాన్ని పరీక్షించాయి. ఏ అధికారాలూ లేని పనికిమాలిన 'పాలస్తీనా సాధికారత' ప్రజల ఆకాంక్షల మీద గొడ్డలివేటయింది.

అంతర్జాతీయ దోపిడీ దొంగలైన బిల్‌క్లింటన్, ఇజ్రాయిల్ ప్రధాని ఎహూద్ బారక్‌తో ఏకధాటిగా పద్నాలుగు రోజులు యాసర్ అరాఫత్ జరిపిన క్యాంప్ డేవిడ్ సమావేశం విఫలం కావటంతో పాలస్తీనా ప్రజల్లో భ్రమలు ఏ మాత్రం మిగిలివున్నా అవి పూర్తిగా తొలగిపోయినాయి. ఒక పక్షంపాటు జరిగిన రహస్య సమావేశాల్లో పాలస్తీనాపై ఒప్పందం కనుచూపు మేరలో కూడ లేకుండా పోవటంతో, జియోనిస్టుల మీద కాకుండా కీలుబొమ్మగా మారిన అరాఫత్ మీద కూడా పాలస్తీనా ప్రజల క్రోధాగ్ని పెల్లుబికింది.

'పాలస్తీనా అథారిటీ' అధిపతి అరాఫత్‌కు ఇక మిగిలిన ఏకైక 'అధికారం' ఏమంటే జియోనిస్టులకు వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజల మిలిటెంట్ పోరాటాన్ని నివారించటమే! తమ కళ్ళను తమచేత్తుల్తోనే పొడిపించే అమెరికా, జియోనిస్టు కుట్రలు అంతమయ్యే దశ వచ్చేసింది.

ఇపుడు జరుగుతున్న పోరాటంలో, పాలస్తీనా పోలీసులు కూడా ఇజ్రాయిల్‌పై తమ తుపాకులను గురిపెట్టారు. ప్రజలు పాలస్తీనా తిరుగుబాటుదారులున్న జైళ్ళను బద్దలు కొట్టారు. అరాఫత్ శృంఖలాల్ని తెంచుకొని తిరుగుబాటుదారులు జనంలో కలిసారు.

## నిప్పురవ్వలై అగ్నిజ్వాలలైనాయి

సెప్టెంబరు 28 నుండి మొదలైన నిప్పురవ్వలు అగ్గి రాజుకున్నాయి. జెరూసెలంలోని అల్-అక్సా మసీదు ముస్లింలకు అతి పవిత్రమైంది. ఈ మసీదు ఆవరణలోని యూదుల మందిరాన్ని (టెంపుల్ మౌంట్) చూడటానికి పాలస్తీనా ప్రజల్ని ఊచకోత కోసిన షారోన్ రాకతో నిప్పురవ్వ రాజుకుంది.

ప్రతిపక్ష లికుడ్ పార్టీ ఛైర్మన్ షారోన్. వీడు పరమ కిరాతకుడు. గత 50 ఏళ్ళుగా వేలాది అరబ్బుల రక్తంతో వీడి చేతులు ఎరుపెక్కాయి. 1950ల ఆరంభంలో కిరాతక 101 యూనిట్ నాయకుడిగ మహిళల్నీ, పిల్లల్నీ ఊచకోత కోసిన 'ఘనత' వీడిదే. అప్పటినుండి అనేక నరమేధాలకు వీడు నాయకత్వం వహించాడు.

ఇస్లామ్ మతం అతి పవిత్రంగా భావించే రెండు మసీదులున్న ఈ ఆవరణకు షారోన్ రాకతో పాలస్తీనా ప్రజల కోపాగ్నికి ఆజ్యం పోసినట్లయింది. పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలే మొదటి అగ్నికణాలు. ఇవే పెద్ద జ్వాలలుగా మారాయి. ఇజ్రాయిల్ పోలీసులు ప్రదర్శనకారులపై తీవ్రంగా దాడిచేసారు. ఈ ప్రదర్శనకారుల్లో పోలీసులు కూడా వున్నారు. ప్రదర్శనకారులు 70 మంది గాయపడ్డారు. దాంతో ఇజ్రాయిల్ బలగాలపై వెస్ట్‌బ్యాంక్, గాజాస్ట్రిప్, జెరూసెలమ్‌లంతటా మిలిటెంట్ దాడులు జరిగాయి. ఏళ్ళ తరబడి పేరుకుపోయిన అసంతృప్తి, కోపాలు పెల్లుబికిరాగా, ఇజ్రాయిల్ సైన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దాడికి పూనుకున్నారు.

పాలస్తీనా యువతకు రాళ్ళు, కర్రలూ, వడిసెలలూ పెట్రోలు బాంబులే ఆయుధాలయ్యాయి. అలలు అలలుగా ఇజ్రాయిల్ సైన్యంపై దాడి చేసారు. సైన్యాన్ని తరిమికొట్టి వెస్ట్ బ్యాంకులోని నాబ్లస్ పట్టణంలో మత స్థలాన్ని ఆక్రమించుకున్నారు. ప్రధాని బారక్ 48 గంటల్లో అలజడిని ఆపమని అల్టిమేటం ఇచ్చాడు. ఇది నిన్న వెంటనే ఇజ్రాయిల్ సైనిక స్థానాలపై పాలస్తీనా పోలీసులు దాడులు తీవ్రతరం పెంచారు.

లెబనాన్‌లో పాలస్తీనా శరణార్థులు ఇజ్రాయెల్ సరిహద్దుకు 'మార్చ్' చేసారు. ఇజ్రాయిల్ సైన్యం గుండ్ల వర్షం కురిపించింది. అనేకమంది పాలస్తీనీయులు నేలకొరిగారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్‌ను సమర్థించే హిజ్‌బుల్లా గెరిల్లాలు ఇజ్రాయిల్ సైనిక శిబిరాలపై దాడిచేసి ముగ్గురు ఇజ్రాయిల్ సైనికుల్ని తన అధీనంలోకి తీసుకున్నారు. ఇజ్రాయిల్ ఇంటెలిజెన్సుతో సంబంధాలున్న ఒక సైనిక కల్నల్‌ను కూడా వశపరచుకున్నారు. దీంతో ఇజ్రాయిల్ నిప్పు తొక్కిన కోతిలా పిచ్చెక్కి పోయింది.

దాంతో పోరాటానికి మించిన క్రూర నిర్బంధం ప్రయోగించింది. ఇజ్రాయిల్ ఉత్తరానికి కమెండోలను పంపారు. హిజ్‌బుల్లా సైనిక స్థావరాలపై దాడికి శతఘ్ని దళాల్నీ, నావికా బలగాలను పంపారు.

గాజాస్ట్రిప్‌లో ఇజ్రాయిల్ సైనికుల ట్యాంకులూ, బుల్‌డోజర్లు పాలస్తీనీయుల ఇళ్ళను కూల్చివేశాయి. వెస్ట్‌బ్యాంక్‌లో పాలస్తీనా సైనికులపై ఇజ్రాయిల్ ట్యాంకులూ, మెషిన్‌గన్స్ ప్రయోగించింది. గాజాస్ట్రిప్‌ను మూసివేశారు. పాలస్తీనా పట్టణాలన్నింటినీ ఇజ్రాయిల్ సైన్యం ట్యాంకులతో చుట్టుముట్టింది. గాజాస్ట్రిప్‌కూ, ఈజిప్టుకూ; వెస్ట్‌బ్యాంకుకూ జోర్డాన్‌కూ; వుండే అంతర్జాతీయ సరిహద్దులు దాటే ప్రాంతాల్ని దిగ్బంధం చేసారు. ఫలితంగా పాలస్తీనీయుల ఆకాశంపై మిలిటరీ హెలికాప్టర్లు తిరుగుతుండగా తమదేశంలోనే వివిధ భౌగోళిక ప్రాంతాల్లో వేరుచేయబడ్డారు.

ఇంతేకాదు. వెస్ట్‌బ్యాంకు, గాజాస్ట్రిప్‌లో వున్న పాలస్తీనా సైనిక

స్థావరాలపై ఇజ్రాయిల్ హెలికాప్టర్ ద్వారా రాకెట్లను పేల్చింది. ఈ మొత్తం వివాదంలో పాలస్తీనా దృక్పథాన్ని ప్రచారం చేసే, పాలస్తీనా టెలివిజన్ స్టేషన్‌ను ఇజ్రాయిల్ సైన్యం ధ్వంసం చేసింది.

పాలస్తీనా యువకులు ఇద్దరు ఇజ్రాయిల్ సైనికుల్ని చంపిన సంఘటన జరిగిన వెంటనే, ఇజ్రాయిల్ సైన్యం వెస్ట్‌బ్యాంకులో రామల్లా నగరంలో ఉన్న అరాఫత్ హెడ్‌క్వార్టర్స్‌కు అతి దగ్గర్లో హెలికాప్టర్ల నుండి తుపాకుల్తో దాడి చేసింది.

## ప్రపంచవ్యాప్త నిరసన

ఇజ్రాయిల్ అత్యాచారాలకు నిరసనగా పాలస్తీనా పోరాటాలకు మద్దతుగా ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శనలు జరిగాయి. అన్ని అరబ్, ముస్లిం దేశాల్లో- ఇజ్రాయిల్, అమెరికాలకు వ్యతిరేకంగా మిలిటెంట్ ప్రదర్శనలు జరిగాయి. ప్రజల కోపాగ్ని ఎంత తీవ్రంగా వుందంటే అనేక అరబ్బు ప్రభుత్వాలు ఇజ్రాయిల్‌కి వ్యతిరేకంగా ప్రకటనలు చేయాల్సి వచ్చింది.


ప్రపంచంలో ఇతర దేశాల్లో కూడా ఘర్షణలు జరిగాయి. దక్షిణాఫ్రికాలో నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ప్రదర్శనకారులు ఇజ్రాయిల్ వ్యతిరేక, అమెరికా వ్యతిరేక నినాదాలిస్తూ అమెరికన్, ఇజ్రాయిల్ జెండాల్ని తగలబెట్టారు. మెక్‌డోనాల్డ్ దుకాణం ప్రజల కోపాగ్నికి భస్మం అయింది. ఎన్నో కార్లకు ఇదే గతి పట్టింది. ఆస్ట్రేలియాకు చెందిన సిడ్నీ నగరంలో అమెరికా దౌత్య కార్యాలయానికి అగ్గి పెట్టాలని ప్రదర్శనకారులు ప్రయత్నం చేశారు. పారిస్‌లో ప్రదర్శనకారులు యూదుల ప్రార్థనా స్థలాన్నీ, యూదుల పాఠశాలలకూ నిప్పంటించారు. లండన్‌లో కూడా మిలిటెంట్ ప్రదర్శనలు జరిగాయి. వేలాదిమంది ప్రజలు చూస్తుండగానే, పట్టపగలు ఒక యూదుడ్ని కత్తితో పొడిచారు.

అన్నిటినీ మించి, యెమెన్ దేశంలోని ఏడెన్‌పోర్టులో 'యు.ఎస్.ఎస్. కోల్' అనే యుద్ధ నౌక మీద జరిగిన సాహసికమైన బాంబుల దాడితో అమెరికా గజగజలాడింది. ఈ దాడిలో 17గురు అమెరికన్ సైనికులు చచ్చారు. 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీని తర్వాత యెమెన్‌లోని దౌత్య కార్యాలయాన్ని పేల్చివేయాలని ప్రయత్నం చేసారు. ఈ చర్యల్తో అమెరికా తెగ భయపడింది. వెంటనే పశ్చిమాసియాలోని పర్షియన్ గల్ఫ్ దేశాల్నుండీ, ఉత్తర ఆఫ్రికా దేశాల్నుండీ 37 దౌత్య కార్యాలయాలన్నీ మూసివేయాలని అమెరికా నిర్ణయించింది.

## ప్రహసనంగా మారిన శిఖరాగ్ర సమావేశం

ఈజిప్ట్‌లో క్లింటన్ పిల్చిన శిఖరాగ్ర సమావేశం మొదట్నుంచీ ప్రహసనంగా మారింది. దాంట్లో అమెరికా బడితొత్తులు ఈజిప్టు, జోర్డాన్ పాల్గొన్నాయి. కల్లోల జలాల్లో కాలూనుకుంటుందేమో అనే శంకతో రష్యాను దీంట్లోకి రానీలేదు.

హిజ్‌బుల్లా ఆధీనంలోని ఇజ్రాయిల్ సైనికుల్ని విడిపించటానికే అహర్నిశలూ కృషిచేసిన ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి (సెక్యూరిటీ జనరల్) కోఫీ అన్నన్ కూడా పాల్గొన్నాడు. పాలస్తీనా, ఇజ్రాయిల్ అత్యాచారాలపై అంతర్జాతీయ కమీషన్‌ను వేయమని




కోరితే, అమెరికా భద్రతా కౌన్సిల్ 'వాస్తవిక విచారణ'ను జరిపించాలని కోరింది. ఇజ్రాయిల్ ఈ రెంటినీ తోసిపుచ్చింది. ఇజ్రాయిల్‌పైన సెక్యూరిటీ కౌన్సిల్‌లో 14-0 తో పాస్ అయిన ఓటింగులో అమెరికా గైరు హాజరయ్యింది.

యుద్ధ విరామం చేయాలనే ఒక అస్పష్ట పిలుపుతో శిఖరాగ్ర సమావేశం ముగిసింది. ఏ రాత ఒప్పందమూ లేదు. పరిస్థితి బూటకపు 'శాంతి చర్చల' పరిధిని దాటిపోయిందన్నది స్పష్టం. అరాఫత్ కుప్పిగంతులు ఇక ఏమాత్రం పాలస్తీనా ప్రజల్ని మోసగించలేవు.

యుద్ధ విరమణకు సంబంధించిన విషయాలను నిర్ణయించేందుకు ఇజ్రాయిల్, పాలస్తీనా రక్షణాధికారులూ సమావేశం జరుగుతుండగానే ఈ ప్రాంతం అంతటా సంఘర్షణలూ కొనసాగాయి. అక్టోబర్ ఆఖరు నాటికే ఘర్షణల్లో 200 పాలస్తీనీయులు చనిపోయారు. 7,000 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇదిగాక మిలిటెంట్ గ్రూపులైన హమస్, ఇస్లామిక్ జిహాద్ లాంటి సంస్థలు యుద్ధ విరమణ ప్రకటన తమకు అన్వయించదని ప్రకటించాయి.

## భారత్ కపట్వం

భారత్, అమెరికా దృక్పథానికనుగుణంగా ఒక అస్పష్ట ప్రకటన చేసింది. ఈ ప్రాంతాల్లో శాంతి నెలకొనాలని ప్రకటించింది. భారత్, అమెరికాలు చేసిన తటస్థ ప్రకటనలు ఇవ్వటమంటే వాస్తవానికి

**(తరువాయి 38వ పేజీలో)**

# దేశ ఆర్థిక, రక్షణ ప్రయోజనాలను అమెరికా పాదాక్రాంతం చేసే కుట్రలో భాగమే సంఖ్యావాహిని ప్రణాళిక

భారతదేశంలో అమెరికా ప్రయోజనాలకు సంబంధించినంత వరకూ సంఖ్యావాహిని ప్రాజెక్ట్ వంటి దళారీ పాలకుల నగ్న దాస్యత్వం ఇంతకు ముందెన్నడూ జరిగి వుండలేదు. ఈ ప్రాజెక్ట్‌కుగాను దేశ ఆర్థిక, రక్షణ ప్రయోజనాలను ఇంత పెద్ద ఎత్తున బలి ఇవ్వటం కూడా ఇంతకు ముందెప్పుడూ చూడలేదు. సంఖ్యావాహిని ఇండియా లిమిటెడ్‌కి (యస్.వి.ఐ.యల్.) జన్మనిచ్చిన అవగాహనా ఒప్పందాలపై సంతకం చేయటం ద్వారా ప్రభుత్వ శాసన నియమాలను ఇంతగా తుంగలో తొక్కటం ఇంతకు ముందెప్పుడూ జరగలేదు.

పైగా, ఈ ప్రణాళికకు ప్రధాన ప్రోత్సాహకుడు చంద్రబాబు నాయుడు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలోని లాభాల కోసం పోటీ కారణంగా దీన్ని పాలకవర్గాలే అడ్డుకోవటంతో, ఈ ప్రణాళికను అంగీకరించకపోతే ప్రభుత్వాన్ని కూలదోస్తాననే బెదిరింపుల వరకు పోయాడు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అత్యంత దేశ ద్రోహపూరితమైన అంశం ఒడంబడికలోని అవమానకరమైన ఆర్థికపరమైన షరతులు మాత్రమే కాదు, అది అమెరికా రక్షణశాఖ పెంటగాన్‌కు కట్టివేయబడింది కూడా. సమాచార ప్రసారాలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి చెందిన 45 మంది సభ్యులు గట్టిగా అడ్డగించినప్పటికీ, బిజెపి నాయకత్వంలోని మంత్రివర్గం ఈ ప్రాజెక్టును ఆమోదించింది. అయితే, ఆమోదించినప్పటికీ పాలకుల మధ్యనున్న వివాదాల వల్ల ఇది ఇంకా అమలు కాలేదు.

## ఎ.వి.ఐ.యల్. అంటే ఏమిటి?

ప్రస్తుతమున్న వేగంకంటే 100 రెట్లు అధిక వేగంతో ఇంటర్‌నెట్‌ను అనుసంధానిస్తూ విశాలమైన పరిధిలో సమాచార ప్రసార వ్యవస్థను అందించటమే దీని లక్ష్యం. '98 సెప్టెంబరు 5వ తేదీన జరిగిన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన టాస్క్‌ఫోర్స్ మీటింగ్‌లో ఈ ప్రాజెక్టు ఊహారూపం దాల్చింది. ఈ టాస్క్‌ఫోర్స్‌కు చంద్రబాబు సహాధ్యక్షుడు. ఈ సమావేశం జరిగిన నెలరోజుల్లోనే '98 అక్టోబర్ 16న అమెరికాకు చెందిన ఐ.యు.నెట్ అనే సంస్థకు, ప్రభుత్వానికి చెందిన డి.టి.యస్. (డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ సర్వీసెస్-గతంలో దీనికి డాట్ అనే పేరుండేది) కి మధ్య అవగాహనా ఒప్పందాలపై (యం.ఓ.యు.) సంతకాలు జరిగాయి. అంతర్జాతీయ టెండర్లను ఆహ్వానించకుండా, టెలికామ్ కమీషన్‌కు కూడా తెలియజేయనంత రహస్యంగా టాస్క్‌ఫోర్స్ ఈ ఒడంబడికను ముందుకు తెచ్చింది.

ఈ అవగాహనా ఒప్పందం మేరకు ఎస్.వి.ఐ.ఎల్.పై నియంత్రణ, ప్రధాన భాగస్వామ్యం ఐ.యు.నెట్ అనే అమెరికా కంపెనీదే. మొత్తం 1300 కోట్ల రూ॥ల జాయింట్ వెంచర్ పెట్టుబడిలో 49 శాతం వాటా దీనిదే. మిగిలిన వాటాలో డి.టి.ఎస్.45%, ఐ.ఐ.టి. (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) 4%, సమాచార సాంకేతిక (ఐ.టి) మంత్రిత్వ శాఖ 2%ల మధ్య విభజించబడింది.

దిగ్భ్రాంతికరమైన వాస్తవమేమిటంటే ఈ భాగస్వామ్య సంస్థలకు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసే అధికారం లేదు. ఇంకో అతిపెద్ద వాస్తవమేమిటంటే డి.టి.ఎస్. అప్పటికి కనీసం ఉనికిలోకి కూడా రాని అమెరికా కంపెనీతో ఒప్పందంపై సంతకాలు చేసింది. '98 అక్టోబర్‌లో ఒప్పందాలపై సంతకాలు చేసినప్పటికీ ఐ.యు.నెట్ మాత్రం '99 జనవరి 8న మాత్రమే చేరింది. రెండవది ప్రత్యేకమైన ప్రాజెక్టులను నిర్ణయించే కార్య నిర్వాహక అధికారం టాస్క్‌ఫోర్స్‌కు లేదు; జాయింట్‌వెంచర్ భాగస్వామిని నిర్దేశించే అధికారం కూడా దీనికి అసలే లేదు. అయినా, టాస్క్‌ఫోర్స్ ఈ ప్రాజెక్టులోకి నెట్టబడి అమెరికా భాగస్వామిగా నిర్ణయించబడింది. మూడవది, డి.టి.ఎస్. ప్రస్తుత విధానం, తన ఆప్టికల్ ఫైబర్ వ్యవస్థను ఏ ప్రైవేటు సంస్థకు గుత్తకు ఇవ్వడానికి అనుమతించదు. అయినా, డి.టి.ఎస్.కు చెందిన 60,000 కి.మీ. పైగా పొడవైన విస్తారమైన ఆప్టికల్ ఫైబర్ వ్యవస్థను ఉపయోగించుకునే పూర్తి గుత్తాధిపత్యాన్ని ఐ.యు.నెట్.కు ఈ ఒప్పందం ఇచ్చింది, భారతదేశంలో ఇలాంటి వ్యవస్థ ఇదొక్కటి మాత్రమే. చివరిది ఐ.ఐ.టి.ల శాసనాలు అలాంటి పెట్టుబడి సంస్థల్లో ఈ విద్యా సంస్థల భాగస్వామ్యాన్నిగానీ, ఈ రకమైన పెట్టుబడి కలిగి వుండటానికిగానీ అనుమతించవు.

భారతదేశంలో సాంకేతిక, పరిశోధనా రంగాలను ప్రోత్సహించడానికి సంబంధించిన లాభాపేక్ష లేని విద్యా కార్యక్రమంగా ఈ సంఖ్యావాహిని ప్రాజెక్ట్ ప్రచారం చేయబడుతున్నప్పటికీ, పెద్ద ఎత్తున లాభాలను ఆర్జించే సంస్థగా ఇది మారనున్నది. ఈ ఎస్.వి.ఐ.యల్. మొట్టమొదటి సంవత్సరమే లాభాన్ని తయారు చేస్తుందని, 1,407 కోట్ల రూ॥ల విలువ గల మార్కెట్ పెట్టుబడిపై పదవ సంవత్సరానికి దీని లాభం 555 కోట్ల రూ॥లకు చేరుతుందని అంచనా వేయబడింది. ఈ 'విద్యా' ప్రహసనాన్ని ప్రోత్సహించేందుకు గాను ఐ.టి.ఐ. కేవలం ఆటబొమ్మలుగానే తీసుకురాబడినాయి. ఇవి వాటి 4% వాటాను తీసుకోవడం కూడా అసంభవమే. అలాంటపుడు **ఈ అత్యంత వేగవంతమైన సమాచార వ్యవస్థ ద్వారా ముఖ్యమైన లబ్ధిదారులు వాణిజ్య సంస్థలు (టి.యన్.సి.లు), భారతదేశంలోని వాటి ఐ.టి. భాగస్వామ్య సంస్థలే. ఇది భారతదేశానికి అమెరికాలోని భారీస్థాయి సాఫ్ట్‌వేర్/డి.టి.పి. వ్యాపారంలో అపారమైన అవకాశాలను కల్పిస్తుంది. అమెరికన్ కార్మికులకు అమెరికాలో చెల్లించే జీతంలో కొద్దిపాటి మాత్రమే భారతీయ కార్మికులకు చెల్లించటం ద్వారా భారతీయ చౌకశ్రమను టి.న్.సి.లు ఉపయోగించుకుంటాయి.** ఆ విధంగా ఒక భారతీయ కంప్యూటర్ ఆపరేటర్‌కి అమెరికాలో నెలకు 3000 డాలర్లు (తన అమెరికా సహోద్యోగి కంటే తక్కువే) ఇస్తుంటే, ఇప్పుడు అదే పని భారతదేశంలో నెలకు 700 డాలర్లు (20,000 రూ॥) స్వల్ప మొత్తంతోనే పూర్తి చేయబడుతుంది. ఈ పని కుదిర్చినందుకుగానూ భారతీయ ఏజెంట్లకు కమీషన్ కింద వచ్చే పదివేల రూ॥లను కూడా దీనికి కలుపుకోవాలి. అయితే పరిమిత ఉద్యోగాల కొరకు లక్షలాది కంప్యూటర్ ఆపరేటర్లు తీవ్రంగా

పోటీపడుతుండటంతో భవిష్యత్తులో ఇటువంటి అధిక మొత్తం జీతాల చెల్లింపులు కూడ వుండవు. ఐ.టి. కార్మికుల సరఫరాదార్లుగా ఈ సామ్రాజ్యవాద భాగస్వామ్య సంస్థల నుంచి రొట్టెముక్కలను ఆశించి నిలబడ్డ భారతీయ ఐ.టి. ఉద్దండుల ద్వారానే ఈ ప్రాజెక్టులు వేళ్ళూనుకోవచ్చు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ బెంగుళూరుకు చెందిన నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ ప్రాజెక్టును భారత శాస్త్రజ్ఞులు సులభంగా రూపొందించగలిగినప్పుడు, భారతదేశంలో ఇంటర్నెట్ వ్యవస్థకు వాస్తవంగానే బలమైన పునాది వేయగల ఇలాంటి ముఖ్యమైన ప్రాజెక్టును అమెరికా కంపెనీకి ఎందుకు అప్పగించారు అనేదే ప్రశ్నార్థకర విద్రోహపూరితమైన ఒప్పందం.

ఈ అవగాహనా ఒప్పందం (యం.ఓ.యు.) పూర్తిగా వంచన మాత్రమే కాదు, నిష్ప్రయోజనకరమైంది కూడా. అత్యంత నిగూఢమైన వాతావరణంలో, నమ్మటానికి వీలులేనంత తొందరగా ఒప్పందంపై సంతకాలు చేయటమే కాదు, ఈ బేరం దానంతటకది దేశ సార్వభౌమాధికారంపై తీవ్రమైన అతిక్రమణ కూడా.

దీనిలో మూడు అంశాలు వున్నాయి. మొదటిది, అమెరికా ప్రోత్సాహకుల సందేహాస్పదమైన పాత్రలు. రెండవది, ఈ ఒప్పందంలో ఇమిడివున్న భద్రతా అంశాలు. మూడవది, ఒప్పందంలోని ఆర్థిక సాంకేతిక అంశాలు. ఈ జాయింట్‌వెంచర్‌లోని మూడు అంశాల్ని చూద్దాం.

మొదటిది, ఐ.యు.నెట్ కంపెనీ కార్నెజిక్ మిలన్ యూనివర్శిటీ (సి.యం.యు.) చే ఏర్పాటు చేసిన పూర్తి స్వంత సంస్థ. సి.యం.యు.కి అమెరికా రక్షణ శాఖతో నేరుగా సంబంధముంది. ఇంటర్నెట్‌కు ముందు రూపమైన ఆర్పానెట్ (ఏ.ఆర్.పి.ఏ.యన్.ఇ.టి)ను మొదట కనిపెట్టిన పెంటగాన్ (అమెరికా రక్షణశాఖ) తో సంబంధాలు గల ప్రధాన సంస్థల్లో ఇది ఒకటి. తరువాత, ఐ.యు.నెట్‌ను ప్రోత్సహించిన ఇద్దరు ప్రముఖుల్లో ఒకడైన రాజారెడ్డి, చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు. అమెరికా పాలక మండలి ఆజ్ఞల మేరకు రెడ్డి-చంద్రబాబుల గూడుపుఠాణితో ఈ పథకం ఆద్యంతం పొదగబడిందని చెప్పబడుతున్నది. ఇంతకీ, ఈ రాజారెడ్డి అమెరికా అధ్యక్షుడు క్లింటన్ యొక్క ఐ.టి. సలహామండలి సహాధ్యక్షుడు. ఇతగాడు సమాచార వ్యవస్థ భద్రతకి చెందిన ఆత్మరక్షణ, దాడి అంశాలపై క్లింటన్‌కి సలహాలందిస్తాడు కూడా. కానీ, ఈ నిగూఢ కార్యక్రమం ఈ మాత్రపు అనుమానాస్పద సంబంధాలతోనే అంతమయ్యేదికాదు. మనం లోతుగా పరిశీలించ గలిగితే విషయాలు మరింతగా బయటపడతాయి. ఐ.యు.నెట్ యొక్క మరొక ప్రధాన ప్రోత్సాహకుడు వి.యస్. అరుణాచలం. ఈ భారత రక్షణ మంత్రిత్వ శాఖ మాజీ సలహాదారుడు, కార్నెజిక్‌మిలాన్ యూనివర్శిటీలో (సి.యం.యు.) ఉద్యోగిగా ఇప్పుడు పెంటగాన్‌తో సంబంధాల్లో వున్నాడు. విస్తారమైన రహస్య సమాచారం పొందగలిగి వున్న ఇలాంటి అత్యున్నత భారత రక్షణ వ్యవస్థ అధికారి, అమెరికా పెంటగాన్‌లో పనిచేస్తుంటే ఏమికానుంది? ఇప్పుడు సైతం ఐ.యు.నెట్. ప్రధాన ప్రోత్సాహకుల్లో ఒకడితను. అంతేకాదు, ఈ 'భారతీయు'లిద్దరూ ఇప్పుడు అమెరికా పౌరసత్వం కలిగివున్నారు.

ఈ అనుమానాస్పదమైన వ్యాపార సంబంధాల వలన, భారత ఇంటర్నెట్ హైవే మీద సి.ఎం.యు. ఆజమాయిషీతో, ఇ-మెయిల్, ఫ్యాక్స్, టెలిఫోన్ సంభాషణలు, శాస్త్రసమాచారాన్ని అడ్డుకోవటానికి, అమెరికా గూఢచర్యానికి ఎస్.వి.ఐ.ఎల్. ప్రాజెక్టు తలుపులు తెరవబోతున్నది. ఇది సాక్షాత్తూ క్యాబినెట్ సెక్రటేరియట్‌లోని మాజీ అదనపు కార్యదర్శి బి.రామన్ చెప్పినటువంటిది. ఐ.యు. నెట్ ద్వారా ఎస్.వి.ఐ.ఎల్.కి అందిన సాఫ్ట్‌వేర్ ప్యాకేజీ ద్వారా భారతదేశ భద్రతే ప్రమాదంలో పడుతుంది. ఎందుకంటే ఈ ప్యాకేజీని సి.ఐ.ఏ. (అమెరికా గూఢచార వ్యవస్థ) నేరుగా పొందగలుగుతుంది కూడా'' అని మే 19 నాటి 'బిజినెస్ ఇండియా' సంచికలోని ఒక వ్యాసంలో ఇతడు పేర్కొన్నాడు.

చివరిది, ఈ వ్యాపార ఒప్పందంలోని ఆర్థికాంశాలు, ఐ.యు.నెట్ ప్రయోజనాల కోసం దాని ఆజ్ఞల మేరకే రాయబడ్డాయి. దీనికి సంబంధించిన నిబంధనలు, షరతులు అవమానకరమైనవే కాదు, దీంట్లోని ప్రతి అంశమూ దేశద్రోహకరమైనదే. సంపూర్ణమైన దాస్య బుద్ధిగల తుచ్ఛుడు చంద్రబాబు లాంటి ఏజెంట్ మాత్రమే ఇలాంటి ప్రమాదకరమైన సంబంధాలతో ఒప్పందాలకు చొరవ చేయగలడు.

ఐ.యు.నెట్ 49 శాతం వాటాని కేవలం పరికరాలు, సాంకేతిక జ్ఞానం రూపంలోనే పొందుపర్చబడుతుంది (బౌద్ధిక పెట్టుబడి, సర్వీసులు) తప్ప దాంట్లో డబ్బుకు తావేలేదు. భారత భాగస్వాముల అభిప్రాయాలకు తావే లేకుండా, ఈ సాంకేతిక పరిజ్ఞాన పరికరాలు ఎలాంటివి కావాలో గుర్తించే బాధ్యత కూడా ఐ.యు.నెట్‌కు అప్పగించబడింది. మరో మాటలో చెప్పాలంటే అధిక ధరలకు అమెరికా పరికరాలను గుమ్మరించడానికి ఐ.యు.నెట్ తన చేతికి అడ్డు లేకుండా చేసుకుంది. అంతేగాక దాని సాంకేతిక జ్ఞానానికి అత్యధిక ధరలను కూడా వెలకట్టింది. దాని పెట్టుబడి మదుపుకు సంబంధించిన పూర్తి మొత్తాన్ని ఎంతో దూరంగా వుంచింది.

ఈ అవగాహనా ఒప్పందంలో అత్యంత దగాకోరు అంశం ఏమిటంటే, తన సాంకేతిక జ్ఞానంకి కట్టిన వెలను, పెట్టుబడిగా పరిగణించడానికి ఐ.యు.నెట్‌ను అనుమతించినప్పటికీ, అదే విధంగా భారత ఐ.ఐ.టి.లను అనుమతించలేదు. ఆ రకమైన పెట్టుబడి తమకు లేనందువల్ల, ప్రాజెక్టు యొక్క సాంకేతిక అవసరాలను అందిస్తూ వున్నందున, తమను కూడా ఈ హక్కుకు అనుమతించాలని ఐ.ఐ.టి.లు వాదించాయి. కానీ రెడ్డి-నాయుడు కూటమి దీన్ని వ్యతిరేకించింది. ఆ విధంగా ఈ ప్రాజెక్టు పెట్టుబడి భాగస్వామ్యంలో పాల్గొనడం ఐ.ఐ.టి.లకు అసాధ్యమై పోయింది.

ఇంతేగాక, ఒప్పందం అయిన 90 రోజుల్లోపు డి.టి.ఎస్. తన 1000 కి.మీ. ఆప్టికల్ ఫైబర్ వ్యవస్థను కంపెనీకి బదిలీ చేస్తుంది. దీనికితోడు కోట్ల విలువగల స్థలం, ఉచిత ఖర్చులను కూడా సంఖ్యావాహినికి సమకూర్చుతుంది.

అవగాహనా ఒప్పందం మొత్తంలో అత్యంత అసాధారణమైన షరతు ఏమిటంటే, ఏ పరిస్థితుల్లోనూ, ప్రభుత్వ పెట్టుబడి ఎస్.వి.ఐ.ఎల్.తో 49 శాతం మించరాదు. విదేశీ భాగస్వామిపైన కాకుండా ఒక జాయింట్‌వెంచర్‌లో భారత ప్రభుత్వం తన స్వంత

పెట్టుబడిపై తానే పరిమితి విధించుకునేటటువంటి ఈ పరిస్థితి నమ్మశక్యంగానిది. ఆర్థిక వ్యవస్థలోని అనేక రంగాల్లో విదేశీ పెట్టుబడులపై అదుపును ప్రభుత్వం ఇప్పటి వరకు క్రమంగా తగ్గించటమో, తీసివేయటమో చేస్తున్నది. ఇప్పుడు మొట్టమొదటి సారిగా ఈ విధానమే పూర్తిగా తిరగతోడబడుతున్నది. మరోవైపు సి.ఎం.యు. 5 సం॥ల తరువాత ఐ.యు.నెట్ యొక్క భాగస్వామ్యాన్ని 100% చేజిక్కించుకుని, తన ఇష్టమైన టి.ఎన్.సి. దేనికైనా తన పెట్టుబడి వాటాను పంచి ఇచ్చే హక్కు కలిగి వుంటుంది.

అమెరికా సామ్రాజ్యవాదులకు దేశ ప్రయోజనాలను అమ్మి వేయడానికి భారత దళారీ పాలకులు ఎంతవరకు వెళ్ళగలరు అనేందుకు ఈ సంఖ్యావాహిని ప్రాజెక్టు ఒక పచ్చి ఉదాహరణ. వాస్తవంలో, ఈ ప్రాజెక్టులో తన పరికరాలను అమెరికా కుమ్మరించి నప్పటికీ 585 కోట్ల రూ॥ల పెద్ద మొత్తాన్ని భారత ప్రభుత్వం ఖర్చు పెట్టవలసి వస్తోంది. ఇంతేగాక మూడు ఐ.ఐ.టి.లు, భారత సమాచార సాంకేతిక సంస్థ (హైదరాబాద్) లు ఈ ప్రాజెక్ట్‌లో ఇరుక్కోవటం చేత వాటి పరిశోధనా సామర్థ్యాలను, అమెరికా రక్షణ సంస్థ, సి.ఎం.యు.ల ప్రయోజనాల కొరకు వినియోగించుకోవడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది.

అన్నివిధాలుగా ఈ ప్రాజెక్టు చాలా సందేహాలను రేకెత్తిస్తోంది. ఏ మాత్రం జాగు లేకుండా దీన్ని చీల్చి చెండాడాలి. ఎస్.వి.ఐ.యల్.ను ప్రోత్సహిస్తూ ఇంత పెద్ద మొత్తాలు ఖర్చుచేసే బదులు, ఆ నిధుల్లో కొంచమైనా ప్రజా సంక్షేమానికి ఖర్చు పెట్టవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బ్రహ్మాండమైన మొత్తాలను, ఐ.టి. మౌలిక సదుపాయాల కల్పనకు చెందిన ఖర్చులు మింగివేస్తుండటంతో, ప్రజల సంక్షేమానికి పెద్దగా మిగిలేది ఏమీలేదు.

అయితే, పాలకవర్గం మరియు ప్రతిపక్షానికి చెందిన ఒక భాగం దీన్ని వ్యతిరేకిస్తూ కొంత గోల చేసినప్పటికీ వారి గోల అంతా ప్రజల, దేశ ప్రయోజనాల కోసం కాదు, భారతదేశంలో ఇంటర్నెట్‌పై పట్టు బిగించగలిగే ఐ.యు.నెట్ గుత్తాధిపత్యపు ఆజమాయిషీ పట్ల భీతిల్లిపోయిన, ఐ.టి. లాబీకి చెందిన ఒక వర్గం కొరకు వాళ్ళు మాట్లాడారు. పోతే, ప్రభుత్వ గతిని నిర్దేశించగల 29 మంది తెలుగుదేశం ఎం.పి.ల బలమున్న చంద్రబాబు యస్.వి.ఐ.యల్. ప్రాజెక్టును ఆమోదింప జేసేందుకు దూకుడుగా ముందుకొచ్చాడు.

## దేశద్రోహిగా చంద్రబాబును విచారించాలి

ప్రపంచబ్యాంకును సుస్థాపితం చేయడానికి చంద్రబాబు ఒక పనిముట్టులాగ పనిచేస్తున్నాడు. అంతేగాక, ఎస్.వి.ఐ.ఎల్. మాత్రమే కాదు, అనేక రహస్య బేరసారాలు కూడా అతడు ఏ మేరకు సామ్రాజ్యవాదులపై ఆధారపడింది, సంబంధాలు కలిగివుంది, బహిర్గతం చేస్తున్నాయి.

ఇటీవలనే, భారతదేశ భద్రతను వమ్ము చేయనున్న అమెరికా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించే పనిని చంద్రబాబు నెత్తినేసుకున్నాడు. రక్షణ మంత్రిత్వ శాఖకు తెలియకుండా, 970 కి.మీ. ఆంధ్రప్రదేశ్ కోస్తా తీర ప్రాంతపు ఉపగ్రహ ఛాయా చిత్రాల కోసం 'స్పేస్ ఇమేజింగ్' అనే అమెరికా సంస్థ ఒక దానితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. భారతదేశపు భద్రతను గండికొట్టే ఈ చర్యకు అనుకూలంగా రక్షణ మంత్రిత్వశాఖ కూడా పట్టీపట్టనట్లు వుండిపోయింది. రాజ్యసభలో ఈ అంశం బహిర్గతమైనప్పుడు మాత్రమే అది అడ్డుచెప్పింది. ఒప్పందం రద్దు అయ్యే నాటికే సున్నితమైన రక్షణ స్థావరాలపై ఉపగ్రహ చిత్రాలను 'స్పేస్ ఇమేజింగ్' సంస్థ పెంటగాన్‌కు పంపించింది. **అంతేగాక, పీపుల్స్‌వార్ దళాల కదలికలపై గురిపెట్టేందుకు ఈ ఉపగ్రహ చిత్రాలను చంద్రబాబు ఉపయోగించనున్నాడు. అందుకనుగుణంగా చెట్లు/ అడవి మరుగు తక్కువగా వున్నప్పుడు వేసవి కాలంలో ఈ ఉపగ్రహ ఛాయా చిత్రీకరణ జరిగింది.** ఆ సరికే ''ఆంధ్రప్రదేశ్ ఒప్పందం'' నుండి వచ్చినవని చెబుతూ, అమెరికా శాస్త్రవేత్తల సమాఖ్య ఒడంబడిక ఒక పత్రికా సమావేశంలో మే 16న ఉపగ్రహ ఛాయా చిత్రాలను ప్రదర్శించింది. అమెరికా సంగ్రహించిన ఫోటోలను తిరిగి వెనక్కి తీసుకోవడానికి ప్రభుత్వం ఏ మాత్రం ఆసక్తి చూపలేదు.

దీనికి తోడు, ప్రపంచబ్యాంకు ముందు సాష్టాంగపడటానికి ఏ మేరకు సిద్ధమయ్యాడనే దానికి, చంద్రబాబు పెద్ద ఎత్తున పెంచేసిన విద్యుత్ ఛార్జీలు ఒక సూచన. ఈ భారీ ఎత్తున ఛార్జీల పెంపుప్రభావం 1.1 కోట్ల కుటుంబాలపై పడి, వారి నుండి 1,095 కోట్ల రూ॥లు పిండుకోవటం జరుగుతూంది. పరిశ్రమలకు ఈ భారం సాపేక్షికంగా కాస్త పెరిగినప్పటికీ, వ్యవసాయదారులు, గృహ వినియోగదారుల పైననే ప్రధానమైన భారం మోపబడుతుంది. ఈ ఛార్జీలను తుపాకీ మొనతో పిండడానికి అతడు పథకం వేశాడు. ఇదే సమయంలో ఛార్జీల పెంపుతో పాటు, 'విద్యుత్ చౌర్యం' అని పిలవబడుతున్న దానికి వ్యతిరేకంగా ఒక నిరంకుశ చట్టాన్ని ప్రవేశపెట్టడానికి అతడు పథకం వేశాడు. విద్యుత్ ఛార్జీలు చెల్లించకుంటే, 5000 నుండి 50,000 రూ॥ల వరకు జరిమానాతో పాటు 3 నుండి 5 సం॥ల జైలు శిక్ష మరియు ప్రత్యేక కోర్టులలో విచారింపబడతారని ప్రభుత్వం హెచ్చరించింది. ఇలాంటి పన్నులు, చట్టాలు, కరువు సమయాల్లో సైతం రైతుల్ని హింసించి, కౌళ్లు వసూలు చేసిన బ్రిటీషు వలస పాలనను గుర్తుకు తెస్తున్నాయి. **''చెల్లించనైనా చెల్లించు లేకుంటే సుదీర్ఘ జైలు శిక్షకైనా సిద్ధంగా వుండు''** అనడం ద్వారా బ్రిటీషువాళ్ళనే మించిపోవడానికి చంద్రబాబు పథకం వేశాడు. అత్యధికంగా వున్న యూనిట్ ఛార్జీలను చెల్లించాల్సిన ప్రజల నుండి గరిష్ట మొత్తాన్ని గోళ్ళూడగొట్టి మరీ వసూలు చేయటమెలా అనే అంశంపై దేశానికంతటికీ చంద్రబాబు మార్గం చూపుతున్నందుకుగాను ఎన్‌రాన్ కంపెనీకి పట్టలేని సంతోషం కలిగే వుంటుంది.


దేశంలోకి అమెరికా సంస్థ చొరబాటులో అతని సహాయక పాత్రకు; ఎన్‌రాన్ వంటి విదేశీ టి.ఎన్.సి.లకు ప్రజల ప్రయోజనాలను అమ్మివేసే పాత్ర నిర్వహిస్తున్నందుకు; ప్రపంచబ్యాంకు ఆజ్ఞాపించిన విధానాల అమలుతో జాతీయ ప్రయోజనాలను ప్రక్కకు మళ్ళించే పాత్ర నిర్వహిస్తున్నందుకు; ఆంధ్రప్రదేశ్ ప్రజల నిర్మూలనకు, ఫాసిస్ట్ అణచివేతకు; విదేశీ పెట్టుబడికి ఆంధ్ర రాష్ట్రాన్ని సురక్షిత ప్రాంతంగా తయారుచేసే పాత్ర నిర్వహణకుగాను ప్రజాకోర్టు ముందు చంద్రబాబును విచారించాలి. దేశం లోపలి దేశద్రోహికి, విదేశీ బడితొత్తుకు ఏ శిక్ష వుంటుందో చంద్రబాబును ఆ రీతిలోనే శిక్షించాలి.

❑

# తాళ్ళవెల్లెలలో అసువులు బాసిన అమరులకు విప్లవ జోహార్లు!

విప్లవాల ఖిల్లా నల్గొండ జిల్లా మరోసారి ఏడుగురు విప్లవ వీరులను కోల్పోయింది. చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెల గ్రామంలో రాచకొండ, ఆలేరు దళాలు ఏప్రిల్ 25 రాత్రి తోటలో షెల్టర్ తీసుకోవడం జరిగింది. 26 ఉదయం ఒక ఇన్‌ఫార్మర్ ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఉదయం పదిన్నరకల్లా వందలాది యస్.యస్.యఫ్., సి.ఆర్.పి.యఫ్. బలగాలు గ్రామాన్ని, దళాలు తీసుకున్న బత్తాయి తోటను చుట్టుముట్టి అతి కిరాతకంగా జరిపిన కాల్పుల్లో కా॥ కట్టా రామస్వామి (కమాండర్) కా॥ జయ (శాక్ మెంబర్), కా॥ భాస్కర్ (ఆలేరు), కా॥ రామన్న (ఆలేరు), కా॥ దయాకర్ (ఆలేరు), కా॥ నాగక్క (రాచకొండ), కా॥ గౌస్ (సలీం-రాచకొండ) మొత్తం ఆరుగురు దళసభ్యులు ఒక యాక్టివిస్టు శత్రువుతో హోరాహోరీ పోరాడుతూ వీర మరణం పొందారు. ఆ కామ్రేడ్స్ అమరత్వం జిల్లా ఉద్యమానికి అందునా ఆలేరు, రాచకొండ ఉద్యమాలకు తీరని లోటు. ఉన్నతమైన వారి అమరత్వం నుండి శత్రువుపై మరింత కసిని పెంచుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోదాం!

**కా॥ సాగర్ (కట్టా రామస్వామి) :** నిరాడంబరుడు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన కా॥ సాగర్ ఇక మనకు లేడు. ఆయన అనుభవాలు, ఆదర్శాలు మిగిల్చి వెళ్లిపోయాడు. కా॥ సాగర్ 26 ఏప్రిల్‌న తాళ్ళవెల్లెల ఎన్‌కౌంటర్‌లో వీరోచితంగా పోరాడి 2 కిలోమీటర్లు వచ్చినాక హోరాహోరి శత్రువుతో పోరాడి అమరుడు అయ్యాడు.



30 సం॥ల వయస్సున్న కా॥ సాగర్ పేద దళిత కుటుంబంలో జన్మించాడు. ఇంటర్ వరకు చదివాడు. నల్గొండ జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం గ్రామంలో పుట్టాడు. 1989లో హైదరాబాద్‌లో చదువుతుండగా అమరుడు కా॥ రామేశ్వర్ ద్వారా పార్టీ పరిచయం ఏర్పడింది. నల్గొండలో అమరుడు కా॥ కిరణ్ పరిచయంతో '91లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో చేరాడు. నల్గొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కొరియర్‌గా తన కర్తవ్యాన్ని సరిగానే నెరవేర్చాడు. '93 ఫిబ్రవరిలో సౌత్ నాయకత్వం, టెక్ మెకానిజం, అరెస్టుతో పాటు సాగర్ అరెస్టు అయినాడు. తనకు డి.సి. వాళ్ల ఏపిటి వున్నా చెప్పకుండా తన వరకు ఆపి అరెస్టుల పరంపరకు బ్రేక్ వేశాడు.

'94లో బెయిల్‌పై జైలు నుండి బయటకు వచ్చిన నుండి అమరుడయ్యే వరకు రాచకొండ ఏరియాలో పనిచేసాడు. దళసభ్యుడిగా తనకు ఏ పని అప్పజెప్పినా క్రమశిక్షణతో తన కర్తవ్యంగా అమలు చేసేవాడు. '95 ప్రారంభం నుండి శాక్ సభ్యుడిగా, కమాండర్‌గా ఏ కార్యక్రమం ఇచ్చినా తు.చ. తప్పకుండా అమలుచేసాడు. కొత్తవారు బాధ్యులుగా వున్నా ఏరియా తెల్సినవారు బాధ్యులుగా వున్నా తనకు తెల్సిన సమాచారం అందిస్తూ మనస్ఫూర్తిగా సహకరించేవాడు. తనకు విషయాలు తెలుపనిస్తే లేదనో నన్ను చిన్నచూపు చూస్తున్నారనో ఏరోజు కూడా కమిటీలో పోటీ మనస్తత్వంతో ఆలోచించలేదు.

పనులు జరుగడమే తప్ప ఎవరి ప్రమేయంతో జరుగుతున్నవి , నా పాత్ర ఏమిటని ఏరోజు ఆలోచించలేదు. 1999 ప్రారంభంలో కమాండర్‌గా ప్రమోట్ అయ్యాడు. కమాండర్‌గా శాక్‌ను సమన్వయించడంలో, దళ సభ్యుల ఆదరాభిమానాలు చూరగొనడం లో మంచి పరిణతి సాధించాడు. సమిష్టి పని విధానంకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవాడు. తన డీలింగ్ ఎంతో ప్రజాస్వామికంగా వుండేది. ఓపికతో సభ్యుల అభిప్రాయాలు విని తిరిగి తొందర పడకుండా సమాధానం చెప్పేవాడు.

రాచకొండ ఏరియాలో జరిగిన భూపోరాటాలలో తన వంతు పాత్ర ప్రముఖమైనదనే చెప్పుకోవచ్చు. శత్రువు దాడులను ప్రజలు తిప్పికొట్టేలాగా వారి చొరవ పెంచడంలో ముందుండేవాడు. రిక్రూట్ మెంట్‌పై కేంద్రీకరించి ఎడ్యుకేట్ చేయడంలో శ్రద్ధతో వ్యవహరించేవాడు. జిల్లాలో ఆర్.కె.లోనే పెద్ద ఎత్తున రిక్రూట్ జరిగింది. కా॥ సాగర్ ప్రభావం కొత్త కామ్రేడ్స్‌పై చాలా బలంగా వుంది. రాచకొండ ఏరియాలో మాట విషయంలో ప్రజల సంబంధం విషయంలో ప్రతి వ్యక్తిని గుర్తుపట్టి పలకరించే వాడు. కొన్నిసార్లు రాచకొండ చరిత్ర కావాలని చర్చ జరిగితే కా॥ సాగర్ కంప్యూటర్ వుంది కదా తెల్సుకోవచ్చు అని జోక్ చేసుకొనేవాళ్ళు. ఏరియా మీద పట్టు సంపాదించడం విషయంలో ఉద్యమ అభివృద్ధి విషయంలో నిరంతరం ఆలోచిస్తూ కృషి చేస్తుండేవాడు. జిల్లాలో జరిగిన మిలటరీ దాడులలో తన వంతు పాత్రగా అగ్రభాగానే వుండేది. శత్రువంటే దూసుకుపోవడమే తప్ప వెనకడుగు వేసే ప్రశ్నే లేకుండేది. సాగర్ వుంటే దళంలో శత్రువు వచ్చిన ఏమీ కాదు అనే ఒక రకమైన నమ్మకం వుండేది.

యస్.జి.యస్.లు, యల్.జి.యస్.లుగా దళాలలో నిర్మాణ పరమైన మార్పులు చేద్దామనుకుంటున్న సమయంలో కా॥ సాగర్ అమరుడు కావడం ఆటుపోట్ల మధ్యన పెరుగుతున్న జిల్లా ఉద్యమానికి తీరని నష్టం. కానీ, నిబద్ధత కూడిన కామ్రేడ్ సాగర్ జీవితం, పోరాట చేవ మనకెప్పుడూ ఆదర్శంగానే వుంటూ, ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళటానికి ప్రేరేపిస్తూనే వుంటుంది.

**కా॥ స్వర్ణలత (జయ, రాధ) :** హైద్రాబాద్‌లోని మెహిదీపట్నంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో 26 సం॥ల క్రితం

జన్మించింది. ఇంటర్‌మీడియట్ చదువుతున్న క్రమంలో మహిళలపై జరుగుతున్న అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలనే కుతూహలంతో కమ్యూనిస్టు పార్టీలో చేరాలనుకుంది. ఇంతలో '93లో సిటీ సెక్రటరీ కా॥ సురేష్, కొరియర్ శ్యాంలు పరిచయం కాగా తెలంగాణాలో జరుగుతున్న పోరాటాల ప్రభావం సాహిత్య అధ్యయనంతో ఉత్తేజం చెంది '95 చివరిలో పూర్తికాలం కార్యకర్తగా విప్లవోద్యమంలోకి వచ్చింది. ఈ క్రమంలోనే కా॥ శ్యాంను పెళ్ళి చేసుకుంది. అప్పటి నుండి పార్టీ అవసరాల రీత్యా '96 చివరి వరకు సిటీ కమిటీ డెన్‌ను మెయిటైన్ చేయడం జరిగింది. డెన్ ఎక్స్‌పోజ్ అయి వీళ్ళను ఫాలో అవుతూ నగర నాయకత్వాన్ని దెబ్బతీయాలని శత్రువు ప్రయత్నించినప్పుడు ఏ మాత్రం గందరగోళపడకుండా చాకచక్యంగా తప్పించుకొని అక్కడ వుండలేని పరిస్థితిలో తనకు ఆసక్తిగా వున్న రైతాంగ ఉద్యమంలోకి '96 చివరలో అడుగుపెట్టి కా॥ రాధగా రాచకొండ దళంలో పనిచేసింది. దినదినం అభివృద్ధి చెందుతూ '98 ప్రారంభంలో ఆలేరు శాక్‌మెంబర్‌గా పంపించబడింది. పుట్టుకతోనే శారీరకంగా బలహీనంగా వున్నా పట్టుదలతో ఆ బలహీనతను అధిగమిస్తూండేది. పాదాలు విపరీతమైన నొప్పులు పెడుతూ నడకకు ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడ్డా దళం కదలికలకు ఇబ్బంది కలుగవద్దని పట్టుదలతో నడుస్తూ తన జీవితం ఏది ఏమైనా దళంలోనే శత్రువుతో జరిగిన పోరాటంలోనే అమరురాలు అవుతానని పట్టుదలకు మారుపేరుగా నిలిచింది. 'యాదగిరి గుట్ట' రెయిడ్‌లో కానీ, ముగ్దుంపల్లి ఎన్‌కౌంటర్‌లోగానీ, మోటకొండూర్ ఎన్‌కౌంటర్‌లోగానీ, చివరికి తాళ్ళవెల్లేల ఎన్‌కౌంటర్లోగానీ, ఎంతో ధైర్యంతో నిలబడి తోటి కామ్రేడ్స్‌కు ధైర్యం చెప్పుతూ ముందు నిలబడ్డది. అట్లే ముగ్దుంపల్లి ఎన్‌కౌంటర్లో గాయపడ్డ కామ్రేడ్సుకు వైద్యం చేయిస్తూ ధైర్యం చెబుతూ వారిని నిలబెట్టడంలో ముఖ్యపాత్రను నెరవేర్చింది. తీవ్ర నిర్బంధంలో ప్రజలు అరెస్టులకు గురై సంఘాలు దెబ్బతింటే వాటిని పునర్నిర్మాణం చేయడానికి ప్రజలకు ధైర్యం చెబుతూ వారి తలలో నాలుకలా మరచిపోలేని జ్ఞాపకంలా మిగిలిపోయింది.

**కా॥ రాసాల వీరయ్య (భాస్కర్) :** భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన వీరన్న, మధ్యతరగతి యాదవ కుటుంబంలో పుట్టాడు. 28 సం॥రాలు వున్న వీరన్న 8వ తరగతి వరకు చదువుకొని '91-92లో భువనగిరి సి.ఓ. అమరుడు కా॥ జయానంద్ పరిచయంతో విప్లవ రాజకీయాలకు చేరువయ్యాడు. పార్టీ నిర్వహించిన విలేజ్ క్యాంపెయిన్స్‌లలో చురుగ్గా పాల్గొన్నాడు. గ్రామంలో సంఘాన్ని స్థాపించి చుట్టుపక్క గ్రామాలలో విప్లవ ప్రచారాన్ని చేస్తూ భూస్వామ్య, పెత్తందార్లకు వ్యతిరేకంగా అనేక ప్రజా పంచాయితీలను పరిష్కరించి ప్రజలకు అండగ నిలిచాడు. '92లో కా॥ జయానంద్ అమరుడై పార్టీ సంబంధాలు తెగిపోయినప్పటికి దాదాపు నాలుగు సం॥రాలు గ్రామంలో సంఘం దెబ్బతినకుండా వారికి ధైర్యం చెప్పుతూ విప్లవ రాజకీయాల వెనుక నిలబెట్టడం జరిగింది.

ఈ క్రమంలో తిరిగి పార్టీ సంబంధాల కోసం తీవ్రంగా ప్రయత్నించి '95లో మళ్లీ పార్టీ సంబంధంలోకి వచ్చాడు. అనతి కాలంలోనే పూర్తికాలం కార్యకర్తగా రావడానికి సిద్ధమై కుటుంబ బంధనాలను తెంపుకొని భార్య ఇద్దరి పిల్లల్ని విడిచి కా॥ భాస్కర్‌గా ప్రజలకు పరిచయమైయాడు. 2 సం॥రాలు దళసభ్యుడిగ పనిచేసి పిల్లలపై వున్న మమకారంతో మళ్ళీ కొంతకాలం వెనక్కి పోయాడు. ఈ క్రమంలో పోలీసుల నుండి నిత్యం వేధింపులకు గురయ్యాడు. చివరికి ఈ కసాయి పోలీసుల చేత నిత్యం వేధింపులకు గురయ్యేకన్నా, తన జీవితం విప్లవానికి అంకితం అని ఒక దృఢ నిశ్చయానికి వచ్చిన వీరన్న 1998 మధ్యలో మళ్ళీ దళంలో చేరాడు. అప్పటి నుండి తను అమరుడయ్యేంత వరకు ఏరియా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కుడిభుజమై తనదైన శైలిలో సహకారాన్ని అందించాడు. అలాగే కృషి చేసాడు. యాదగిరి గుట్ట రెయిడ్‌లోగానీ, మోటకొండూర్ ఎన్‌కౌంటర్‌లలో గానీ ధైర్యంగా నిలబడి శత్రువుతో పోరాడి రిట్రీట్ కావడం జరిగింది. ఈ మధ్యకాలంలో అమన్‌బోలు ఎన్‌కౌంటర్లో కా॥ ఆనంద్ అమరుడైయాక దళంలో ఒక సీనియర్ పార్టీ మెంబర్‌గా ఏరియా ఉద్యమానికి ఎంతో తోడ్పాటుగా వుండాల్సిన సమయంలో కామ్రేడ్ వీరన్న అమరుడు కావడం తీరని నష్టమే. ఎన్ని కష్టాలు వచ్చినా అనేకసార్లు కుటుంబాన్ని చిత్రహింసలపాలు చేసినా, నమ్మిన ఆశయం కోసం సడలని విశ్వాసంతో ప్రాణాలర్పించిన మన వీరన్న మనకు ఆదర్శం.

**కా॥ దయ్యాల శ్రీధర్ (చోటే కిరణ్, దయాకర్) :** మన ఉద్యమంలో ఎందరో అమరులకు జన్మనిచ్చిన మండలంగా పేరున్న వలిగొండ మండలం కేర్సపల్లి గ్రామంలో నిరుపేద యాదవ కుటుంబంలో పుట్టాడు. 17 సం॥రాల శ్రీధర్ తనకు జ్ఞానం తెలిసే నాటికి ఏరియాల్లో జరుగుతున్న విప్లవ పోరాటాల ప్రభావంతో '96 నుండి ఆర్.యస్.యు. యూనిట్‌లో చురుకుగా పనిచేసాడు. పార్టీ నిర్వహించిన రాజకీయ తరగతులకు, వివిధ క్యాంపెయిన్స్‌లకు, కొరియరింగ్‌కు, యాక్షన్స్‌లలో చురుకుగా పాల్గొన్నాడు. చదువుకంటే ఎక్కువగా దళంలోనే తిరగాలనే ఆసక్తి ఎక్కువగా వుండి దళం వద్దకు వచ్చినప్పుడు తిరిగి ఇంటికి వెళ్ళడానికిససేమిరా ఒప్పుకునేటోడు కాదు. దళంలోనే వుంటానని తన నిర్ణయాన్ని నిర్మొహమాటంగా తెలియజేసేవాడు. నిత్య నిర్బంధంలో అనేకమంది కామ్రేడ్స్ తన కండ్లముందే అమరులవుతున్నప్పటికీ అతి చిన్న వయసులోనే ఎంతో ధైర్యంతో వర్గ పోరాటంలోనే నా పయనం అంటూ ముందుకొచ్చాడు. ఈ క్రమంలో '99 మార్చిలో వలిగొండ పోలీసులు అరెస్టుచేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేసి 3 కేసులు పెట్టి, కండీషన్ పెట్టారు. బెయిల్‌పై విడుదల కాగా పోలీసులు అనేకసార్లు పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకొని ఇన్‌ఫార్మర్‌గా మార్చుకోవాలని ప్రయత్నించారు. వాళ్ల భ్రమల్ని తిప్పికొట్టి పూర్తికాలం కార్యకర్తగా దళంలోకి రావడం జరిగింది. వచ్చిన కొద్ది నెలల కాలంలోనే అమరుడు కావడం జరిగింది. కా॥ శ్రీధర్ విప్లవ జీవితం విద్యార్థి లోకానికే ఆదర్శం.

**కా॥ బోయిని కొమురయ్య (రామన్న) :** చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామానికి చెందిన కొమురన్న మధ్య తరగతి యాదవ కుటుంబంలో పుట్టాడు. వయస్సు 35 సం॥లు. భార్య, నలుగురు పిల్లలు. గ్రామంలోని రైతుకూలీ సంఘంలో చేరి, గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నాడు. చుట్టుపక్కల గ్రామాల్లో ఇన్‌ఫార్మర్స్, ప్రజా వ్యతిరేకులకు దేహశుద్ధి చేయటంలో ముందు నిలిచాడు. గ్రామ సంఘ నాయకులు ఇనాక్టివ్ అయి, కొందరు ఇన్‌ఫార్మర్స్‌గా మారి పోలీసులకు సమాచారం ఇస్తున్నా, తన కోసం

పోలీసులు నిరంతరం తిరుగుతూ కుటుంబ సభ్యులను వేధిస్తున్నా, దొరికితే చంపుతామని బెదిరిస్తున్నా, కుటుంబ సభ్యులందరూ ఎంత వత్తిడి తీసుకువచ్చినా పార్టీ చెప్పిన ప్రకారం చుట్టుపక్కల గ్రామాలలో వుంటూ సంఘాన్ని కూడా గట్టిగా పనిచేయించాడు. ప్రజల కోసం విప్లవంలో పనిచేసి ప్రాణాలివ్వడం హిమాలయాలకంటే గొప్పదని భావించిన కొమురన్న కుటుంబ బంధనాలు తెంచుకొని ఈ సం॥రం జనవరిలో పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు. పార్టీ అవసరాల రీత్యా ఆలేరు దళానికి పంపబడ్డాడు. వచ్చిన అతికొద్ది కాలంలోనే తాళ్ళవెల్లెలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో వీరోచితంగా పోరాడుతూ నేలకొరిగాడు.

**కా॥ బాజ అంజమ్మ (నాగక్క) :** కామ్రేడ్ బాజ అంజమ్మ (18 సం॥) రాచకొండ రణరంగానికి సాయుధ వీరుల అందిస్తున్న సర్వేల్ గ్రామంలో ఒక పేద దళిత కుటుంబంలో పుట్టింది. ఇంటికి పెద్దకూతురుగా వుంటూ అన్నిరకాల పనులకు పోతూ చిన్నప్పటి నుండి కుటుంబానికి చేదోడువాదోడుగా వుండేది. గ్రామంలో రైతుకూలీ సంఘ నాయకత్వంలో గ్రామ భూస్వామి వెనుముల పుల్లారెడ్డి భూమిని ప్రజలు ఆక్రమించుకున్నప్పుడు ఆ పోరాటంలో చురుకుగా పాల్గొన్నది. గ్రామంపై పోలీసులు దాడి చేసినపుడు పంటను కోసుకోవడానికి ప్రజలు వెనుకాడినా ముందునిలిచి మహిళలను కదిలించటంలో ఇతర మహిళలతో పాటు ముందు నిలిచింది.

కా॥ ఈసం లింగస్వామిని పోలీసులు గ్రామంలోనే ప్రజల ముందు కాల్చి చంపినపుడు పోలీసులను ఎదిరించడంలో, గ్రామంలోని ఇతర మహిళా సంఘ సభ్యులతోపాటు ముందు నిలిచింది. తన కండ్లముందే ఈ నరహంతక పోలీసులు కా॥ లింగస్వామిని పొట్టనబెట్టుకున్న దృశ్యాన్ని చూసిన అంజమ్మ మరింత కసిని పెంచుకుంది. తనెరిగిన ఎల్లెంకి మారన్న, పందుల శ్రీను, లింగస్వాములు ఏ ఆశయసిద్ధి కోసం ప్రాణాలర్పించారో ఆ ఆశయ సాధన కోసం సాయుధ పోరాట మార్గం ఎంచుకుంది. ఈ 1999 సం॥రం జనవరిలో పూర్తికాలం కార్యకర్తగ తీసుకున్నాక ఆలేరు దళానికి కేటాయించడం జరిగింది.

అవసరాల రీత్యా క్యాంప్‌కు ప్రొటెక్షన్‌కు పోయిన సందర్భంలో పనిచేయడంలో వెనుకాడకుండా కష్టపడి పనిచేసేది. చిన్న వయస్సులోనే స్త్రీకి నిజమైన స్వేచ్ఛ వర్గపోరాటం ద్వారానే లభిస్తుందని గ్రహించి ఆ వర్గ పోరాటం ముందుకు తీసుకుపోతున్న క్రమంలో తనవంతు రక్తాన్ని చిందించిన అంజమ్మ జీవితం మరువరానిది.

**కా॥ గౌస్ (సలీం):** కా॥ గౌస్ మర్రిగూడ మండలం కోదాస్‌పల్లి శివారు గ్రామమైన శ్రమంతన్ గూడెం గ్రామానికి చెందిన మధ్యతరగతి 'ముస్లిం' కుటుంబంలో జన్మించాడు. తన గ్రామం పక్కన వున్న మంతన్ గౌరెల్లిలో జరుగుతున్న భూపోరాటంలో, కోదాస్‌పల్లిలోని భూస్వాములను దేహశుద్ధి చేయడంలోను, మంథని గౌరెల్లి భూస్వాములను దేహశుద్ధి చేయడంలోనూ, చురుకుగా పాల్గొన్నాడు. దళం ఇచ్చిన ప్రచార, ఆందోళనా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నాడు. రెండుసార్లు పోలీసులు అరెస్టుచేసి తీవ్రంగా చిత్రహింసలు పెట్టినప్పటికి సంఘ రహస్యాలను కాపాడటంలో దృఢంగా నిలిచాడు. ఇంత నిర్బంధానికి గురయ్యే బదులు దళంలోకి వస్తే బాగుంటుందని చెప్పినప్పుడు కోదాస్‌పల్లిలో భూపోరాటం చేసి అప్పుడు నిర్బంధం వస్తే వస్తానని మాట్లాడేవాడు. కుటుంబం నుండి ఒత్తిడి వచ్చినా సంఘ కార్యక్రమాలు అమలు పర్చడం మానుకోలేదు. ఇదే ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ సలీం తనవంతు రక్తాన్ని చిందించాడు.

**కొయ్యల గూడెం స్టేజివద్ద పట్టపగలే పట్టికొని, తుర్కగూడెం వద్ద పోలీసులు కాల్చిచంపిన కా॥ కొండ దయాకర్‌కు విప్లవ జోహార్లు!**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన కా॥ దయాకర్ పేద గౌడ కులంలో జన్మించాడు. చిన్నతనంలోనే విప్లవ కార్యకలాపాలకు ఆకర్షితుడై మన పరిచయంలోకి వచ్చాడు. ఆకలిగొన్న దళానికి భోజనం సమకూర్చడం, సెంట్రీలు చేసేవాడు. బాలల సంఘాన్ని స్థాపించడంలో ముందున్నాడు. 12 సం॥ల వయస్సున్నా ఎప్పటికి దళంలోకి రావాలని ఆలోచించేవాడు. ఈ గ్రామంలో భూ ఆక్రమణ పోరాటాన్ని చూసిన దయాకర్ రైతుకూలీ సంఘంలో చేరాడు. గతంలో వున్న సంఘం అవినీతిపరులుగా వాళ్ళను ఛీకొట్టి మళ్ళీ సంఘాన్ని పునర్నిర్మాణం చేసి సంఘ నాయకుడుగా ఎన్నుకోబడ్డాడు. అనతి కాలంలోనే ఏరియా బాడీలో ఉపాధ్యక్షుడిగా నియమించబడ్డాడు. కొద్ది కాలంలోనే పార్టీ మెంబర్‌గా ఎదిగాడు. గ్రామంలో మాజీలను, ఇన్‌ఫార్మర్లను దేహశుద్ధి చేయడంలో ముందు నిలిచాడు. ఎన్నో పేల్చివేత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న దయాకర్ కోసం నిత్యం పోలీసులు గాలింపు చేసేవారు. అయినా రహస్యంగా వుంటూ ప్రజలకు మరింత చేరువైనాడు. ఈ క్రమంలోనే అరెస్టు చేయబడ్డాడు. తీవ్ర చిత్రహింసలు పెట్టినా పార్టీ రహస్యాలను తనతోటి సంఘ సభ్యుల వివరాలను ఏ మాత్రం చెప్పలేదు. దానితో శత్రువు కా॥ దయాకర్‌ను టార్గెట్ చేసినాడు.

ఉద్యమం మీద కక్షగట్టి మన కామ్రేడ్స్ అర్జులింగారెడ్డి, అయిలన్నలు ఇంకా ఎంతో మంది మన సానుభూతిపరులు, సంఘనాయకులను తీవ్ర చిత్రహింసల పాలు చేసిన ప్రభుత్వపు పెంపుడు కుక్క అయిన ఏ.యస్.యస్. కానిస్టేబుల్ 'అబ్దుల్'ను హతమార్చితే, దీనికి పిచ్చిలేచిపోయిన పోలీసులు కా॥ దయాకర్‌ను కొయలగూడెం స్టేజివద్ద పట్టపగలు పట్టుకొనిపోయి మార్చి 3న కాల్చి చంపి పోచంపల్లి మండలం తుర్కగూడెం గుట్టల్లో శవాన్ని పడవేసి దళానికి పోలీసులకు ఎన్‌కౌంటర్ జరిగిందని కట్టుకథ అల్లారు.

కా॥ దయాకర్‌ను కాల్చేసిన వార్త విన్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా కదిలివచ్చి రక్తం మడుగులో పడివున్న విప్లవ వీర కిశోరాన్ని గుండెకద్దుకొని ఎర్రటి బ్యానర్‌ను కప్పి శవయాత్ర తీసారు. ఈ శవయాత్రలో దాదాపు 2000 వేల మంది పాల్గొనడం జరిగింది.

**అవ్వనబోలు వద్ద పోలీసులచే అతి కిరాతకంగా హత్య చేయబడ్డ కా॥ ఆనంద్, శ్రీనులకు విప్లవ జోహార్లు!**

అమెరికన్ సామ్రాజ్యవాది, కిల్లర్ క్లింటన్ రాకను నిరసిస్తూ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆలేరు దళసభ్యుడు కా॥ ఆనంద్, హర్‌దాస్‌పల్లి సంఘనాయకుడు కా॥ పుర్మ శ్రీనులు కరపత్రాలను పంపిణీ చేయడానికి నిరాయుధంగా ఏరియాలో తిరుగుతున్న క్రమంలో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో మార్చి 21న వీరిద్దరిని అరెస్టుచేసి, కాళ్ళు చేతులు విరగ్గొట్టి, చంపి, ఆలేరు మండలం

అమ్మనబోలు గ్రామ శివారులోని వాగులో శవాలను పడవేసి డి.యస్.పి. రవీందర్‌రెడ్డి ఎప్పటిలాగనే ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లాడు.

**కా॥ వైగలిపాక అంజయ్య (ఆనంద్) :** వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో 23 సం॥ల క్రితం నిరుపేద దళిత కుటుంబంలో జన్మించాడు. చిన్ననాటి నుండే కష్టాలు, అవమానాలతో పెరిగిన కా॥ అంజన్న భువనగిరిలోని రెసిడెన్సియల్ స్కూల్‌లో చదువుకుంటూ 1992లో భువనగిరి టౌన్ సి.ఓ. కా॥ జయానంద్‌రెడ్డి పరిచయంలోకి వచ్చి విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై పార్టీ ఇచ్చే కార్యక్రమాన్ని సంతోషంగా అమలుచేస్తూ వేసవి క్యాంపెయిన్‌లలో తన తీయని గొంతుతో విప్లవ గేయాలు ప్రజల దగ్గరికి చేర్చాడు. ఈ క్రమంలో 1993లో అరెస్టయి 6 నెలలు జైళ్లో వుండి బైటికి వచ్చాడు. అప్పటికి కా॥ జయానంద్ అమరుడు కావటంతో పార్టీ సంబంధాలు తెగిపోయాయి. తిరిగి 1995లో పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. ఈ కాలంలోనే పూర్తికాలం కార్యకర్తగ రావడానికి తన నిర్ణయాన్ని పార్టీ ముందుంచాడు. తన నిర్ణయాన్ని పరిశీలించిన పార్టీ కొద్దికాలం గ్రామ సంఘంలో పనిచేయాలని తెలుపగా పార్టీ నిర్ణయాన్ని ప్రేమగా స్వీకరించిన అంజన్న ఏరియాలో ప్రతిఘటనా కార్యక్రమంలో భాగంగా ఎన్నో పేల్చివేత కార్యక్రమాలలో పాల్గొన్నాడు. అలాగే సాయుధ పోరాటానికి ఆయుధాల అవసరాన్ని గుర్తించిన పార్టీ వీరవెల్లి మైక్రోవేవ్ స్టేషన్‌లోని పోలీసు ఔటుపోస్టు రెక్కీ చేసుకురమ్మని పని అప్పజెప్పితే అనుమానం రాకుండా అణువణువునా రెక్కీ చేసుకొచ్చి, ఆ దాడిలో చురుకైన పాత్రను పోషించాడు.

1997లో పూర్తికాలం కార్యకర్తగా ఆయుధం ఎత్తిన అంజన్న, అప్పుడు ఏర్పాటు చేస్తున్న దక్షిణ తెలంగాణా స్పెషల్ దళం సభ్యుడైనాడు. రిక్రూటై దళసభ్యునిగా నల్లమల అడవికి పోతున్నపుడు బక్కచింతపెంట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్లో తీవ్ర గాయాలకు గురయ్యాడు. అయినా కూడా ధైర్యంగా నిలబడి, కుటుంబంపై పోలీసులు ఎన్నిసార్లు దాడి చేసినా, పేదరికంతో ఇబ్బంది పడుతున్నా దాన్ని మొత్తం సమాజంలో భాగంగా చూసిన అంజన్న ఆరోగ్యం మంచిగవగానే మళ్ళీ దళంలోకొచ్చాడు. 1999 ఏప్రిల్ వరకు పనిచేశాడు. అనారోగ్య కారణంగా యస్.జి.యస్.లో పనిచేయడం కష్టంగా వుండడంతో మళ్ళీ ఆలేరు దళ సభ్యునిగా పంపించడం జరిగింది. అప్పటినుండి తను అమరుడైనంత వరకు సీనియర్ పార్టీ సభ్యునిగా పార్టీ ఇచ్చిన పలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేవాడు. నవ్వుతూ, నవ్విస్తూ, ఆట, పాటలతో అలసివున్న కామ్రేడ్స్‌ను ఉత్సాహపరుస్తూ వుండేవాడు. చదువురాని కామ్రేడ్స్‌కు చదువు చెప్పడానికి టీచర్ బాధ్యత స్వీకరించిన అంజన్న ఆ కామ్రేడ్స్ ఆదరాభిమానాలు చూరగొన్నాడు. ఏరియా ప్రజల ఆధరాభిమానాలు చూరగొన్న అంజన్న మరణం ఏరియా ఉద్యమానికి తీరనిలోటు. నమ్మిన ఆశయం కోసం ఎత్తిన బందూకు దించని అంజన్న జీవితం మనకు ఆదర్శప్రాయం.

**కా॥ పుర్మ శ్రీను (సర్వేష్) :** ఆత్మకూర్ (యస్) మండలం అర్థాసుపల్లి గ్రామానికి చెందిన విప్లవ రైతుకూలీ సంఘ నాయకుడైన కా॥ శ్రీను, వయస్సు 23 సం॥లు. పేద కుటుంబానికి చెందిన శ్రీను చిన్ననాటి నుండి దళం సంబంధాలలోనే వుంటూ ‘95లో వి.ఆర్.సి.యస్.లోకి వచ్చాడు. ‘95 వెసులుబాటు కాలంలో గ్రామంలో తిరిగి భూఆక్రమణ పోరాటంలో పాల్గొన్నాడు. ఈ క్రమంలో జి.ఆర్.డి. సభ్యునిగా వివిధ యాక్షన్స్‌లో ధైర్యంగా పాల్గొన్నాడు. క్రమశిక్షణకు మారుపేరుగా పార్టీ పద్ధతులకు కట్టుబడి వుంటూ నిర్బంధంలో సంఘం దెబ్బతిని వున్నా, కొంతమంది లొంగిపోయినా తను మాత్రం రహస్యంగానే తిరుగుతూ తిరిగి సంఘాన్ని పునఃనిర్మాణం చేసి సంఘ నాయకుడిగా ఎన్నికైనాడు. ఈ క్రమంలో గ్రామంలో వి.యం.యస్., ఆర్.బి.యస్. భూపోరాట కమిటీ, న్యాయకమిటీ లాంటి ఉన్నత నిర్మాణాలను ఏర్పాటు చేయడానికి తీవ్రంగా కృషి చేశాడు. ఈ క్రమంలోనే శత్రు నిర్బంధం తీవ్రమై ఇంటిమీద పోలీసులు అనేకమార్లు దాడిచేసి కుటుంబాన్ని చిత్రహింసల పాలుచేసినా మొక్కవోని ధైర్యంతో ప్రజలపక్షాన నిలిచిన శ్రీను పూర్తికాలం కార్యకర్తగా విప్లవంలో పనిచేయడానికి సిద్ధమైనాడు. ఈ క్రమంలోనే అమ్మనబోలు ఎన్‌కౌంటర్‌లో అమరుడైనాడు. ఇతని అమరత్వం మరువరానిది. ❑

---

(26వ పేజీ తరువాయి)

వున్నాయి. కేవలం జీతంరాళ్ళ కోసం పాలకవర్గాల తరపున ప్రజలపై దాడి చేయటంలోనా? లేక మీ బందుమిత్రులు, చుట్టూ వున్న అటువంటి వాళ్ళ ప్రయోజనంలోనా? చంద్రబాబు-దొరల ప్రయోజనాలు-మీవి, మీ బంధుమిత్రుల ప్రయోజనాలు, ఒకటి కాదు. మీరు వేస్తున్న ప్రతి లాఠీ దెబ్బ, మీరు పేలుస్తున్న ప్రతి తూటా మీ బంధుమిత్రుల, మీ వర్గ ప్రజల ప్రయోజనాలపై వేస్తున్న దెబ్బలే. అందువలన పాలకవర్గాల కోసం, చంద్రబాబు, దొరల కోసం మీరు ప్రాణాలు కోల్పోవాల్సిన అవసరం లేదు. మీరు ‘బలిదానాలు’ చేయవలసిన అవసరం అంతకంటే లేదు. మీ వర్గ ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచించటమే మీరు చేయాల్సింది.

పేద పోలీసుల్లారా! మేమైతే మీ వర్గ మూలాలను గుర్తించే మీ గురించి స్పష్టమైన అవగాహనతో వున్నాం. ప్రజల శత్రువుకు చెందిన బలగాలుగా వున్నా, మీపై జరుపుతున్న ప్రతిఘటన దాడులను మేము ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నాం. మేము దాడి చేసినపుడు లొంగి వచ్చిన పోలీసులను చంపరాదనీ, ప్రజలపై, ఉద్యమంపై దాడులకు కారణమవుతున్న క్రూరమైన పోలీసులు అయితే తప్ప, నిరాయుధులై వున్న పోలీసులను చంపరాదనీ తీర్మానం చేసుకుని అమలు చేస్తున్నాం. ఒకటి అరా జరిగిన వాటిని అది సరికాదని సమీక్షించుకున్నాం కూడా. కాబట్టి మీ పట్ల మా వైఖరి స్పష్టంగానే వుంది. మిమ్మల్ని కూడా ఆలోచించమని కోరుతున్నాం. మీరొచ్చిన వర్గంపట్ల మీ బాధ్యతలు గుర్తించమని, మీ చాలీ చాలని జీతాల మొదలు, అనుభవిస్తున్న అనేక బాధలు కూడా, మీ వర్గ ప్రజల ప్రయోజనాల కొరకు జరుగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవ విజయంతోనే పరిష్కారమవుతాయి అన్న విషయాన్ని కూడా గుర్తించవలసిందిగా కోరుతున్నాం. విప్లవోద్యమం పట్ల సదవగాహన పెంచుకుని మీరు వీలైన అన్ని పద్ధతుల్లో ఉద్యమానికి సహాయ సహకారాలు అందించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

విప్లవాభివందనాలతో
సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్]
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ.

# చంద్రగిరి కొండల్లో నేలకొరిగిన అమరవీరులకు అరుణారుణ జోహార్లు!!

భారత విప్లవ చరిత్రలో ఏప్రిల్ 27 మరొక విషాదకరదినంగా మిగిలి పోతుంది. ఆరోజు వరంగల్ జిల్లాలోని కొకొండ గ్రామ సమీపంలోని చంద్రగిరి కొండల్లో సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] కు చెందిన 12 మంది కామ్రేడ్స్ క్రూరంగా హత్య చేయబడ్డారు. మృతుల్లో ఐదుగురు మహిళా కామ్రేడ్స్ వున్నారు.

అప్పటి పశ్చిమబెంగాల్ హోంమంత్రి జ్యోతిబసు నాయకత్వంలో ఫాసిస్టు కిరాతకులు పశ్చిమబెంగాల్ ఇతర ప్రాంతాలు, కలకత్తా వీధుల్లో డజన్లకొద్దీ యువకుల్ని పట్టుకొని కాల్చిచంపిన 1970ల ప్రారంభపు భయంకరమైన నెత్తుటి ఘట్టాల స్మృతుల్ని ఈ భీతావహ దృశ్యం తిరిగి జ్ఞప్తికి తెస్తున్నది. ఈరోజు ఇండియా, నేపాల్, టర్కీ, పెరూ, ఫిలిప్పైన్స్ తదితర అనేక దేశాల్లోని విప్లవోద్యమాలపై ప్రపంచబ్యాంకు దాని సామ్రాజ్యవాద బాస్‌లు తమ విషపు కోరల్ని చాచారు. భారతదేశంలో వారి నమ్మినబంట్లు కేంద్రంలో బి.జె.పి. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు తమ సామ్రాజ్యవాద, నియంతృత్వ ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాల అమలుకు పట్టపగ్గాల్లేని అత్యంత దుర్మార్గపు అణచివేతను విశ్వాసపాత్రంగా కొనసాగిస్తున్నారు. కడుదూరానున్న వాషింగ్టన్ మరియు ఢిల్లీ, హైద్రాబాద్‌లోని పాలకుల కుట్ర ఫలితమే చంద్రగిరి కొండల్లో 12 మంది కామ్రేడ్స్ హత్య.

మొత్తం సంఘటన సినిమా కథలా నడిచింది. సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్]కు చెందిన మూడు దళాలు సమావేశం నిర్వహిస్తున్న చంద్రగిరి కొండలకు ముందుగా అందిన సమాచారం ఆధారంగా పోలీసులు గాలింపు చర్యలకు వెళ్ళినట్లు, తరువాత 7 గంటలపైగా పరస్పరం జరిగిన ఎదురుకాల్పులలో 12మంది గెరిల్లాలు చనిపోగా, ఒక పోలీసు కానిస్టేబుల్‌కు మాత్రం చిన్న చిన్న గాయాలు అయినట్లు కథ నడిపారు. ఉయం 9.30 నుండి సాయంత్రం 8.30 వరకు పరస్పరం ఎదురుకాల్పులు జరిగినట్లు కొన్ని పత్రికలు చెప్పాయి. రాత్రి కొండల నుంచి క్రిందికి మృతదేహాలు తీసుకువచ్చారు. వీరి బంధువులకు అప్పగించకుండానే పోలీసులే కొన్ని మృతదేహాలను దహనం చేసేశారు. ఇంకా దూరంగా మూడు మృతదేహాలు గుర్తించలేనంతగా కాలి నల్లగా మాడి పోయాయి. గెరిల్లాలను మంటలు చుట్టుముట్టాయని తప్పించుకునే మార్గం దొరకటం కష్టమైన వారిని మంటలు మింగివేశాయని పోలీసులు ప్రకటించేశారు. ఆ మంటలు సైతం గ్రనేడ్ ప్రేలుడు ఫలితంగా ఏర్పడినవని వారు నమ్మబలికారు.

ప్రత్యేకించి పోలీసు కథనం పలు అనుమానాలు రేకెత్తిస్తోంది. పరస్పరం కాల్పులు జరిగినట్లు చెప్పబడుతున్న తరువాత, శత్రువు వైపు ఎలాంటి నష్టాలు లేకుండా డజనుమంది కామ్రేడ్స్ ఎలా చనిపోయారు? రాత్రి వరకు సంఘటనా స్థలానికి విలేఖరులను అనుమతించకుండా ఎందుకు ఆపారు? చనిపోయిన వారి బంధువులకు అప్పగించకుండా, సరైన పోస్టుమార్టం లేకుండా అంత త్వరగా పోలీసులే మృతదేహాలను ఎందుకు దహనం చేశారు? గుర్తు పట్టలేనంతగా కొంతమంది గెరిల్లాల ముఖాలు ఎందుకు నల్లగా మాడిపోయాయి? ఈ కథనం మొత్తం అంతు చిక్కని మర్మంలాగా కన్పిస్తున్నది.

ఈ సంఘటనలో తన సహచరి కా॥ భారతి (ఎన్‌కౌంటర్‌లో ఆమె కూడా చనిపోయినట్లు పోలీసుల మొదటి రిపోర్టులో చెప్పబడింది) తో పాటు తప్పించుకున్న సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] జిల్లా కమిటీ కార్యదర్శి, స్పెషల్‌జోన్ కమిటీ సభ్యుడు కా॥ రామకృష్ణ వాస్తవాలను బయటపెడుతూ భిన్నమైన కథను చెప్పాడు. ఇన్‌ఫార్మర్ ద్వారా గెరిల్లాలున్న ఖచ్చితమైన ప్రాంతాన్ని తెలుసుకుని పోలీసులు వచ్చారు. గెరిల్లాలు భోజనం చేస్తున్నప్పుడు పెద్ద ఎత్తున బలగాలతో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి కాల్పులు ప్రారంభించారు. ఆటోమేటిక్ ఆయుధాలతో విచక్షణా రహితంగా సాయంత్రం వరకు కాల్పులు కొనసాగించారు. ఆ స్థలానికి నిప్పు అంటించగా, వారికి తప్పించుకునే మార్గం లేకుండా పోయింది. గెరిల్లాలు కొందరిని పోలీసులు పట్టుకొని, చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు. అనాగరికమైన ఈ హత్యల స్వభావాన్ని కప్పిపెట్టడానికి పోలీసులే వారి శరీరాల్ని కాల్చేశారు.

డజనుమంది కామ్రేడ్స్ చంపబడిన చంద్రగిరి కొండల సంఘటన, ఇటీవలి కాలంలో ఉత్తర తెలంగాణాలో జరిగిన మొదటి పెద్ద సంఘటన. 1992 ప్రారంభంలో 13 మంది కామ్రేడ్స్ ఒక వ్యాన్‌లో ప్రయాణిస్తుండగా పోలీసులు అరెస్టుచేసి ఖమ్మంజిల్లా పగిడేరులో అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఇది కాంగ్రెస్ (ఐ) జనార్ధన్‌రెడ్డి హయాంలో చేయబడిన క్రూరమైన చర్య. ఇప్పుడిది టి.డి.పి. చంద్రబాబు ఫాసిస్టు విషపుకోరలు చాచి చేసిన చర్యే. 1998 ఆగస్టులో ఉత్తరాంధ్రలో కోపర్‌డెంగ్ వద్ద గెరిల్లా క్యాంపుపై పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో దాడిచేసి 13 మంది కామ్రేడ్స్‌ని చంపిన ఘటన, చంద్రగిరి కొండల హత్యాకాండను పోలినదే.

ఈ సంఘటనలో చనిపోయిన 12 మంది కామ్రేడ్స్‌లో ఒక జిల్లా కమిటీ సభ్యుడు, ఒక టౌన్ కమిటీ సభ్యుడు, ఒక యల్.జి.యస్. కమాండర్, 8 మంది దళ సభ్యులు వున్నారు.

ఈ కామ్రేడ్స్ అందరికీ 'క్రాంతి' విప్లవ జోహార్లర్పిస్తోంది. ❑

**మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాటదినం జరపండి !**

**పి.జి.ఎ.లో పెద్ద ఎత్తున మహిళల్ని భాగస్వాముల్ని చేయండి !!**

# పార్టీ కమిటీలలో

మనది రెండు కోట్ల 80 లక్షల మంది సభ్యులున్న పెద్ద పార్టీ. (ఇది 1971 నాటి చైనా కమ్యూనిస్టు పార్టీ పరిస్థితి-సం॥) సోషలిస్ట్ విప్లవానికి, సోషలిస్ట్ నిర్మాణానికి సంబంధించిన మహత్తర కర్తవ్యాన్ని కొనసాగించేందుకు మన దేశంలోని సకల జాతులకు చెందిన కోట్లాది ప్రజలకు మన పార్టీ నాయకత్వాన్నందిస్తోంది. మన దేశం లాంటి అతి పెద్ద దేశంలో పార్టీ సభ్యత్వం చాలా ఎక్కువగానే వుంది కానీ అనేక సమస్యలు కూడా వున్నాయి. ప్రతి ఒక్కరూ తమ తమ అభిప్రాయాలను స్పష్టంగా చెబుతూ, వ్యక్తీకరిస్తూ, తమ జ్ఞానాన్ని, చొరవను పూర్తి స్థాయిలో ప్రదర్శిస్తూ, అదే సమయంలో ప్రజాస్వామ్య ప్రాతిపదికపై సరైన కేంద్రీకృత విధానాన్ని అవలంభిస్తూ, ఆలోచన, ఆచరణలలో ఐక్యతను సాధించడానికి దృఢమైన క్రమశిక్షణను విధించుకుంటూ, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని ఆచరించటం ద్వారా మాత్రమే మనం శ్రామికవర్గ విప్లవ పంథాను సరిగా అమలుపర్చి ఒక విజయం తర్వాత మరో విజయాన్ని చేజిక్కించుకోగలం.

పార్టీలో రెండు పంథాల మధ్య అంతర్గత పోరాటంలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని ఎత్తిపట్టడమా లేక వ్యతిరేకించటమా అన్నది ఒక ముఖ్య సమస్యగా చారిత్రక అనుభవాలు మనకు తెలుపుతున్నాయి. మన పార్టీ చరిత్రలో రెండు పంథాల మధ్య జరిగిన పది ప్రధాన పోరాటాల నుండి మనం చూసినట్లుగా, అవకాశవాదపంథాకు సంబంధించిన ముఖ్యులంతా (చెన్ టుషి, వాంగ్‌మింగ్, పెంగ్ టె-హుయి, కావోకాంగ్, లిషావ్‌చిల నుండి లిన్‌పియావో వరకు) ఉన్మాదపూరితంగా పార్టీ కేంద్రీకృత ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినవారే.

### ప్రజాస్వామ్యానికి పూర్తి ప్రాధాన్యమివ్వండి !

ఛైర్మన్ మావో ఇలా చెప్పాడు. **''ప్రస్తుత మహా పోరాటంలో చైనా కమ్యూనిస్టు పార్టీ తన యావత్ నాయకత్వ అంగాలను, యావత్ సభ్యులను, కేడర్లనూ తమ చొరవను పూర్తిస్థాయిలో ప్రదర్శించాలని డిమాండు చేస్తోంది. అది మాత్రమే విజయాన్ని ఖాయపరుస్తుంది. సృజనాత్మకంగా పనిచేయుటంలో, నాయకత్వ విభాగాల, కేడర్ల, పార్టీ శ్రేణుల సామర్థ్యత విషయంలో, బాధ్యతలు చేపట్టడానికి సంసిద్ధపడటంలో, పనిలో వారు చూపించే అపారమైన పరిపూర్ణతలో; ప్రశ్నించటంలో, అభిప్రాయాలు వెలిబుచ్చటంలో, లోపాలను విమర్శించటంలో వారికున్న ధైర్య సాహసాల-సమర్థతల విషయంలో; నాయకత్వ అంగాలపై, నాయకత్వ కేడర్లపై సాగించే స్నేహపూర్వకమైన తనిఖీలో ఈ చొరవ అనేది నిర్దిష్టంగా ప్రదర్శించబడాలి. ఇలా కాకుంటే మాత్రం 'చొరవ' అనేది వృధా ప్రయాసే అవుతుంది. అయితే ఇలాంటి చొరవను చేపట్టడమనేది పార్టీ జీవితంలో ప్రజాస్వామ్యాన్ని ఏ మేరకు విస్తరింపజేసామన్న దానిపై ఆధారపడి వుంటుంది. పార్టీ జీవితంలో తగినంతగా ప్రజాస్వామ్యం లేకపోతే ఈ చొరవను ఎవరూ ప్రదర్శించలేరు''.** *(''జాతీయ యుద్ధంలో చైనా కమ్యూనిస్టు పార్టీ పాత్ర'' నుండి)* మొత్తం పార్టీ చొరవ ప్రదర్శించాలంటే పార్టీ జీవితంలో ప్రజాస్వామ్యం ఒక ముఖ్య షరతుగా వుండాలని ఛైర్మన్ మావో బోధనలు విస్పష్టంగా సూచిస్తున్నాయి. ఛైర్మన్ మావో బోధించిన కార్మికవర్గ విప్లవ పంథాను అమలు చేయడంలో మన పార్టీ సభ్యులూ, కేడర్లు అసాధారణ రీతిలో ఉత్సాహం, చొరవ కల్గి వున్నారు. పార్టీ పంథాను ముందుకు తీసుకుపోవడమెలా అన్న అంశంపై స్థిరమైన చర్చలు జరిపిన పార్టీ కమిటీలలో ప్రజాస్వామ్యాన్ని పరిపూర్ణంగా అమలు చేయటం ద్వారా, ఆయా కమిటీల పరిధిలోని సభ్యులంతా తమ అభిప్రాయాలు వెలిబుచ్చేందుకు తగిన అనుకూల పరిస్థితులు సృష్టింపబడతాయి. ఇది సభ్యులందరిలో సొంత బాధ్యతకి సంబంధించిన స్పృహను పెంచి, పార్టీ పంథాకు అంటిపెట్టుకునేలా చేసి, వారి సొంత చొరవకు, సృజనాత్మకతకు సంపూర్ణంగా వీలు కల్పిస్తుంది, ఆచరణ ద్వారా వారిని ఒక ఉదాహరణగా నిలుపుతుంది.

పార్టీ కమిటీలు ప్రజాస్వామ్యాన్ని సంపూర్ణంగా వృద్ధిచేసి, చర్చకొచ్చిన సమస్యలపై **అందరూ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచేలా చేసినపుడు ఏ ఒక్కరినోకాక ప్రజలందరినీ మాట్లాడేలా చేసినపుడు** వారు ఏకపక్ష స్వభావాన్ని అధిగమించి లేక తగ్గించుకోగలిగి, పనిలో మెరుగుదల సాధించి, మరింత సవ్యంగా సమస్యలను పరిష్కరించి, నిర్ణయాలను తీసుకోగలుగుతారు. ఆ విధంగా జరుగుతున్న తప్పులను అడ్డుకోగలుగుతారు లేక తగ్గించగలుగుతారు. మావో ఇలా చెప్పాడు **''నాయకత్వాన్ని నిర్వహించే కర్తవ్యాన్ని పరిపూర్తి చేసేందుకుగాను పార్టీ కమిటీ తన దళసభ్యులపై తప్పక ఆధారపడాలి. వారు తమవంతు విధులను పోషించేలా సిద్ధపర్చాలి''** *(పార్టీ కమిటీల పని పద్ధతులు)* **''ప్రతి ఒక్కరినీ మాట్లాడనివ్వటం''** ద్వారా పార్టీ కమిటీకి చెందిన దళసభ్యులపై ఆధారపడి, (సభ్యులందరూ అని అర్థం) సమస్యలను చర్చిస్తున్నపుడు వారు తమ అభిప్రాయాలను సంపూర్ణంగా వ్యక్తపర్చగలిగేలా ప్రోత్సహించి వాటిని సరిపోల్చి, విశ్లేషించాలి. దీనివల్ల పార్టీ కమిటీ తన జ్ఞాన సామర్థ్యాన్ని పెంపొందించుకుని, వర్గ పోరాట పరిస్థితిని సరిగా అంచనా వేసుకుని, దాని ధోరణిని స్పష్టంగా గమనించి తప్పు నుండి ఒప్పులను సవ్యంగా వేరు చేయగలుగుతుంది.

సమస్యలపై చర్చ జరుగుతున్నపుడు వ్యక్తమయ్యే పలు అభిప్రాయాలకు పార్టీ కమిటీలు భయపడకూడదు. ఎందుకంటే ఇది మంచిదే తప్ప చెడ్డ విషయం కాదు. నిజానికి చెడ్డ విషయమేమిటంటే అందరూ చడీ చప్పుడూ లేకుండా వుండటమే. **''వస్తువులలో వైరుధ్య సూత్రం, అంటే విరుద్ధాంశాల ఐక్యతా సూత్రమే గతితార్కిక భౌతికవాదపు మౌలిక సూత్రం''** (వైరుధ్యాలు) వస్తువులన్నీ పరస్పరం వైరుధ్య పూరితంగా వుంటాయి. అవి పోరాటం ద్వారానే వృద్ధి చెందుతాయి. ప్రతి ఒక్కరికీ మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినపుడే వారు చెప్పింది తప్పా, ఒప్పా లేక శుద్ధ తప్పా అన్నది తేలిపోతుంది. పైపైన పరిశీలనలతో తీసుకునే తొందరపాటు నిర్ణయం కంటే లోతైన, పరిపూర్ణమైన చర్చలు జరిగినపుడే సరైనది ప్రోత్సహించ బడుతుంది. ఏకపక్ష స్వభావం కల్గినది, సరైనది కానిది సరిచేయ బడుతుంది. తప్పు నిర్ణయం సరిదిద్దబడుతుంది. ప్రతి ఒక్కరూ అభిప్రాయాలను వినిపించటంతో కూడిన చర్చల క్రమం అనేది పార్టీ కమిటీకి చెందిన 'దళ సభ్యుల'లో భావ సమైక్యత సాధించే ఒక పద్ధతి. ఇది ప్రజాస్వామ్య ప్రాతిపదికన సరైన కేంద్రీకరణకు వీలు కల్పించే పద్ధతి కూడా. సభ్యుల విభిన్న అభిప్రాయాలను ఏకం చేసే క్రమంలో

# కేంద్రీకృత ప్రజాస్వామ్యం

'దళసభ్యుల' మధ్య భావసమైక్యత ఏర్పడుతుంది. ఈ క్రమం లేకుండా ఆలోచనల్లో నిజమైన ఏకీభావం రాదు.

మావో ఇలా సూచించాడు. **''ప్రజాస్వామ్య వాతావరణంలో మాత్రమే సమర్థులైన ప్రజలను అనేకమందిని ముందుకు తీసుకు రావచ్చు''.** *(జాతీయ యుద్ధంలో చైనా కమ్యూనిస్టు పార్టీ పాత్ర).* కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని మనఃపూర్వకంగా పార్టీ కమిటీలలో అన్వయించటమనేది, కమిటీల పరిధిలోని సభ్యులలో రెండుపంథాల మధ్య పోరాటానికి సంబంధించిన చైతన్యాన్ని పెంచడంలోనూ, శ్రామిక విప్లవ లక్ష్యం కోసం వారసులను పెంపొందించటంలో, గొప్ప ప్రాధాన్యత కల్గి వుంటుంది. పార్టీలో ప్రజాస్వామ్య వాతావరణంలో వర్గ పోరాటానికి, రెండు పంథాల మధ్య పోరాటానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై స్థిరమైన అధ్యయనం, చర్చ జరగటం వల్ల సభ్యులందరూ తమ బుర్రను ఉపయోగించగలుగుతారు. ఇది వారి బలమైన అంశాలను సంపూర్ణంగా వెలికితెచ్చి, 'ఇతరుల బలమైన అంశాల నుండి తాము నేర్చుకుంటూ, తమలోని లోపాలను అధిగమిస్తూ, అధ్యయన క్రమంలో, సమస్యల చర్చా క్రమంలో పరస్పరం పురోగమించడంలో దోహదకారిగా వుంటుంది.

## పార్టీ కేంద్రీకరణని బలోపేతం చెయ్యాలి !

**''కమ్యూనిస్టు పార్టీకి ప్రజాస్వామ్యం మాత్రమేగాక కేంద్రీకరణ అంతకంటే ఎక్కువగా అవసరం''** అని మావో చెప్పాడు. *(పార్టీ పని శైలిని మెరుగుపర్చండి).* మౌలికంగా చెప్పాలంటే ప్రజాస్వామ్యాన్ని వృద్ధిపర్చటం, పార్టీలో ప్రజాస్వామ్యాన్ని విస్తృతపర్చటం, ప్రజలు అందరినీ మాట్లాడించటం అనేవి మరింత మంచి కేంద్రీకరణను సాధించడానికి ఉద్దేశించినవే. అంటే కార్మికవర్గ విప్లవపంథాలో 'దళసభ్యుల' ఆలోచనను, ఆచరణను ఐక్యపర్చటం; పార్టీ రూపొందించిన కర్తవ్యాల పరిపూర్తి కోసం విప్లవ ప్రజారాసుల ఆలోచనను, ఆచరణను ఐక్యపర్చటం; పార్టీ రూపొందించిన కర్తవ్యాల పరిపూర్తి కోసం విప్లవ ప్రజారాసులకు నేతృత్వం వహించటం కోసం సభ్యులు ఐక్యంగా పనిచేసేలా చేయడానికి ఉద్దేశించినట్టివే. కేంద్రీకరణ, ఐక్యత లేని ప్రజాస్వామిక ఆచరణ లక్ష్యరహితమైనది. అందుచేత కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని ఆచరించాలంటే ప్రజాస్వామ్య ప్రాతిపదికపై పార్టీ కేంద్రీకరణను బలోపేతం చేయటం చాలా అవసరం. పార్టీ కమిటీకి చెందిన దళసభ్యులు అందరూ వ్యక్తి సంస్థకు, మైనారిటీ మెజారిటీకి, కింది కమిటీలు పై కమిటీలకు, మొత్తం పార్టీ కేంద్రకమిటీకి కట్టుబడి వుండాలి అనే యావత్ పార్టీ ఐక్య క్రమశిక్షణను తప్పనిసరిగా పాటించాలి. సమిష్టిగా తీసుకున్న నిర్ణయాల్ని వారు చైతన్యవంతంగా పరిరక్షించాలి. సమస్యలపై చర్చా సమయంలో పార్టీ కమిటీ సభ్యులు వారి అభిప్రాయాలను వెల్లడించాలి. సమిష్టి చర్చల తర్వాత తీసుకున్న తుది నిర్ణయాన్ని సభ్యులందరూ ముందుకు తీసుకుపోవాలి. నిర్ణయాలు అమలుచేసేటపుడు వారు చొరవను, సృజనాత్మకతను ప్రదర్శించి సొంత బాధ్యతను వహించాలి. కార్యదర్శులు, సభ్యులు వంటి వారందరూ పార్టీ కమిటీలు రూపొందించిన నిర్ణయాలను తమకుతాము తిరగదోడటం, తమ అభీష్టానుసారం ఆచరించటం చేయరాదు. మనది క్రమశిక్షణ కలిగిన పార్టీ. ప్రతి ఒక్కరూ ఇతరులు తమమాట వినాలని, సమిష్టి నిర్ణయాలను పాటించరాదని అనుకుంటే; కేవలం సొంత చొరవనే కల్గివుంటూ ఐక్య ఆచరణను తోసిపుచ్చాలని అనుకుంటే; కేవలం తనకప్పగించిన బాధ్యతమీదే పూర్తిగా దృష్టిపెట్టి, మొత్తం పార్టీ పనిని దృష్టిలో వుంచుకోకపోతే అలాంటివారు పర్వతప్రాంత మనస్తత్వంలో, ఒంటెత్తువాదంలో కూరుకుపోయి కేంద్రీకరణను, పార్టీ ఐక్యతను నిర్లక్ష్యం చేసినట్లే లెక్క. **''క్రమశిక్షణ అనేది పంథా అమలుకు హామీగా వుంటుంది''. ''ఈ క్రమశిక్షణా సూత్రాలను ఉల్లంఘించినవారు పార్టీ ఐక్యతనే విచ్ఛిన్నం చేస్తారు''**. ఛైర్మన్ మావో చేసిన ఈ బోధనలను దృఢంగా మనసులో వుంచుకుని పార్టీ క్రమశిక్షణా స్పృహను మనం మెరుగుపర్చుకోవాలి.

పార్టీ కమిటీలు కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని కొనసాగిస్తూ, సమిష్టి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, ప్రజాపంథాకి దృఢంగా అంటిపెట్టుకుంటూ వున్నంతవరకు, అవి కార్మికవర్గ అగ్రగామి దళంగా తమ పాత్రను పరిపూర్ణంగా పోషించగలవు. పార్టీ కమిటీలకూ, అదే స్థాయిగల ఇతర సంస్థలకు మధ్య సంబంధం విషయానికి వస్తే, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని ఆచరించి ఆలోచనా విధానం, నాయకత్వం, చర్యలలో, పథకాలలో ఐక్యతను సాధించటం ద్వారా మాత్రమే, పార్టీ కమిటీలు ఇతర రంగాలన్నింటికీ నాయకత్వాన్ని అందించే బాధ్యతను భుజానికెత్తుకుని తమ నాయకత్వ అధికారాన్ని సవ్యంగా అమలుపర్చగలవు. ఇకపోతే కేంద్రకమిటీ నాయకత్వానికి, ఇతర ఉన్నతస్థాయి పార్టీ కమిటీలకు కట్టుబడి వుండే అంశాన్ని చూద్దాం. కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని ఆచరించటం, ద్వారానే కేంద్రకమిటీ నిర్దేశించిన పంథా, సూత్రాలు, విధానాలను; ఇతర ఉన్నతస్థాయి పార్టీ కమిటీల ఆదేశాలు, నిర్ణయాలను పరిపూర్ణంగా అమలు చేయగలగడానికి హామీ వుంటుంది. పార్టీ కమిటీలు కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని కొనసాగించకపోతే అంటే 'దళ సభ్యులు' ఒకే విధంగా ఆలోచించకుండా, సమిష్టిగా పనిచేయకుండా తమ ఇష్ట ప్రకారం వ్యవహరించడానికి దారితీసేలా; ఒకరు, ఇద్దరు లేక కొద్దిమంది మాత్రమే అంతిమ నిర్ణయాన్ని నిర్దేశించేలా వుంటే పార్టీ కేంద్రీకృత నాయకత్వం సాధించేదేమీ వుండదు.

''దళ నాయకులు'' ప్రజాస్వామిక పనివిధానాన్ని కలిగి వుండి, ప్రతి సభ్యుడి/సభ్యురాలి చొరవను పెంపొందించగలిగినప్పుడే దేశంలోని నలుమూలల్లోని ప్రజలను ఐక్యపర్చగలరు. **''ప్రజలందరినీ మాట్లాడనివ్వండి''.** ఈ రకంగానే దళం మొత్తం పోరాటంలో, నిర్మాణంలో కోట్లాదిమంది ప్రజలకు నాయకత్వం వహించేందుకుగాను ఐక్యమవుతుంది.

## ప్రాపంచిక దృక్పథాన్ని మెరుగుపర్చుకుందాం !

రివిజనిస్టులను, బూర్జువా ప్రాపంచిక దృక్పథాన్ని విమర్శించాలంటూ పార్టీ పదో కాంగ్రెస్ పిలుపిచ్చింది. కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని సరిగా ఆచరించటంలో ఈ పిలుపుకు గొప్ప ప్రాధాన్యత వుంది. **ఒక పార్టీ కమిటీ కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని సరిగా**

**ఆచరిస్తుందా లేదా అన్నది ఎల్లప్పుడూ 'దళసభ్యుల' ప్రాపంచిక దృక్పథంతో సన్నిహితంగా ముడిపడి వుంటుంది. ఒక పార్టీ సభ్యుడు కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథాన్ని ఏర్పర్చుకుని ఎల్లప్పుడూ పార్టీ, విప్లవ ప్రయోజనాలకు మొదట స్థానమిచ్చినపుడు మాత్రమే అతడు/ఆమె పార్టీలోని ప్రజాస్వామిక వాతావరణంలో పంథాకు సంబంధించిన తప్పొప్పుల గురించిన ప్రధానాంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి సాహసించగలరు. పార్టీ ప్రయోజనాల మేరకు పని చేయగలరు. పనిలో లోపాలు, సమస్యలపై విమర్శించి, సూచనలు అందించగలరు. స్పష్టమైన వైఖరిని చేపట్టగలరు. ఈ విధంగా మాత్రమే వారు వ్యక్తికీ, సంస్థకు మధ్య; మైనారిటీకి మెజారిటీకి మధ్య, దిగువస్థాయికి, ఉన్నతస్థాయికి మధ్య సంబంధంతో సవ్యంగా వ్యవహరించగలరు. పార్టీ కమిటీ ఐక్యతను చైతన్యవంతంగా పరిరక్షించి దాని నిర్ణయాలను ముందుకు తీసుకుపోగలరు.** మరోవైపున బూర్జువా ప్రాపంచిక దృక్పథం కేంద్రీకృత ప్రజాస్వామ్యంతో పోటీపడలేదు. అటువంటి-బూర్జువా-ప్రాపంచిక దృక్పథం కలిగిన వారెవ్వరైనా పార్టీ జీవితంలో ప్రజాస్వామ్యంపట్ల సవ్యమైన వైఖరిని చేపట్టలేరు. పార్టీ క్రమశిక్షణను కూడా వారు పాటించలేరు. అంతకుమించి సొంత ప్రయోజనాల నుంచి, వ్యక్తిగత లాభాలు, నష్టాల నుంచి పుట్టుకొచ్చే సమస్యలతో వారు సవ్యంగా వ్యవహరించలేరు. వీరు తమను తాము సరిగా అంచనా వేసుకోలేరు. ఇతరులను ఏ మాత్రం గౌరవించకుండానే వారు మాత్రం తనను గౌరవించాలని కోరతారు. బాధ్యతలను స్వీకరించేందుకు వీరు భయపడతారు. ఇతరులతో వ్యవహరించటంలో వ్యత్యాసాలను ప్రదర్శిస్తారు. పెద్ద మనుషులుగా వుంటూ సురక్షిత స్థానంలో వుంటారు. 'సాధ్యమైనంత తక్కువగా మాట్లాడతారు'. ఈ లోపాలన్నింటితో పార్టీ కేంద్రీకృత ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకమై పోతుంది. ఆచరణలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని సాగిస్తూ దాన్ని పార్టీ కమిటీలన్నీ తమ 'దళసభ్యుల' ప్రాపంచిక దృక్పథాన్ని మెరుగుపర్చే క్రమంగా మార్చాలి. తను మనస్సులో ఏముందో దాన్ని ప్రతి వ్యక్తీ మననం చేసుకుని ఆకళింపు చేసుకునేలా, సమస్యలతో వ్యవహరించేటపుడు యం-యల్-యం. ఆలోచనా విధానం పద్ధతిని, దృక్పథాన్ని చైతన్యవంతంగా ఉపయోగించేలా పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని తిరిగి మల్చాలి.

**(పెకింగ్ రివ్యూ, సంఖ్య-47, నవంబర్ 23, 1973)**

**(43వ పేజీ తరువాయి)**

భారత దీర్ఘకాలిక ప్రజాయుద్ధం కోసం కేంద్రీకృత దృక్పథం-పర్స్పెక్టివ్-నేపథ్యంలో పి.జి.ఏ. నిర్వహించే విప్లవ అభివృద్ధికి గల అవకాశాలను కా॥ రఘు నొక్కి చెప్పాడు. వ్యూహాత్మక ప్రాంతాలపై కేంద్రీకరిస్తూ, భారతదేశమంతటా దీర్ఘకాలిక ప్రజాయుద్ధాన్ని నిర్వహించవలసిన ప్రాముఖ్యత గురించి తను మాట్లాడాడు. తమిళనాడులో ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేయటంలో కా॥ శ్యామ్, మహేష్‌ల ప్రముఖపాత్రను ఆ కామ్రేడ్ మరొకసారి గుర్తుచేశాడు.

ఈశాన్య రాష్ట్రాల్లో, కాశ్మీర్‌లో ప్రజలు నిర్వహిస్తున్న జాతి విముక్తి పోరాటాల గురించి కా॥ శ్రీకాంత్ మాట్లాడాడు. భారత రాజ్యంలో ఈశాన్య, జమ్మూకాశ్మీర్‌లను అత్యంత ఉద్రిక్త ప్రాంతాలుగా తయారు చేస్తూ, భారత సాయుధ బలగాలలో పెద్ద భాగాన్ని వీటిపై కేటాయించే విధంగా అక్కడ జరుగుతున్న పోరాటాన్ని వివరించాడు. అభివృద్ధి చెందిన మైదాన ప్రాంతాల్లో సైతం ప్రజాయుద్ధం నిర్వహించిన పంజాబ్ పోరాట భవిష్యత్ పరిస్థితుల్ని వివరించాడు. భారత రాజ్యంతో పోరాటంలో వున్న జాతి పోరాటాలతో సి.పి.ఐ. (ఎం-ఎల్) [పీపుల్స్‌వార్] ఐక్యతకు పిలుపునిస్తూ, వారి మిలటరీ అనుభవం నుండి పి.జి.ఏ. నేర్చుకోవాలని చెప్పాడు.

భోజన విరామం తరువాత స్పెషల్ గెరిల్లా దళాల కమాండర్లు కా॥ ఆనంద్, కా॥ జహీర్‌లు మాట్లాడారు. ఈ చారిత్రక ఘటనను కొనియాడుతూ శత్రువు కొనసాగిస్తున్న దాడిని పి.జి.ఏ. సమర్థవంతంగా ఎదుర్కొంటుందని చెప్పారు.

తరువాత కేంద్రకమిటీ సభ్యుడు కా॥ గంగాధర్ మాట్లాడాడు. ''సామ్రాజ్యవాదుల ఫాసిస్టు దాడిని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ శక్తి పి.జి.ఏ. ఇటువంటి సైన్యంతో మాత్రమే దేశవ్యాప్త ఐక్యసంఘటనను మనం నిర్మించగలం'' అని ఆయన చెప్పాడు. వ్యూహాత్మక జోన్లలో బలగాలను కేంద్రీకరించవలసిన అవసరాన్ని ఆయన మరీ నొక్కి చెప్పాడు. విముక్తి ప్రాంతాలను సృష్టించేందుకు భారతదేశంలోని స్పెషల్ జోన్లకు వెళ్ళడానికి సిద్ధంగా వుండాలని పి.జి.ఏ.కి., పార్టీ సభ్యులకు పిలుపునిస్తూ ప్రసంగాన్ని ముగించాడు.

దక్షిణ తెలంగాణా రీజినల్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర స్కోమా మెంబర్ కా॥ రమేష్, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించాడు. 1978 నుండి ఉద్యమంలోని అభివృద్ధి దశలను వివరించాడు. ప్రజాయుద్ధానికి రైతాంగం అందించే అమూల్యమైన మద్దతు గురించి మాట్లాడాడు. ఇటీవలి సం॥లలో మెదక్ జిల్లాలో శత్రువు చేస్తున్న పెనుదాడిలో సైతం, తీవ్ర అననుకూల పరిస్థితుల్లో ప్రజాయుద్ధానికి ప్రజలు తమ పూర్తి మద్దతును ఏ విధంగా అందిస్తున్నదీ, ఆయా సందర్భాలను ఉదాహరణతో వివరించాడు.

సాయంత్రం 6 గంటల వరకు సాగిన ఉపన్యాసాల తరువాత జననాట్యమండలి సాంస్కృతిక దళం వేదికపైన పాటలు, నృత్యాలు, స్కిట్‌లు ప్రదర్శించింది.

ఈ సందర్భంగా అనేక కొత్త పాటలు రాశారు. నృత్యాలు రూపొందించారు. అమరుల స్థూపం ముందు ప్రదర్శించిన దీపాల నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది.

కార్యక్రమం పూర్తయ్యే సమయానికి ఆకాశంలో నక్షత్రాలు మిలమిలలాడాయి. విప్లవ నినాదాలతో చెట్ల ఆకులు శృతి కలుపుతూ రెపరెపలాడాయి. భారతదేశపు దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో నూతన మలుపుకుగాను అడవి మేల్కొంది.

కామ్రేడ్స్!

అంతర్జాతీయ కార్మికవర్గ సాయుధ విభాగం భారతదేశంలో ఆవిర్భవించింది. కా॥ శ్యాం, మహేష్, మురళీలను చంపి, సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] నాయకత్వంలోని ప్రజలపై చేస్తున్న యుద్ధంలో విజయం సాధించామని, భారత దళారీ-భూస్వామ్య పాలక వర్గాలు కలలుగన్నాయి. కానీ, ఈ ముగ్గురు నాయకులు ప్రజాగెరిల్లా సైన్యపు ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలుగా ''పునర్జన్మించారు''. పెరూ దేశపు ఆండీస్ పర్వత శ్రేణుల నుండి ఫిలిప్పైన్స్ వర్షపాత అడవుల నుండి, నేపాల్ హిమాలయాల నుండి, టర్కీ మంచు గడ్డకట్టిన పర్వతాల నుండి, ఇప్పుడు భారతదేశపు కీకారణ్యాల నుండి కోట్లాది ప్రపంచ పీడిత ప్రజల కోసం విప్లవం తన సాయుధ పతాకను లేవనెత్తుతోంది. ❑

కరపత్రం

# పోలీసుల్లారా! దోపిడీ పాలకవర్గాల కోసం 'బలిదానాలు' చేయకండి!!

## మీ వర్గ ప్రజల పక్షాన నిలబడండి! విప్లవోద్యమానికి చేయూతనివ్వండి!!

పోలీసుల్లారా! ఆంధ్ర దేశంలో ఇవాళ ఒక యుద్ధ వాతావరణమే నెలకొని వుంది. దాన్లో ఒక పక్క మా పార్టీకి చెందిన కామ్రేడ్స్ చనిపోతున్నారు. మరోపక్క మీరు చనిపోతున్నారు. మా కార్యకర్తలు (సంఘ నాయకుల నుండీ పార్టీ నాయకుల వరకు) చనిపోయినప్పుడు ప్రజలు 'తమవాళ్ళని' కోల్పోయినట్లు భావిస్తూ వందలు వేలుగా అంతిమయాత్రలో పాల్గొంటున్నారు. ఒక చేత్తో కన్నీరు ఒత్తుకుంటూ, మరో చేత్తో ఎర్రజెండా చేతబూని వాళ్ళ ఆశయాలు కొనసాగిస్తామని శపథాలు చేస్తున్నారు. కానీ మీరు చనిపోయినపుడు మీ భార్యా బిడ్డల కన్నీరు, ప్రభుత్వం, అధికారుల మొసలి కన్నీరు తప్ప ప్రజలు పట్టించుకోవటం లేదు. చావు అందరికీ తప్పనిది అయినా, అందరి చావు సమానం కాదు. 'ప్రజల కోసం మరణించటం హిమాలయ పర్వతాల కన్నా ఉన్నతమైనది-దోపిడీ పాలకవర్గాల కోసం చావటం గడ్డిపోచకన్నా హీనమైనది' అన్న సూక్తిని తలపిస్తున్నాయి మీ మరణాలు. మీకీ దుస్థితి ఎందుకు దాపురిస్తుందో వాస్తవ కారణాలను దాచేస్తూ పోలీసులకు, నక్సలైట్లకు మధ్యన జరుగుతున్న యుద్ధంగా చిత్రిస్తూ పాలక ప్రభుత్వాలు, పాలక వర్గాల ప్రచార సాధనాలు (పేపర్లు, రేడియో, టీ.వీ.లు) మిమ్మల్ని మా మీదకు మరింతగా ఉసిగొల్పటానికి ప్రయత్నం చేస్తున్నాయి. అందువలన జరుగుతున్న పోరాటమేమిటో, మీరెందుకు ప్రాణాలు కోల్పోతున్నారో వాస్తవాలను మీ చేత ఆలోచింప చేయటం కొరకు ఈ కరపత్రం రాస్తున్నాం.

### పోలీసులకు నక్సలైట్లకు మధ్య సాగుతున్న పోరు కాదు! దోపిడీ పాలకవర్గాలకు- ప్రజలకు మధ్య జరుగుతున్న పోరు!!

పోలీసుల్లారా! మీరు ఈ ఉద్యోగానికి పేద, మధ్యతరగతి కుటుంబాల నుండే వచ్చారు. ఎక్కువ శాతం మంది పేద కుటుంబాల నుండే వచ్చినవాళ్ళు. మీ తల్లిదండ్రులు ఆరుగాలమూ చాకిరీ చేసినా పేదరికంలోనే మగ్గటానికి కారణం? శ్రమ చేసేవాళ్ళకు శ్రమకు తగ్గ ఫలితం, దున్నేవాళ్ళకు భూమి దక్కక పోవటం తప్ప మరో కారణం లేదు. అందుకు ప్రజలపై జరుగుతున్న దోపిడీయే మూలం. దోపిడీ పాలకవర్గాలే కారణం. శ్రమకు తగ్గ ఫలితం, దున్నేవారికే భూమి దక్కాలంటే పేద ప్రజల రాజ్యం రావటం తప్ప మరో మార్గం లేదు. అందుకోసమే, దేశంలోని దోపిడీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా పీడిత ప్రజలను కూడగట్టి పోరాటం చేస్తున్నది మా పార్టీ. మా పార్టీ నాయకత్వాన సంఘటితపడుతున్న ప్రజలు పోరాడి అనేక హక్కులు సాధించుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతంలో భూస్వామ్య దోపిడీ పీడనకు ఘోరీ కడుతున్నారు. భూస్వామ్య వర్గం, దోపిడీ పాలకవర్గాలు విడివిడిగా లేవు. కాబట్టి 'శాంతి భద్రతలు' కాపాడే పేరుతో మీ పోలీసులను ప్రజలపైకి పంపి నిర్బంధకాండను ప్రయోగిస్తున్నారు. ప్రజల సామాజిక ఆర్థిక సమస్యలను పాలక ప్రభుత్వాలు పరిష్కరించకుండా మరింత పెంచుతున్నందువల్లే ప్రజలకి పోరాటాలు అనివార్యమవుతున్నాయి. అది మరచి, ప్రజలు తమ న్యాయమైన హక్కుల కొరకు పోరాడటాన్ని 'నేరం'గా చూస్తున్నాయి పాలకవర్గాలు. ఆకలి అయితే పసిబిడ్డ ఏడవటం ఎంత సహజమో, తమ సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు పోరాటం చేయటం అంతే సహజం. న్యాయం కూడా. అందువలన పీడిత వర్గాలు మా పార్టీ నాయకత్వాన సంఘటితపడి పాలకవర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయి. 'ఇది ప్రజలకు దోపిడీ పాలకవర్గాలకు మధ్య జరుగుతున్న పోరు'. వాస్తవం ఇది. కానీ పాలకవర్గాలు శాంతి భద్రతల సంరక్షణ పేరుతో తమ ఆస్తిపాస్తులను, దోపిడీ పాలనను కాపాడుకోవటానికి మీకు ఇంత జీతంరాళ్ళు పారేస్తూ మిమ్మల్ని తమ 'సాయుధ బలగం'గా వాడుకుంటూ, ప్రజలపైకి విప్లవోద్యమంపైకి ఉసిగొల్పుతూ, ఇది పోలీసులకు-నక్సలైట్లకు మధ్య పోరాటం అని ప్రజల్ని, మిమ్మల్ని పక్కదోవ పట్టించటానికి గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయి. మీరు పోగొట్టుకుంటున్న ప్రాణాలు ప్రజల కోసం చేస్తున్న 'బలిదానాలు'గా ప్రచారం చేస్తూ, మిమ్మల్ని బలిపశువుల్ని చేస్తున్నాయి.

### మా తలలకే కాదు- మీ తలలకూ వెలకడుతున్న పాలకవర్గాలు!

మీరు కిందిస్థాయి పోలీసులుగా పనిచేస్తూ, అధికారుల చేతుల్లో ఏ విధంగా అవమానింపబడుతూ, ఎటువంటి హీన పరిస్థితుల్లో జీవిస్తున్నారో మీకు మేము గుర్తు చేయాల్సిన పనిలేదు. ఆ పీడనలకు వ్యతిరేకంగా 1981లో రాష్ట్రంలో మీరు సమ్మె చేసినప్పుడు ఆ పోరాటాన్ని ఎంత క్రూరంగా మీ పై అధికార్లు, పాలకులు అణచివేశారో మాకంటే మీకే బాగా తెలుసు. ఇవాళ అదే పాలకులు మీకు కొన్ని రాయితీలు ఇస్తూ, సౌకర్యాలు పెంచుతూ మీ యోగ క్షేమాల్ని తెగ పట్టించుకుంటున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో లేనిది మీరు చనిపోతే మీ కుటుంబాలకు డబ్బు కూడా ఇస్తున్నారు. ఇవన్నీ పాలక ప్రభుత్వాలు మీ పట్ల ఉదారంతో చేస్తున్నవి కావు. మిమ్మల్ని ప్రజలపైకి, విప్లవోద్యమంపైకి మరింత ఉసిగొల్పటం కొరకే మిమ్మల్ని ఏదో మేరకు సంతృప్తిపరిచే పద్ధతులు కొన్ని అవలంభిస్తున్నారు. ప్రజలకు నాయకత్వం వహిస్తున్న విప్లవకారులను చంపటం ద్వారా తమ మనుగడను కొనసాగించుకోవచ్చునని, విప్లవకారుల తలలకు వెల నిర్ణయించినట్లే మేం జరిపే ప్రతిఘటనా దాడుల్లో మీరు ప్రాణాలు కోల్పోతే, మీ కుటుంబాలకింత డబ్బిస్తాం అని మీ తలలకూ వెల నిర్ణయించారు. తాము మాత్రం 'జడ్', 'జడ్‌ప్లస్' మొదలైన రక్షణ వలయాలలో వుంటూ మందుపాతర్లు పేలకుండా చేసే జామర్లను ఏర్పాటు చేసుకుని, బుల్లెట్‌ప్రూఫ్ కారుల్లో తిరుగుతూ, నేలమీద ప్రయాణం ప్రమాదం అనుకుంటే హెలికాప్టర్లలోనే తిరుగుతూ తమ దోపిడీ పాలనను నిలబెట్టుకోవడం కోసం మీ ప్రాణాలను 'పణంగా' పెడుతున్నారు. దానికి ప్రజల కోసం చేస్తున్న 'బలిదానాలు' అని పేరు పెడుతున్నారు.

ఈ సందర్భంగా, మీరు ఇంకొక విషయం కూడా అర్థం చేసుకోవాలి. సమాజంలో వర్గాలు ఏర్పడిన దగ్గర నుండీ, రాజ్యాధికారాన్ని గుప్పెట్లో పెట్టుకున్న దోపిడీ పాలకవర్గాలు తమ దోపిడీ పాలనను కాపాడుకోవటానికి, ప్రశ్నిస్తున్న ప్రజలను అణచటం కొరకే రాజ్యాంగ యంత్రం ఏర్పాటు చేసుకున్నాయి. అందులో

భాగంగానే బ్రిటీష్ సామ్రాజ్యవాదులు మన దేశాన్ని దోచుకెళ్ళటానికి, తమ దోపిడీని ప్రశ్నించే ప్రజలను, ఉద్యమాలను అణచటానికి భారతదేశంలో ఇప్పటి మీ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేశారు. శాంతి భద్రతల రక్షణ పేరుతోనే జలియన్ వాలాబాగ్ దురంతాలు, విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు లాంటి వాళ్ళను ఎన్‌కౌంటర్ పేరుతో చంపడాలు చేయించారు. బ్రిటీషువాళ్ళతో లాలూచీపడి గద్దెనెక్కిన పాలకవర్గాలు, బ్రిటీష్‌వాడు భారత ప్రజలను అణచటానికి ఏర్పాటు చేసిన పోలీసు వ్యవస్థను ఏ మాత్రం మార్చకుండా అమలు చేస్తూ, ఇవాళ మరింత క్రూరంగా తయారు చేస్తున్నాయి. అంటే ప్రజలను అణచటానికి, దోపిడీ వర్గాలు మిమ్మల్ని ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారో ఏ మాత్రం ఆలోచించినా మీకూ అర్థమవుతుంది. అది అర్థమయ్యే ప్రజలు బ్రిటీష్‌వాడి కాలంలోనే కాదు. ఇప్పుడూ మిమ్మల్ని 'తమవాళ్ళు'గా తలపోయటం లేదు. అంతేకాదు, ఇవాళ ప్రజలపై విప్లవోద్యమంపై ఎవరు ఎంత ఎక్కువ క్రూరంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం అంత ఎక్కువగా అవార్డులు, రివార్డులు, ప్రమోషన్లు ఇస్తుంది. ముఖ్యంగా మీలోని లంపెన్ సంస్కృతిగల కొందరిని పనిగట్టుకుని ప్రోత్సహిస్తూ, హంతక ముఠాలుగా తయారు చేస్తుంది. మొత్తం మీ పోలీసులందరిపైన ప్రజలకు మరింత వ్యతిరేకత పెరిగే పద్ధతుల్లో, వాళ్ళచేత అత్యాచారాలు మొదలు అనేక దారుణ మారణాలు చేయిస్తుంది. ప్రభుత్వం చేయిస్తున్న ఈ చర్యల వలన కూడా మొత్తం మీ పోలీసులందరిపైనా ప్రజలకు మరింత వ్యతిరేకత పెరుగుతుంది. ఆంధ్ర రాష్ట్రంలో ఇది మరింత నగ్నంగా కనపడుతుంది.

### దేశద్రోహులు, సంఘవ్యతిరేక శక్తులు పాలకులే!

చంద్రబాబు ప్రపంచబ్యాంకు తొత్తుగా వ్యవహరిస్తూ, రాష్ట్రంలోని సహజవనరులని, ప్రజల శ్రమశక్తిని కారుచౌకగా సామ్రాజ్యవాదులు కొల్లగొట్టుక పోవటానికి అనువుగా సంస్కరణలు అమలు చేస్తున్నాడు. ప్రభుత్వరంగ సంస్థలన్నీ ఒక్కొక్కటిగా మూసివేస్తూ, ప్రైవేట్‌పరం చేస్తూ కార్మికులను వీధుల పాల్జేస్తున్నాడు. ఎ.పి.వాన్, ఎ.పి. స్వాన్ మొదలైన వాటి పేరుతో వున్న ఉద్యోగాలను కుదించివేస్తూ, రాష్ట్రంలో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగ సైన్యాన్ని పెంచుతూ, విద్యార్థి యువకులలో అశాంతి రేపుతున్నాడు. పంటలు పండక, పండిన పంటలు అమ్ముడుపోక, అమ్ముడు పోయినా గిట్టుబాటు ధరలు రాక అప్పులపాలై రైతాంగం ఆత్మహత్యల పాలవుతుంటే, ఆదుకోకపోగా నూతన వ్యవసాయ విధానం పేరుతో బడుగు రైతుల పొలాన్ని కార్పొరేట్ సంస్థలపాలు చేయటానికి పూనుకున్నాడు. ఒకప్రక్క పేద ప్రజలకు ఏదో ఒకమేరకు ఉపయోగపడే సబ్సిడీలు తగ్గిస్తూ, మరోపక్క అన్నిటి ధరలూ పెంచుతున్నాడు. అన్ని హక్కుల్ని హరించివేసే, ప్రజల దరిద్రాన్ని మరింత పెంచే సంస్కరణలు అమలుచేస్తూ రకరకాల జన్మభూములు, పథకాల పేరుతో, విజన్ 2020 అనే ఎండమావిని గూర్చి ఊదరగొట్టే ప్రచారం చేస్తూ, నిత్యం జై జన్మభూమి అంటూనే 'జన్మభూమి'ని సామ్రాజ్యవాదులకు తాకట్టుపెట్టాడు దేశ ద్రోహి చంద్రబాబు. చంద్రబాబు తోడు దొంగే బి.జె.పి. కూడా. స్వదేశీ నినాదం మాటున దేశాన్ని మరింత పరాధీనం చేస్తున్న బి.జె.పి. సంకీర్ణమూ దేశద్రోహులతో కూడినదే. కాంగ్రెస్ మొదలుకుని మిగిలిన పాలక పార్లమెంటరీ పార్టీలన్నీ ఆ తానులో ముక్కలే. ప్రపంచబ్యాంకు తొత్తులుగా వ్యవహరిస్తూ డబ్ల్యు.టి.ఓ. ఒప్పందాలు, ప్రపంచీకరణ, సరళీకరణ పేరుతో పాలకవర్గాలు అనుసరిస్తున్న ఈ విధానాల ఫలితంగానే దేశంలో అన్ని సెక్షన్ల ప్రజలు తమ మనుగడ కోసం పోరాటం చేయటం మరింత అనివార్యమవుతున్నది. నేడు రాష్ట్రంలోను, దేశంలోను రకరకాల సెక్షన్ల ప్రజలు జరుపుతున్న పోరాటాలు ఈ సత్యాన్నే చాటుతున్నాయి.

ప్రజల్ని దోపిడీ చేస్తూ, దేశాన్ని పరాధీనం చేస్తున్న ఈ స్థితి నుండీ దేశాన్ని విముక్తి చేయటానికి జరుగుతున్నదే మా పార్టీ నాయకత్వాన జరుగుతున్న విప్లవోద్యమం. కాబట్టే, అన్ని సెక్షన్ల ప్రజానీకం మా పార్టీ నాయకత్వాన సంఘటితపడతారనే భయంతోనే ప్రభుత్వం మా పార్టీనేగాక ప్రజాసంఘాలను కూడా నిషేధించింది. ప్రజలకు నాయకత్వం వహించే పార్టీని దెబ్బతీయటం ద్వారా తమ మనుగడ కొనసాగించ వచ్చునని, మా ఉద్యమంపై అమానుష నిర్బంధకాండను అమలు జరుపుతున్నది. సామ్రాజ్యవాదుల కనుసన్నల్లో జాయింట్ కమాండ్‌ను ఏర్పాటుచేసి హత్యాకాండ జరుపుతున్నది. అందుకోసం పాలకవర్గాలు, ప్రభుత్వం పీపుల్స్‌వార్ పార్టీ గురించి సంఘ విద్రోహ శక్తులుగానూ, దేశ ద్రోహులుగానూ ప్రచారం చేస్తూ, ఆ విషాన్ని మీ నరనరాలకు ఎక్కించే ప్రయత్నం చేస్తున్నాయి. మిమ్మల్ని పనిముట్లుగా వాడుకుంటున్నాయి. ప్రజల్ని దోపిడీ చేస్తూ దేశాన్ని తెగనమ్ముతున్న వాళ్ళా దేశద్రోహులు, సంఘ వ్యతిరేక శక్తులు? లేక వాటికి వ్యతిరేకంగా పోరాడుతున్న మేమా? విజ్ఞతతో ఆలోచించండి. రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తల మీద లాఠీచార్జీ మొదలు బషీర్‌బాగ్‌లో కాల్పుల వరకు ఏ సంఘ వ్యతిరేక శక్తులను అణచటానికి, దేశద్రోహులను చంపటానికి జరిపారో, రక్షించటానికి జరిపారో ఒక్కసారి ఆలోచించండి. ఈ విధంగా ప్రజల శత్రువులైన పాలకవర్గాల తరపున, వాళ్ళ సాయుధ బలగాలుగా ప్రజా ఉద్యమాల్ని విప్లవోద్యమాల్ని అణచటానికి మీరు సాయుధులై వస్తున్నందువల్లే, అనివార్యంగా మేము ప్రతిఘటనలో భాగంగా మిమ్మల్ని దెబ్బతీయాల్సి వస్తోంది. అలా, జీతంరాళ్ళ కోసమని ప్రజల మీదకు దండెత్తి వస్తూ మీరు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

### పాలకవర్గాలు, చంద్రబాబు; దొరల ప్రయోజనాలూ - మీ ప్రయోజనాలు ఒకటి కాదు!

ప్రజల్ని దోచుకోవటమే పాలకవర్గాల ప్రయోజనం, చంద్రబాబు ప్రయోజనం. 2 ఎకరాల రైతు చంద్రబాబు ఇవాళ వందల కోట్లు ఆ విధంగానే పోగేసుకున్నాడు. మీ అధికారి దొర మాజీ నక్సలైట్లు కొందరిని మాఫియా గ్యాంగులుగా తయారుచేసి, వాళ్ళ ద్వారానేకాక, ఇంకా ఇతరత్రా కోట్లు పోగేసుకుంటున్న వైనం మీకు అర్థం కానిది కాదు. కానీ పొట్టకూటి కోసం ఉద్యోగాల్లో చేరినవాళ్ళు మీరు. మీరు పేదరికంలో పుట్టబట్టే పోలీసు ఉద్యోగులయ్యారు. కానీ చంద్రబాబు కొడుకులో, దొర కొడుకులో మీలా 'పోలీసులు' కారు. మీ తల్లిదండ్రులు కూలీలుగా పనిచేసే మీ వూరి భూస్వాముల కొడుకులో, మీ తండ్రులకు అప్పులిచ్చే వడ్డీ షావుకార్ల కొడుకులో, మీ తల్లిదండ్రులో, అన్నచెల్లెళ్ళో కార్మికులుగా పనిచేసే ఫ్యాక్టరీ యజమానుల కొడుకులో సామాన్య పోలీసులు కారు. మీ లాంటి వాళ్ళే పోలీసులు అవుతారు. అందువలన మీ ప్రయోజనాలు ఎక్కడ

**(తరువాయి 20వ పేజీలో)**

# పౌరహక్కుల సంఘం నేత కా॥ పురుషోత్తంని క్రూరంగా హత్య చేయించిన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పాశవిక చర్యలను ఖండించండి!!

ప్రపంచబ్యాంక్ తొత్తుగా వ్యవహరిస్తూ, ఫాసిస్టు పాలన చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం మరో పౌరహక్కుల నేతను పొట్టన బెట్టుకుంది. హైకోర్టు న్యాయవాది, ఏ.పి.సి.యల్.సి. రాష్ట్ర సహాయ కార్యదర్శి అయిన పురుషోత్తంను చంద్రబాబు, అతని పోలీసు అధికారులు కలిసి కిరాయి హంతక ముఠాచే చంపించారు. నవంబర్ 23 ఉదయం 11.45 గం॥ల ప్రాంతంలో హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లోని మధురాపురి కాలనీలో ఈ సంఘటన జరిగింది.

టాటా సుమోలో వచ్చిన హంతకులు పురుషోత్తం ఇంట్లో నుండి బయటకు వచ్చేదాకా వేచి వుండి, పురుషోత్తం ఇంటికి దగ్గరున్న షాపుకు వెళ్ళి సరుకులు తీసుకుని వెళుతున్నపుడు, వెనకనుండి వచ్చి దాడి చేసారు. వేట కొడవళ్ళు, కత్తులతోటి పురుషోత్తం మెడ దాదాపు సగంపైన తెగిపోయేటట్లు క్రూరంగా నరికారు. అక్కడికక్కడే పురుషోత్తం చనిపోయాడు. మామూలుగా అయితే ఆర్చుకుని, తీర్చుకుని వచ్చే పోలీసు యంత్రాంగం, పురుషోత్తం హత్య జరిగిన కొద్ది నిముషాలలోనే సంఘటనా స్థలానికి చేరుకుంది. రంగారెడ్డి జిల్లా ఎస్.పి. సురేంద్రబాబు తన బలగంతో అక్కడ ప్రత్యక్షమయ్యాడు. పురుషోత్తం శవాన్ని నిముషాల్లోనే ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించాడు. జరిగిన హత్యకు సంబంధించిన ఆధారాలు లేకుండా చేయటానికే ఇంత తక్షణ స్పందన. పురుషోత్తం భార్య జ్యోతి తీవ్ర నిరసనను తెలుపుతున్నా, ఏమీ ఖాతరు చేయకుండా పురుషోత్తం శవాన్ని తరలించుకు పోయారు. తర్వాత హత్య ఆనవాళ్ళు కన్పించకుండా చేయటం కోసం ఆ ప్రదేశంలోని రక్తం మరకలుమీద మట్టి పోయడం, శుభ్రం చేయటం చేసారు. ఈ హత్య ప్రభుత్వం పోలీసుల ప్రమేయంతో జరిగిందని పౌరహక్కుల సంఘాలు, ఇతర సంఘాలు మాట్లాడితే, తమకేమీ సంబంధం లేదని తమకు తామే క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చుకునే ప్రయత్నం చేసారు. కానీ, ఆంధ్రప్రదేశ్ పోలీసుల చరిత్ర ఒక్కసారి చూస్తే, పురుషోత్తం హత్యకు సూత్రధారులు వారేనని, హంతకులను వాళ్ళే ప్రేరేపించారని స్పష్టమవుతుంది. గత 15 సం॥లలో పోలీసుల చేతగానీ, వాళ్ళ కిరాయి మూకల చేతగానీ, హత్యకు గురయిన పౌరహక్కుల నేతల్లో పురుషోత్తం 5వ వాడు.

1985 నుండే రాష్ట్రంలో 'రాజ్యం' యొక్క ఈ హంతక చరిత్ర మొదలయింది. '85 జనవరిలో కరీంనగర్ జిల్లా జగిత్యాల తాలూకాకి చెందిన ఏ.పి.సి.యల్.సి. ఉపాధ్యాయుడు, లాయర్ గోపిరాజన్నను బి.జె.పి. గూండాలు కాల్చిచంపారు. ఆ కేసు విచారణ సంగతలా వుంచి, పోలీసులు వాళ్ళని అరెస్టు చేయటానికి చిన్నపాటి ప్రయత్నం కూడా చేయలేదు. తర్వాత, 1985 సెప్టెంబర్‌లో వరంగల్‌లో ప్రముఖ పిల్లల వైద్యుడు, ఏ.పి.సి.యల్.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయిన డా॥ రామనాథంను, ఆయన హాస్పిటల్‌లోనే పోలీసులు అతి కిరాతకంగా హత్య చేసారు. '86 నవంబర్‌లో సివిల్ దుస్తుల్లో వచ్చిన పోలీసులు ఏ.పి.సి.యల్.సి. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పౌరహక్కుల ఉద్యమంలో సీనియర్ కార్యకర్త అయిన జాపా లక్ష్మారెడ్డిని ఆయన ఇంటిలోనే హత్య చేశారు. ఆ తర్వాత, వరంగల్‌లో ప్రముఖ లాయర్, వరంగల్ బార్ అసోసియేషన్ కార్యదర్శి, ఏ.పి.సి.యల్.సి. వరంగల్ జిల్లా యూనిట్ కన్వీనర్ అయిన నర్రా ప్రభాకరరెడ్డిని కూడా ఆయన ఇంట్లోనే హత్య చేశారు. ఈ నాలుగు హత్యలలో మూడింటిని పోలీసులే స్వయంగా చేయగా, ఒకటి వాళ్ళ సహకారంతో జరిగినదే! అందువలన, పురుషోత్తం హత్యలో పోలీసుల పాత్ర గురించి నమ్మటానికి అనేక ఉదాహరణలు చెప్పుకోవచ్చును.

అంతకంటే ఎక్కువగా, చాలాకాలం నుండి పురుషోత్తం పోలీసుల టార్గెట్‌గా వున్నాడు. 1997 మే లో మఫ్టీ పోలీసులు మహబూబ్‌నగర్‌లో పురుషోత్తంపై దాడిచేసి, తీవ్రంగా గాయపరచి, శరీరాన్ని నెత్తుటిమయం చేసి చనిపోయాడనుకుని వెళ్ళారు. అనంతరం పోలీసుల సృష్టి అయిన 'గ్రీన్‌టైగర్స్' కిరాయిమూక చేత తామే ఆ 'దాడి' చేసామని ప్రకటింప జేశారు. ఆ సంఘటన జరిగి 3 సం॥లు గడచిపోయినా, దానిపై హైకోర్టులో వేసిన రిట్ పిటీషన్ విచారణ లేకుండా నేటికీ పెండింగ్‌లోనే వుంది. దీర్ఘకాలం వైద్యం తర్వాతగానీ పురుషోత్తం ఆ గాయాల నుండి కోలుకోలేదు. అంతటితో ఆగకుండా, మహబూబ్‌నగర్ పోలీసులు పురుషోత్తంపై అనేక తప్పుడు కేసులు పెట్టడమేకాక, నిరంతరం బెదిరిస్తూ వచ్చారు. ఈ బెదిరింపుల వల్లనే, మహబూబ్‌నగర్ స్పెషల్ కోర్టు నుండి హైకోర్టుకు తన ప్రాక్టీస్ మార్చుకోవలసి వచ్చింది.

ఇంతకీ, ఏలిన వారికి అంతగా కోపం తెప్పించే పనులు పురుషోత్తం ఏం చేసాడు? ఏమిటంటే దాదాపు తన జీవితంలో ఎక్కువ భాగం అతను ప్రజలపక్షాన్నే వున్నాడు. ప్రజల తరపున నిలబడటమే గాకుండా, ప్రజల సమస్యలపై అతను దృఢంగా పోరాడాడు. సమాజంలో పలుకుబడి, ప్రాబల్యం కల్గిన వర్గాలుకానీ, పోలీసులుకానీ ప్రజలపట్ల ఏ మాత్రం అపచారం చేసినా, వాటిని నిలదీయటంలో ముందుపీఠిన నిలబడ్డాడు. కాలేజీలో డిగ్రీ చదువుతున్న కాలంలోనే జిల్లా ఆర్.యస్.యు. అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడు. 1980ల నుండే ప్రజల కొరకు జీవించటం మొదలుపెట్టాడు. బియస్సీ డిగ్రీ పూర్తి చేసిన పురుషోత్తం లా పట్టా పుచ్చుకోవటానికి ముందు బి.ఇ.డి. కూడా పూర్తి చేసాడు. టీచర్‌గా, జర్నలిస్టుగా, న్యాయవాదిగా జిల్లాలో పనిచేసిన చోటల్లా వేలాదిమంది పేద ప్రజలకు అతను సన్నిహితుడిగానే వున్నాడు. ప్రజల ప్రజాస్వామిక హక్కులకు ఎక్కడ భంగం కల్గినా, అక్కడికల్లా వెళ్ళటమేగాక, ఎంతో పట్టుదలతో ఆ సమస్యను తీసుకునేవాడు. ప్రజల ప్రజాస్వామిక హక్కులను పోలీసులు, కొంతమంది స్వలాభాపేక్షాపరులు కాలరాచివేస్తున్న తీరుపై అనేక నివేదికలు తయారు చేసాడు. బూటకపు ఎన్‌కౌంటర్‌లు జరిగిన ప్రదేశాలకు వెళ్ళి వాస్తవాలను వెలికి తీసాడు. తాము చేసిన క్రూరమైన హత్యలకు సాక్ష్యం లేకుండా చేయటానికి, అవి వెలికి రాకుండా చేయటానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నాలకు ప్రతిగా అనేక సంఘటనల్లో రీపోస్టు మార్టమ్ కొరకు హైకోర్టులో అఫిడవిట్‌లు దాఖలు చేసాడు. ప్రభుత్వం, పోలీసు వున్నతాధికార్ల ఈ అక్రమాలన్నింటినీ నిలదీయటం ద్వారా, ఏ.పి.సి.యల్.సి. నిజ నిర్ధారణ బృందాలు ప్రధాన ప్రతిపక్షంగా నిలవడంలో పురుషోత్తందే ప్రధాన పాత్ర. పురుషోత్తం రాష్ట్రంలోనేగాక, కాశ్మీర్, నార్త్ ఈస్ట్,

కర్నాటక రాష్ట్రాలకు కూడా అనేక నిజనిర్ధారణ బృందాలతో కలిసి వెళ్ళాడు. 1999లో బెంగుళూరులో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, 'మానవహక్కుల పరిరక్షకులు' గురించి జాతీయ స్థాయిలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో కూడా పాల్గొన్నాడు. సాధారణ కార్యకర్తగా వున్నా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వున్నా, అవిశ్రాంత యోధునిలా పౌరహక్కుల ఉద్యమంలో పనిచేస్తుండటమే పురుషోత్తంపై ప్రభుత్వం, పోలీసులు కన్నెర్ర జేయటానికి కారణం. పురుషోత్తంను హత్య చేయటం ద్వారా, తన నేరాలు బహిర్గతం కాకుండా చూసుకోవచ్చు ననుకున్నారు. కోవర్టు ఆపరేషన్స్ ద్వారా ప్రజా ఉద్యమాన్ని అణచటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని బట్టబయలు చేయడంలో కీలక వ్యక్తిగా వున్నాడని భావించి, పురుషోత్తంను హత్య చేయించటానికి, 'కోవర్టు ఆపరేటర్లు' పూనుకున్నారు.

ఊరూ, వాడా మొత్తంగా ఇది ప్రభుత్వ, పోలీసుల కుట్రతో జరిగిన హత్యేనని నిరసనలు పెల్లుబుకటంతో, హత్య జరిగిన మూడవ రోజున పోలీసులు నాటకీయంగా పురుషోత్తం హంతకులను ప్రవేశపెట్టారు. నయీమ్, సమ్మిరెడ్డి, మరో ఇద్దరి ముఠాని. పురుషోత్తంను చంపటానికి వాడిన కత్తి వాళ్లవద్ద దొరికిందని పోలీసులు చెప్పారు. సాధారణంగా హత్య చేసిన వాళ్ళు ఎవరైనా కత్తిని తమవద్ద వుంచుకుంటారా! ఆధారాలతో సహా పట్టుకున్నాం అని చెప్పటానికి పోలీసుల తాపత్రయమే అది. అంతకుమించిన తాపత్రయం ఏమిటంటే, 'పట్టుకొచ్చిన' ఆ నలుగురితో, పత్రికలకు, టీవీలకు ఇప్పించిన ఇంటర్వ్యూలలో పోలీసులకు, ప్రభుత్వానికి ఈ హత్యతో ఏమీ సంబంధం లేదని పదే పదే చెప్పించటం. అదంతా, పురుషోత్తం హత్యతో ప్రభుత్వ, పోలీసుల పాత్రను కప్పిపుచ్చుకోవటానికి పడినపాట్లే. వాస్తవానికి, పోలీసులు తయారు చేస్తున్న కిరాయి హంతక ముఠాలలో భాగంగా, ఈ నలుగురికీ అందరికీ తెలిసిన నేర చరిత్రే వుంది. బెల్లిలలితను క్రూరంగా హత్య చేయటమే కాకుండా, శరీరాన్ని 17 భాగాలుగా ముక్కలు ముక్కలు చేసిన దానికి ఈ క్రూర మృగాలే బాధ్యులు. బెల్లిలలిత హత్యపై జుడీషియల్ విచారణకు కూడా చంద్రబాబు ప్రభుత్వం అంగీకరించలేదు. చంద్రబాబు ప్రభుత్వానికి ఈ హత్యతో ఏమీ సంబంధం లేకపోతే, 'మహిళోద్ధరణ' గురించి తెగ మాట్లాడే చంద్రబాబు ఇంతటి దారుణ సంఘటనపై జుడీషియల్ విచారణ జరిపించటానికి ఎందుకు సిద్ధపడనట్లు? పౌరహక్కుల కార్యకర్తలను, న్యాయవాదులను హత్యచేస్తూ పోలీసులు అతి పరిమిత పరిధిలో వున్న ప్రజాస్వామిక వాతావరణాన్ని కూడా క్రూరంగా పరిహసిస్తున్నారు. 'హింస'ను వ్యతిరేకిస్తూ, 'శాంతియుత మార్గాన్ని' చేపట్టమని చెప్తున్న వాళ్ళు దీనికి ఏం చెప్తారు? పౌరహక్కుల కార్యకర్తలు ఎందుకు చంపబడుతున్నారో 'హింసా' వ్యతిరేకులు సమాధానమిచ్చితీరాలి.

బహిరంగంగా కానీ, ఎత్తుగడల పరంగా కానీ ప్రభుత్వానికి అనుకూలంగా లేని వాళ్ళెవరైనా ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులకు టార్గెట్‌లే అవుతారు. ఇది ప్రత్యక్ష సత్యం. పురుషోత్తం హత్యేగాక, ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలపై జరిపిన దారుణమైన కాల్పులు తెలుపుతున్న సత్యం ఏమిటంటే, 'చట్టబద్ధ ప్రతిపక్షం' అన్నది ముమ్మాటికీ అసాధ్యమనే...

పురుషోత్తం హత్య జరిగిన మరునాడే, దాన్ని ఖండిస్తూ, హైద్రాబాద్‌లో పెద్ద ఎత్తున ప్రదర్శన జరిగింది. దాంట్లో దాదాపు అన్ని ప్రతిపక్ష పార్టీలు పాల్గొన్నాయి. జాతీయ మానవ హక్కుల ఛైర్మన్ జస్టిస్ వర్మ చంద్రబాబు ప్రభుత్వానికి ఒక షోకాజ్ నోటీస్ ఇచ్చాడు. ఈ హత్యను ఖండిస్తూ, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఒక ప్రకటన ఇచ్చింది. అఖిల భారత బార్ అసోసియేషన్ కూడా ఖండించింది. అంతిమయాత్ర సందర్భంగా గద్వాల పట్టణంలో పెద్ద ప్రజా ప్రదర్శన జరిగింది.

కిరాయి హంతక ముఠా చేత హత్యకు గురికావడానికి నెలరోజుల క్రితం కా॥ పురుషోత్తం కరీంగనర్ జిల్లా పెద్దతూండ్ల గ్రామ సమీపంలో నవంబర్ 1న ఆంధ్రా పోలీసులు రాష్ట్ర చరిత్రలోకెల్లా మొట్టమొదటి సారిగా ఏడుగురు మహిళా కామ్రేడ్స్‌ని ఘోరంగా, క్రూరంగా కాల్చిచంపిన సంఘటనపై నిజనిర్ధారణా బృందం సభ్యుడిగా విచారణ జరిపి పోలీసుల పాశవికతను ఖండిస్తూ ప్రకటన ఇచ్చాడు. సరిగ్గా నెలరోజులు కాకముందే అదే పోలీస్ యంత్రాంగం ఉసిగొల్పిన హంతక ముఠా కా॥ పురుషోత్తంని నడిరోడ్డుపై కిరాతకంగా చంపివేసింది. అంతిమ క్షణం వరకు కూడా పౌరహక్కుల ఉద్యమాన్ని సంఘటితం చేసే క్రమంలోనే గడిపిన కా॥ పురుషోత్తంకి 'క్రాంతి' జోహార్లర్పిస్తోంది. పౌరహక్కులకూ, విప్లవోద్యమానికీ నిబద్ధత ప్రకటించి చివరి క్షణం వరకూ వెన్నుచూపని కా॥ పురుషోత్తం ప్రాణార్పణతో వదిలిన ఆశయ సాధనకు విప్లవోద్యమం శపథం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతోంది. ❑





కవాతు చేస్తున్న ప్రజాగెరిల్లా సైన్య బలగాలు

# అణగారిన ప్రజల ప్రియతమ పుత్రుడు కా॥ వినోద్‌కి అరుణారుణ జోహార్లు!

సెప్టెంబర్ 24, 2000 నాడు ఉత్తర తెలంగాణా విప్లవోద్యమం మరొక తీవ్రమైన నష్టానికి గురైంది. చంద్రబాబు ప్రభుత్వ హంతక దళాలైన స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులతో జరిగిన ఎదురుకాల్పులలో ఉత్తర తెలంగాణా స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు కా॥ వినోద్ (రామిరెడ్డి) అమరుడయ్యాడు. వాస్తవానికి ఇది ఉత్తర తెలంగాణా విప్లవోద్యమానికే కాదు, యావద్భారత విప్లవోద్యమానికి కూడా పెద్ద నష్టమే!

ఈ విషాద సంఘటన ఆరోజు వేకువ ఝామున, కరీంనగర్ జిల్లా మద్దిమల్ల అడవుల్లో కా॥ వినోద్ తన గార్డుని తీసుకొని కాలకృత్యాలు తీర్చుకోవటానికి వెళ్ళినపుడు జరిగింది. అక్కడకు దగ్గరలోనే నిద్రిస్తున్న మరో ముగ్గురు కామ్రేడ్స్‌ను కూడా పోలీసులు అరెస్టు చేసి అక్కడికక్కడే కాల్చిచంపారు.

కరీంనగర్ (వెస్ట్) జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంలో లొంగిపోయిన ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం ఆధారంగా గ్రేహౌండ్స్ పోలీసులు ఈ పిరికి చర్యకు పాల్పడగలిగారు. ఈ దాడి జరిగే నాటికి మహాసభ 5 రోజులు జరిగింది. ముందురోజు రాత్రే రహస్యంగా అక్కడకు చేరిన పోలీసులు తెల్లవారగానే దాడి చేద్దామని వేచి వున్నారు. కానీ, చీకట్లోనే బహిర్భూమికి వచ్చిన కా॥ వినోద్ పోలీసులను గమనించి, తనూ, తన బాడీగార్డ్, ఇద్దరూ కలిసి పోలీసులపైకి కాల్పులు జరపటం ద్వారా, మొత్తం క్యాంపుని 'ఎలర్ట్' చేసారు. ఈ కామ్రేడ్స్ తమకంటే ఎన్నో రెట్లు అధికంగా వున్న శత్రు బలగాలతో ఎంతో వీరోచితంగా పోరాడుతూ, 50 మందిదాకా వున్న క్యాంప్‌లోని మిగతా కామ్రేడ్స్ సురక్షితంగా 'రిట్రీట్' కావటానికి వీలు కల్పించారు.

కరీంనగర్‌లో పుట్టిన కా॥ వినోద్, దాదాపు 25 సం॥రాల క్రితం విప్లవ జీవితం ప్రారంభించాడు. 1978 ప్రాంతంలో కరీంనగర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో వెల్లువలా సాగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో ఎంతో చురుకుగా పాల్గొన్నాడు. ఉద్యమాన్ని కొత్త ప్రాంతాలకు విస్తరింపజేయాలనే పార్టీ నిర్ణయంలో భాగంగా 1980ల ప్రారంభంలో కా॥ వినోద్ నిజామాబాద్ జిల్లాలో ఆర్గనైజర్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఉత్తర తెలంగాణా ఉద్యమానికి వెనుకతట్టు ప్రాంతంగా, దండకారణ్య ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్న పార్టీ నిర్ణయంలో భాగంగా, ఏ మాత్రం తటపటాయింపు లేకుండా 1985లో అక్కడికి వెళ్ళాడు. అక్కడ గెరిల్లా దళాలలో పనిచేస్తున్న క్రమంలోనే గడ్‌చిరోలి డివిజనల్ కమిటీ మెంబర్‌గా, తర్వాత కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాడు. తీవ్ర అనారోగ్య పరిస్థితి ఏర్పడి, డి.కె.లో తిరగటం కష్టం కాగా, 1995లో కా॥ వినోద్‌ను పార్టీ మహారాష్ట్రకు పంపించింది. 1996 నుండి 1999 వరకు మహారాష్ట్ర రాష్ట్రకమిటీ మెంబర్‌గా పనిచేసాడు. కానీ, ఈ కాలమంతా, తనను ఉత్తర తెలంగాణాకు పంపించమనే అభిప్రాయాన్ని బలంగా వెలిబుచ్చాడు. దాంతో, 1999 మధ్యలో పార్టీ, ఉత్తర తెలంగాణా స్పెషల్‌జోన్ కమిటీ సభ్యునిగా కా॥ వినోద్‌ను పంపించింది. అప్పటినుండి అమరుడయ్యేవరకు ఆ కమిటీ సభ్యునిగా పనిచేసాడు.

దండకారణ్యంలో కామ్రేడ్ దీపక్, జగదీష్ పేర్లతో చిరపరిచితుడైన ఈ కామ్రేడ్ అలుపెరగని కార్యకర్త. నిరంతరం తన సిద్ధాంత జ్ఞానాన్ని పెంచుకోవటం, నేర్చుకోవాలనే తపన కలిగి వుండేవాడు. సుదీర్ఘ కాలంపాటు వెనుకబడిన గ్రామీణ, అటవీ ప్రాంతాలైన ఉత్తర తెలంగాణా, దండకారణ్యంలలో పనిచేసినా, ఈ లక్షణమే మహారాష్ట్ర పట్టణోద్యమంలో సమర్థవంతంగా తనపాత్ర నిర్వహించగలిగేటట్లు చేసింది. నిరుపేద కుటుంబంలో, అదీ సమాజంలో అన్ని విధాలా అణచివేతకు గురవుతున్న దళిత కుటుంబంలో పుట్టిన కా॥ వినోద్ అత్యంత పేదరికం అనుభవించటంతోపాటు ఉద్యమంలోకి వచ్చేవరకు భూస్వాముల, అగ్రకుల అహంకారుల చేతుల్లో తీవ్రమైన అణచివేతను, వివక్షతను ఎదుర్కొన్నాడు. తన సుదీర్ఘ విప్లవ జీవితం అంతటా కా॥ వినోద్ నమ్మిన లక్ష్యంపట్ల దృఢ సంకల్పంతోను, అంకిత భావంతోను పనిచేశాడు. అలాగే, పార్టీ కొత్త బాధ్యతలు ఎప్పుడు అప్పజెప్పినా, ఏ మాత్రం తటపటాయింపులు లేకుండా స్వీకరించాడు. చివరి శ్వాస వదిలే వరకు, ఒక క్రమశిక్షణ కల్గిన సైనికుడిగానే వున్న ఆదర్శగెరిల్లా కా॥ వినోద్.

గడ్‌చిరోలి డివిజన్‌లో విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళటంలో ప్రముఖ పాత్ర వహించాడు. తను కలసి పనిచేసిన లేక నాయకత్వం వహించిన తోటి కామ్రేడ్స్ అందరికీ విప్లవంపట్ల అత్యంత ఉత్తేజం, విశ్వాసం కలిగించేవాడు. కా॥ వినోద్ తమతోటి వున్నాడంటే, అది క్యాడర్‌ను, ప్రజలను కార్యాచరణకు ఎంతగానో ప్రేరేపించేది. శత్రువును నిర్భీతిగా ఎదుర్కోవటంతో పాటు అత్యున్నత స్ఫూర్తిని కలిగి వుండేవాడు. క్యాడర్‌తో అరమరికలు లేకుండా కలసిపోయేవాడు. ఆ కామ్రేడ్ గోండు ఆదీవాసీలతో కలగలసిపోయిన తీరుచూసి, ప్రజలు తరచుగా కా॥ వినోద్‌ను ఆదివాసీ కామ్రేడ్‌గానే భావించేవాళ్లు. ఆదివాసీ పేరైన 'మడావి'గా ఆదివాసీలలో ఎంతో ప్రాచుర్యం పొందాడు. ఎన్నో నూతన భావాలు ఆవిష్కరించడంతోపాటు, ఎంతో సృజనాత్మకంగా వుండేవాడు. సాంస్కృతిక రంగంపై ఎంతో ఆసక్తి కలిగి వుండేవాడు. డి.కె.కి వచ్చిన కొద్దికాలంలోనే గోండీ భాషను నేర్చుకుని ఎన్నోపాటలు రాసిన కళాకారుడు.

సమాజంలో అత్యంత అణచివేతకు గురైన వర్గంనుండి వచ్చిన, ఎంతో సమర్థత, సృజనాత్మకత కల్గిన ఒక నాయకుడిని భారత విప్లవోద్యమం కోల్పోయింది. పీడిత ప్రజలు తమ ప్రియతమ పుత్రుడిగా గర్వించదగ్గ కా॥ వినోద్‌కి 'క్రాంతి' విప్లవజోహార్లు చెప్తూ, కా॥ వినోద్ అమరత్వంతో ఏర్పడిన లోటును భర్తీ చేయటానికి దళిత ప్రజానీకం నుండి అనేకమంది విప్లవ వారసులు ఉద్భవిస్తారని ఆశిస్తోంది.

❑

ఈస్ట్ రీజియన్:

# బాక్సైట్ గనుల త్రవ్వకాల పేరుతో చేయబూనుకున్న 1/70 చట్టం సవరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆదివాసీ ప్రజానీకం

స్థానికంగా ఆనాడు అల్లూరి నాయకత్వంలో విదేశీ పాలనకు వ్యతిరేకంగా విల్లంబులు సారించితే, నేటి స్వదేశీ దళారీ పాలకుల విధానాలపై కన్నెర్రజేస్తూ గిరిజన ప్రజానీకం తిరగబడుతూనే వున్నారు. 150 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఆదివాసీ ప్రజలు తమ మౌలిక సమస్యలపై పాలకవర్గాల దోపిడీని, సామ్రాజ్యవాదుల విధానాలపై పోరాడుతూనే ఆదివాసీ ప్రజల ప్రత్యేకతలతో ప్రత్యేక హక్కులు, చట్టాలను రాజ్యాంగంలో పొందుపరచబడేలా సాధించుకున్నారు. అనేక ఆదివాసీ ప్రజల పోరాటాలు, ప్రత్యేకంగా నక్సల్బరీ, శ్రీకాకుళ రైతాంగ పోరాటాలు పాలకవర్గాల విధానాలనే సవాలుజేశాయి. బెంబేలెత్తిన పాలకులు కొన్ని సవరణలతో 1/70 చట్టాన్ని తెచ్చారు. రాజ్యాంగంలో సైతం రాసుకుంది. కానీ దోపిడీ పాలకవర్గాలు 1/70 చట్టం (భూబదలాయింపు) అడుగడుగునా అడ్డుకుంటూ ఆదివాసీ యేతరులను కొమ్ముకాస్తూ వస్తున్నది. పాలకుల విధానాల ఫలితంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మైదానవాసుల వలసలు, గిరిజనేతర భూస్వామ్య వర్గాల చేతుల్లో సారవంతమైన ఆదివాసీల భూములు అన్యాక్రాంతమయ్యాయి. గిరిజనుల శ్రమశక్తిని, సంపదను దోచే వ్యాపారవర్గం కోట్లకు పడగలెత్తుతున్నారు. కాని స్థానిక ఆదివాసీ ప్రజానీకం కొండపోడు బ్రతుకులతో చాలీచాలని జీవితాలతో దినదిన గండంగా నిత్యం దగాకు గురవుతున్నారు. అడవిపైన, అడవి సంపదపైన తమ జన్మహక్కులకు సైతం దూరం చేయబడుతున్నారు.

గిరిజనుల సంక్షేమంపట్లగానీ, గిరిజనుల హక్కుల పట్లగానీ బాధ్యతపడని పాలకులు, గిరిజన హక్కులను హరించివేసే కుట్రలకు నిరంతరం పాల్పడుతూనే వున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, ఆదివాసీ ప్రజల హక్కులకు ఆటంకాలు కల్పిస్తూనే వచ్చాయి. గిరిజన నాయకులుగా చెలామణీ అవుతున్నవారు గిరిజనుల సంక్షేమాన్ని ప్రక్కనబెట్టి మండలస్థాయి నాయకుల మొదలు, ఎమ్మెల్యేలు, ఎమ్.పీ.ల వరకు మాటమార్చి, భూస్వామ్య దళారీ పెట్టుబడిదార్లతో చేతులు కలుపుతున్నారు. మొత్తం ఆదివాసీ ప్రజల జీవితాలనే నాశనంచేసే కుట్రల్లో భాగస్వాములవుతున్నారు. ఒకవైపు 1/70 చట్టం సవరణపై, అల్యూమినియం ప్లాంట్ నిర్మాణానికి వ్యతిరేకంగా స్థానికంగా విద్యార్థి, ఉద్యోగ సంఘాలు ఉద్యమిస్తున్నా పెదవి విప్పని గిరిజన ప్రజా ప్రతినిధులు పోరాడే ప్రజలపైన పోలీసులను ఉసిగొల్పుతున్నారు.

1/70 చట్ట సవరణకే కంకణం కట్టుకున్న తెలుగుదేశం పార్టీ అధికారమెక్కింది మొదలు ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనేతర ప్రజానీకంపై యీ భూబదలాయింపు చట్టం శాపంలా తయారయ్యిందని ప్రచారానికి పూనుకుంది. చట్టాన్ని సవరించాలనే పేరుతో చట్టంలోని మౌలికాంశాన్నే ఎత్తేయ్యటానికి నిరంతరం కుట్రలు పన్నుతున్నది. ఎన్టీఆర్‌ను గద్దెదింపి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ప్రపంచబ్యాంకు ఏజెంటుగా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు రాష్ట్రాన్ని అప్పులతో తాకట్టు పెడుతున్నాడు. కార్మిక, కర్షక, విద్యార్థి, ఉద్యోగ, ఆదివాసీ ప్రజల వ్యతిరేక విధాలను కొనసాగిస్తున్నాడు. సామ్రాజ్యవాదులతో ఒప్పందాలలో భాగంగా ఆదివాసీ ప్రాంతాలలో నిక్షిప్తమైవున్న ఖనిజసంపదను సామ్రాజ్యవాదుల ఫ్యాక్టరీలకు అతి చౌకగా అమ్మేస్తున్నాడు. విశాఖ తూర్పుతీర ప్రాంతంలో గల బాక్సైటు నిల్వల వెలికితీతలోనే ఏజేన్సీ ప్రాంతం అభివృద్ధి ముడిపడివుందని, అల్యూమినియం ఫ్యాక్టరీతోనే గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా వుంటాయని తన సహజశైలిలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నాడు.

ప్రజాస్వామ్య ముసుగు ధరించిన చంద్రబాబు ప్రభుత్వం ఎన్నడూ కానరాని అడ్వయిజరీ కమిటీ (గిరిజన సలహా మండలి) మంత్రి మణికుమారి ఆధ్వర్యంలో 22 మంది ఎమ్మెల్యేలు విశాఖ ఏజన్సీ ప్రాంతాలైన చింతపల్లి, గూడెం, అరకు ప్రజల ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుందని, ప్రజల ఆమోదం వుందనే పత్రికా ప్రకటనలు యిచ్చారు. వాస్తవానికి ఒక్క ఆదివాసీ గ్రామం కూడా సందర్శించలేదు.

భారీ బందోబస్తుతో కేవలం గూడెం మండల కేంద్రంలో అడ్వయిజరీ కమిటీ మీటింగు పెట్టారు. ఆ సభలో బాక్సైటు గనుల త్రవ్వకాలను ప్రజలు వ్యతిరేకిస్తూ మాట్లాడితే, తుపాకులతో, పశుబలంతో మాట్లాడే స్వేచ్ఛను సైతం అడ్డుకున్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా వివిధ వర్గాల నిరసనలను లెక్కచేయకుండా తెలుగుదేశం ప్రభుత్వం సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు నెరవేర్చటానికే కంకణం కట్టుకుంది. చట్ట సవరణ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములైన కొంతమంది టీచర్లను సస్పెండు చేయడం, నక్సలైట్లతో సంబంధాలు ఉన్నాయని కేసులు బనాయించే కార్యక్రమానికి పాల్పడుతున్నది తెలుగుదేశం ప్రభుత్వం.

రాష్ట్ర జనాభాలో ఆరు శాతం వున్న ఆదివాసీ ప్రజల అభివృద్ధి గురించి తన విజన్ 2020 విధాన పత్రంలో ఏమాత్రం పేర్కొనని చంద్రబాబు ప్రభుత్వం గనుల త్రవ్వకాల పేరుతో ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించడానికి వున్న చట్టాలనే సవరించే ప్రయత్నాలకు ఒడిగడుతున్నది. 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల చేతుల్లో భూబదలాయింపు ఏ రూపంలో జరగడానికి, లీజుకిచ్చే అధికారం గానీ రాష్ట్ర ప్రభుత్వానికి లేదని స్పష్టంగా రూపొందించబడింది. చట్టంలోని ప్రధాన సారాంశంను ఎత్తివేసి గిరిజనేతరులు, బడా పెట్టుబడిదారులు సొమ్ము చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీనిస్తున్నది.

ప్రపంచంలోనే బాక్సైటు నిల్వలు 40 బిలియన్ టన్నులు వుండగా ఒక్క భారతదేశంలోనే 28.5 బిలియన్ టన్నులు (71%) నిక్షేపాలు ఉన్నవి. ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుతీర ప్రాంతం వెంబడి మరియు ఒరిస్సా రాష్ట్రంతో కలిపి 2500 మిలియన్ టన్నులు

వున్నాయి. మొత్తం తూర్పు తీర ప్రాంతంలో రెండు భాగాలుగా విభజించి అరకు, చింతపల్లిల్లో 570 మిలియన్ టన్నులు వున్నాయని గుర్తించారు.

అరకు భాగమైన గాలికొండ, రక్తికొండ, చిత్తంకొండలలో 55 మిలియన్ టన్నులు, చింతపల్లి విభాగంలోని సప్పర్ల, గూడెం, కాటమరాజు కొండలల్లో 515 మిలియన్ టన్నులు లోహ నాణ్యత గల బాక్సైట్ గనులున్నాయి. అల్యూమినియం కర్మాగారం ఏర్పాటుకు విస్తృత అవకాశాలకు భౌతిక పునాదిగా వున్న బాక్సైట్ 3 టన్నులకు ఒక టన్ను అల్యూమినియం తయారుకాగల సామర్ధ్యం కలిగి వుండడంతో సామ్రాజ్యవాదుల డేగకన్ను విశాఖ ఏజెన్సీ ప్రాంతంపై పడింది. దళారీ, ఐ.ఎమ్.ఎఫ్ ఏజెంటు అయిన చంద్రబాబు 4500 కోట్ల వ్యయమయ్యే అల్యూమినియం ప్లాంటు ప్రభుత్వపరంగా అసాధ్యమైందని, అందుకే ప్రైవేటు పెట్టుబడి తప్పనిసరి అని చెప్తూ గిరిజన సలహామండలి నాయకురాలు మంత్రి మణికుమారిని ప్రచారానికి ఉపయోగించుకుంటున్నాడు.

బాక్సైటు గనుల త్రవ్వకాలతో ప్రత్యక్షంగా దెబ్బతినేది స్థానికంగా నివసించే ఆదివాసీ ప్రజలే. సుమారు 177 గ్రామాల గిరిజన ప్రజల జీవితాలే ప్రశ్నార్ధం కాబోయే వినాశకర పరిణామాలకు, 1/70 చట్ట సవరణకు వ్యతిరేకంగా వివిధ రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు నిరసన ప్రదర్శనలు కొనసాగిస్తున్నాయి. తమ రాజకీయ లక్ష్యాలలో భాగంగా ఈ పార్టీలన్నీ, సంస్థలన్నీ ఉడతాభక్తితోనే గిరిజన ప్రజల పక్షం వహిస్తున్నాయి. కాని వాస్తవంగా ఈ రాజకీయ పార్టీలు, స్వచ్ఛందసంస్థలన్నీ సామ్రాజ్యవాదుల, దళారీ పాలకుల ప్రయోజనాలకే అంతిమంగా కట్టుబడి పనిచేసేవే.

అల్యూమినియం ఫ్యాక్టరీ పేరుతో 1/70 చట్టం వసరణ వ్యతిరేకోద్యమాన్ని వివిధ వర్గాల ప్రజలతో, మేధావులతో మన పార్టీ కార్యక్రమాన్ని చేపట్టింది. అడవి సంపద ఆదివాసీ ప్రజలకేనని, గ్రామగ్రామాన ప్రజలను చైతన్యపరుస్తూ బూర్జువా రాజకీయ పార్టీల, సంస్థల నాయకుల అసలు రంగును బైటపెడుతూ ప్రచారం చేయటం జరిగింది. గ్రామస్థాయి నుండి పంచాయితీ కమిటీల వరకు నిర్మాణయుతం చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు, బాక్సైటు త్రవ్వకాల ప్రభావిత గ్రామాల ప్రతినిధులతో ఏజెన్సీ వ్యాప్తంగా వివిధ ఐక్య వేదికల పేరుతో అల్యూమినియం ఫ్యాక్టరీకి, 1/70 చట్ట సవరణకు వ్యతిరేకంగా ప్రదర్శన జరిగినాయి.

### ఆగస్టు 10న గూడెంలో ర్యాలీ- 15న మన్యం బంద్ పిలుపు:

1/70 చట్టం సవరణకు, అల్యూమినియం ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా దళాల ఏరియాల్లో విస్తృత ప్రచార క్యాంపెయిన్ జరిగింది. గ్రామగ్రామాన, వారపు సంతలలో వాల్‌రైటింగ్స్, పోస్టర్లు, వాయిస్‌లు, బానర్ల ద్వారా, క్యాంపెయిన్ టీముల ద్వారా ప్రచారం చేసారు. కోరుకొండ యల్.జి.యస్. పరిధిలో ఆగస్టు 10న గూడెం మండల కేంద్రంలో ప్రదర్శన, సభ నిర్వహించారు. కుండపోతగా వర్షం కురుస్తున్నా, లెక్కచేయకుండా చుట్టుప్రక్కల 18 గ్రామాల నుండి 600 మంది ప్రజలు హాజరై, ప్రదర్శనలో, సభల్లో పాల్గొన్నారు. సంతకాలు సేకరించి, ఎం.ఆర్.వో.కు మెమొరాండం ఇచ్చారు. ఇదే ఏరియాలో, అర్.వి. నగర్‌లో మరో పెద్ద ప్రదర్శన, సభ జరిగింది. ప్రదర్శన సందర్భంగా, స్థానిక ఎం.ఎల్.ఏ., అడ్వయిజరీ కమిటీ సభ్యుడు ఎమ్.వి.వి.సత్యనారాయణ గడ్డిబొమ్మను నడిరోడ్డులో తగలబెట్టారు. ఈ సభలో 150 మంది మహిళలు, 850 మంది పురుషులు పాల్గొన్నారు. తాండవ ఎల్.జి.యస్. పరిధిలో 4 క్యాంపెయిన్ టీమ్‌లను ఏర్పాటు చేసి, గ్రామగ్రామాన ప్రచారం చేసారు. సంతకాలు సేకరించారు. ఆగస్టు 10న కొయ్యూరు మండల కేంద్రంలో ప్రదర్శన, సభ నిర్వహించాలని కార్యక్రమం తీసుకుని, క్యాంపెయిన్ ప్రజలకు పిలుపివ్వటం జరిగింది. అయితే, 10వ తేదీన పెద్ద ఎత్తున కుండపోతగా వర్షం మొదలుకావటంతో, ప్రజలు కదలటానికి ఇబ్బంది అయింది. అయినా 25 మంది వెళ్ళి ఎం.ఆర్.ఓ.కు సంతకాల సేకరణ పత్రాలు, వినతిపత్రం ఇచ్చారు.

### 1/70 చట్ట సవరణకు వ్యతిరేకంగా ఆగస్టు 15 నిరసన సభ :

బాక్సైటు గనుల త్రవ్వకాల పేరుతో చంద్రబాబు ప్రభుత్వం గిరిజనేతరుల ప్రయోజనాలను నెరవేర్చే 1/70 చట్ట సవరణ కుట్రను ఎండగడుతూ, ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజన, వివిధ వర్గాలకు పిలుపునిస్తూ ఆగస్టు 15 బూటకపు స్వాతంత్ర్య దినాన్ని బ్లాక్‌డేగా పాటించాలని మరియు మన్యం బంద్ పిలుపునిచ్చింది. విశాఖ ఏరియా కమిటీ పరిధిలో కోరుకొండ లోకల్ గెరిల్లాదళం, గూడెం మండలం శ్యామగడ్డ గ్రామంలో ఆగస్టు 15న 1/70 చట్ట సవరణ వ్యతిరేక దినంగా పాటిస్తూ సభ జరిపింది. సభ హాజరైన ప్రజలనుద్దేశించి ఏరియా కమిటీ సభ్యుడి ప్రసంగంతో ప్రారంభమైంది. 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్యం అనేది పాలకవర్గాలకు, ధనస్వాములకే దక్కిందని, సామ్రాజ్యవాద దోపిడీ అంతంకాలేదని అవి మరింత క్రూరమైన దోపిడీ విధానాలను అమలుచేస్తున్నాయని వక్తలు తమ ప్రసంగాలలో నొక్కిచెప్పారు. ఇప్పటికీ దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆదివాసీ ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించబడలేదని, రోజురోజుకు మరింత దిగజారుతున్నాయని, దేశ పాలకులు సామ్రాజ్యవాద బంట్లుగా మారి నూతన ఆర్ధిక విధానాలతో ప్రపంచబ్యాంకు విషమ షరతులకు తలొగ్గి అమలుచేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు పాలన మరింత దోపిడీ విధానాలను కొనసాగిస్తూ పోరాడే ప్రజలపై నిరంతరం అణచివేత కొనసాగిస్తున్నదని, అందులో భాగమే 1/70 చట్ట సవరణ పేరుతో అల్యూమినియం ప్లాంట్ వ్యతిరేక ఉద్యమాల పై నిర్బంధాన్ని కొనసాగిస్తున్నదని వక్తలు ప్రసంగించారు. పాలకుల దోపిడీ విధానాలకు, 1/70 చట్ట సవరణకు వ్యతిరేకంగా పోరాడాలని, ఆదివాసీ ప్రజలకు సమైక్య పోరాటమే సరైన మార్గమని ముగిస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభ ముగిసింది.

**డిమాండ్లు :**

1. 1/70 భూబదలాయింపు చట్టాన్ని యధాతథంగా అమలుపర్చాలి.
2. ఆదివాసీ ప్రజలకే అటవీ సంపదపై సర్వహక్కులు.
3. ఆదివాసీ ప్రాంతాల్లో బాక్సైట్ త్రవ్వకాల పేరుతో జరుగుతున్న మైనింగ్‌ను నిలిపివేయాలి.

**నినాదాలు :**

* అల్యూమినియం మాకొద్దు! కూడు, గుడ్డ కావాలి !!

* ఆకుపైన, అడవి పైన సర్వహక్కులు మావే !
* మంత్రి మాటలకు మోసపోవద్దు !
మన్యంపై అధికారం కోల్పోవద్దు !!

## శ్రీకాకుళం డివిజను

**భూపోరాటం :**

ఒరిస్సా రాష్ట్రం రాయగడ జిల్లా గుణుపూర్ బ్లాక్‌లోని గొట్టబద్ర పంచాయితీలోని జగదీష్, సాహు బ్రాహ్మణ భూస్వాములు. ఆదివాసీల భూములను 60 ఎకరాలు అన్యాక్రాంతంగా గత 30 సంవత్సరాల క్రితం కాజేశాడు. ఈ భూములను కుండగుత్త (కౌలు) భాగానికి (పాలుకు) యిచ్చి అనుభవిస్తున్నారు. శ్రీరాంపురం, తోటగూడ ఆదివాసీ ప్రజలు మా భూములు మాకే చెందాలని, భూపోరాట కమిటీల్లో సంఘటితమై భూపోరాటానికి సిద్ధపడ్డారు. 15, 20 మందితో రెండు గ్రామాల్లో భూపోరాట కమిటీలు మరియు ఉమ్మడి కమిటీ ఐదుగురితో ఏర్పడింది. ఈ కమిటీ నాయకత్వంలో దాదాపు భూమిపై దిగేకంటే ముందు ఆరు మాసాల నుండి విస్తృతంగా ప్రచారం చేశాం. పోస్టర్లు, పేపర్ స్టేట్‌మెంట్లు, చుట్టు ప్రక్కల గ్రామాల్లో పది మందితో ఐదు రోజులు రెండు సార్లు క్యాంపెయిన్ నిర్వహించాం. దీని ద్వారా విస్తృతంగా ప్రచారం జరిగింది. 2000 జూన్ నెలలో భూములపై దిగి, 60 ఎకరాల్లో దాదాపు 20 ఎర్రజెండాలు ఎగురవేశారు. తర్వాత 40, 50 మంది స్త్రీ పురుషులు 30 నాగళ్ళతో, కత్తులు, గొడ్డళ్ళు, పారలు పట్టుకుని భూములు దున్నారు. సమిష్టిగా 20 బస్తాలు వరి విత్తనాలు వేసి భూమినంతా సాగుచేయడంలో నిమగ్నమయ్యారు. భూస్వాములు పోలీసుల అండతో గ్రామానికి వచ్చి ప్రజలను బెదిరించారు. ఈ విధంగా యీ మొత్తం కాలంలో నాలుగైదు సార్లు గ్రామాలకు వచ్చి ప్రజల్ని భయపెట్టి, కేసులు పెడతామని హెచ్చరించారు. భూమిపై ఎగురవేసిన ఎర్రజెండాలు తొలగించారు. ప్రజలు సంఘటితంగా ఉద్యమిస్తూ గ్రామానికి వచ్చే పోలీసులను నిలదియ్యడం, పోలీసులముందే భూమిపై నాగళ్ళు కట్టి దున్నారు. ఎవరిని అరెస్టుచేసినా అందరూ పోలీసు స్టేషన్‌కు వెళ్ళాలనే నిర్ణయంతో నిర్భయంగా నిలబడ్డారు. భూస్వాములు కొంతమందిని ప్రోత్సహించి విత్తనాలు వేసిన భూములను దున్నించారు. పోరాట భూములను దున్నినవారిని భూపోరాట కమిటీ సభ్యులు వాళ్ళ నాగళ్ళు విప్పివేసి సీరియస్‌గా హెచ్చరించారు. ఈ పరిస్థితి చూసి పార్టీ పేరుతో భూస్వాములను హెచ్చరిస్తూ, భూస్వాముల భూములను దున్నినవారిని విరమించుకోవాలని పోస్టర్లు, లెటర్ల ద్వారా ప్రచారం చేసి హెచ్చరించాం. ఇప్పుడు మొత్తం భూమి రెండు గ్రామాల ప్రజలు సాగుచేసుకుంటున్నారు.

**పాందాలై - ఖండనలకు వ్యతిరేకంగానై - రద్దు కొరకు పోరాటం :**

శ్రీకాకుళం డివిజన్‌లోని కొండబారెడి దళం ఏరియాలో 1999 సెప్టెంబరు నుండి ఫాయిదాలు - ఖండనలు తగ్గించాలని షావుకార్లతో పోరాటం ప్రారంభించాం. కురుపాం మండలంలో పెద్దగొత్తిలి, జి. శివడ, వలసబల్లేరు, లంకజోడి గ్రామాల వ్యాపారస్తులు అప్పులిచ్చి అధికమొత్తంలో పంటలను పాయిదాల - ఖండనల పేర కాజేస్తున్నారు. వంద రూపాయలిచ్చి (వరినాట్ల టైమ్‌లో) నాలుగైదు మాసాల తరువాత ధాన్యం కోతలు కోసిన వెంటనే వంద రూపాయలకు ఆరు కుంచాల ధాన్యం పాయిదాగా యివ్వాలని మరియు 200 యిచ్చి 30, 35 కుంచాల ధాన్యం ఖండనగా యివ్వాలని రైతులతో ఒప్పించుకుని తీసుకుంటున్నారు. ఆ రకంగా వ్యాపారస్తులు నూటికి నూటా యాభై శాతం వడ్డీని వసూలుచేసుకుంటున్నారు. పాయిదా అంటే అసలు మొత్తం యిస్తూ, వడ్డీ కింద పంటను యివ్వడమే పాయిదా. ఖండన అంటే తీసుకున్న డబ్బు మొత్తానికి నిర్ణయించిన మొత్తం పంట రూపంలో తీసుకోవడమే ఖండన. ఇది అసలు విలువ కంటే చాలా ఎక్కువగా వుంటుంది. షావుకార్లు రైతాంగం వద్ద దోచుకుంటున్న పద్ధతి :

- 200 రూ॥ల పాయిదాకు 6, 7 కుంచాల ధాన్యం; ఒక బస్తా ధాన్యం ఖండనగా దోచుకుంటున్నారు.
- 100 రూ॥ల పాయిదాకు ఐదు కిలోల పసుపు; 15, 20 కిలోలు ఖండనగా లాగేస్తున్నారు.
- 100 రూ॥ల పాయిదాకు 3, 4 కుంచాల కందులు; ఇంతకంటే పెద్దమొత్తంలో ఖండనగా గుంజుతున్నారు.
- పై పద్ధతుల్లో అప్పులు యిస్తూ ఆరేడు నెలల కాలానికి పెద్దమొత్తంలో నిక్కష్ట దోపిడీని కొనసాగిస్తున్నారు.

ఈ అధిక పాయిదాలు, ఖండనలకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకుని పాయిదా వంద రూ॥లకు నాలుగు కుంచాల ధాన్యం తీసుకోవాలని, ఖండన 200 రూ॥లకు 25 కుంచాల ధాన్యం తీసుకోవాలని డిమాండు చేస్తూ ఏరియావ్యాప్తంగా 40 పోస్టర్లు, మరియు ఖండనల, పాయిదాల దోపిడీని బహిర్గతపరుస్తూ గోడపత్రిక 'సిక్కోలు' పిలుపును వేయడం జరిగింది. అలాగే ఏరియాలో వడ్డీ వ్యతిరేక గ్రామస్థాయి పోరాట కమిటీలు ఎనిమిది ఆయా గ్రామాల ఉమ్మడి కమిటీ కామ్రేడ్స్ దాదాపు ఆరు, ఏడు గ్రామాల్లో రోజా రాత్రిపూట ఐదు రోజులు క్యాంపెయిన్ చేశారు. దీని ద్వారా ఏరియాలో బాగా ప్రచారం జరిగింది. మనం పోస్టర్లలో వ్యాపారస్తుల పేర్లు రాసి, వాళ్ళ దోపిడీ శాతాన్ని ఏరియాలో కొన్ని ఉదాహరణలు చూపిస్తూ పోస్టర్లు వేశాము. ప్రజలు వ్యాపారస్తులకు వ్యతిరేకంగా సంఘటితపడడంతో దిగివచ్చిన వ్యాపారస్తులు, పార్టీ, సంఘం నిర్ణయించిన రేట్ల ప్రకారం తీసుకోవటానికి ఒప్పుకున్నారు. అవి:

- 100 రూ॥ల ఫాయిదాలు 3, 4 కుంచాల ధాన్యాన్ని 6, 7 నెలల కాలానికి; ఖండనగా 25 కుంచాల ధాన్యాన్ని మాత్రమే యివ్వాలనీ;
- పసుపు కైతే, 100 రూ॥ల పాయిదాకు రెండున్నర కిలోలు 6, 7 నెలల కాలానికి; ఖండన కింద 6, 7 కిలోలు యివ్వాలనీ;
- కందులకు, 100 రూ॥ల పాయిదాకు రెండు కుంచాల కందులు (6, 7 నెలల కాలానికి); 6 కుంచాలు ఖండన కింద యివ్వాలని నిర్ణయమైంది.

ఈ పోరాటాన్ని తిరిగి సమీక్షించుకుని సనాతన ఫ్యూడల్ నిక్కష్ట దోపిడీని రూపుమాపాలని పాయిదాలు, ఖండనలు పూర్తిగా రద్దుకావాలనే డిమాండుతో ప్రజలను సంఘటితపర్చాము. ఈ పోరాటంలో సంఘాలు, ప్రజలు 400 మంది ఐదు గ్రామాలకు

చెందిన 20 మంది షావుకార్లను పిలిచి బహిరంగ సమావేశం జరిపాము. షావుకార్ల దోపిడీ పద్ధతిని, వారు రాసుకున్న పద్దుల్లో జరిగే మోసాల్ని ఎండగట్టాం. ప్రజలు స్వయంగా షావుకార్ల దోపిడీ ఏయే పద్ధతిలో కొనసాగుతుందో మాట్లాడారు. సీమకాటాల ద్వారా పంటలను కొంటున్నప్పుడు అధికంగా తూకం వేసుకుని పట్టుకెళ్ళేది, మూడు రకాల కుంచాల ద్వారా (మూడు కిలోలది, నాలుగు కిలోలది, ఐదు కిలోలది) జరిగే మోసాన్ని, చిన్న మొత్తాల్లో రేట్ల తేడా చూపి దినుసులు కొనుగోలుచేస్తున్నదానిని, ఏజెన్సీ రేటుకి, మార్కెట్ రేటుకి అధిక వ్యత్యాసంతో కొనుగోలు చేస్తున్న షావుకార్ల మోసాన్ని ప్రజలు బహిర్గతపర్చారు. అప్పులు యిచ్చి తీసుకుంటున్న అధిక వడ్డీలను కూడా ప్రజలు వ్యతిరేకించారు.

దీన్నంతా చర్చించి అప్పులు యిచ్చే షావుకార్లు ఎంత వడ్డీ వుండాలనేది; ఏజెన్సీకీ, బయట మార్కెటు రేటుకీ (పంట కొనుగోళ్ళ విషయంలో) ఎంత వ్యత్యాసం వుండాలనేది, యీ క్రింది విధంగా డిమాండు చేశాం.

1. 100 రూ॥ల అప్పుకు ఒక నెలకు 3 రూ॥ల వడ్డీ తీసుకుని పాయిదాలు, ఖండనల రద్దు.
2. సీమకాటాలు, కుంచాలు నిషేధం. పెద్ద కాటాల ద్వారా పంట కొనాలి.
3. ఏజెన్సీకి బయట మార్కెట్‌కి అర్ధ రూపాయి నుండి ఒక రూపాయి వరకు తేడాతో కొనుగోలు చేయాలని, సమావేశం నిర్ణయించింది. దీనికి, ఆదివాసీ రైతుకూలీ సంఘం నిర్ణయించిన ప్రకారం వ్యాపారం కొనసాగిస్తామని షావుకార్లు ఒప్పుకున్నారు.

కొండబారెడి ఏరియాలో పాయిదాల-ఖండనల పేర ఇతర పంటలు (పసుపు, కందులు, చింతపండు) ను కూడా వ్యాపారస్తులు తీసుకుంటున్నారు. వీటి విషయంలో కూడా దళం, వడ్డీ వ్యతిరేక పోరాటకమిటీ విస్తృతంగానే ప్రచారం చేశాయి. షావుకార్లను లొంగదీసుకున్న ప్రభావం బాగాపడి పూర్తిగా అన్ని పంటలకు కూడా తగ్గించుకోవాలనే ఉత్సాహంతో ప్రజలున్నారు.

**బారెడి జీడితోట పంట స్వాధీనం :**

1999 నుండి ఒరిస్సా రాష్ట్రం రాయగడ జిల్లా గుణుపూర్ బ్లాక్‌లోని జగన్నాధపురం పంచాయితీలోని చిన్నబారెడి గ్రామంలో విశాఖపట్నానికి చెందిన పృధ్వీరాజ్ అనే భూస్వామికి 90 ఎకరాల భూమి వున్నది. ఇందులో 40 ఎకరాల జీడిమామిడి తోట వున్నది. గతంలో యీ భూములన్నీ చిన్నబారెడి పరిసర గ్రామాల ఆదివాసీలవి.

ఈ జీడితోటల్లోకి ప్రజలను కదిలించి పంట స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో పరిసర గ్రామాలైన చిన్నబారెడి, జామగూడ, తుమ్మైమానుగూడ, వెలగమానుగూడ గ్రామాల్లో 15 నుండి 20 మందితో గ్రామ స్థాయి పంట స్వాధీన కమిటీలు ఏర్పాటు చేసుకుని పంట స్వాధీనానికి సిద్ధమయ్యారు. గత సంవత్సరం 1999 మే నెలలో నాలుగు గ్రామాల ప్రజలు సుమారు 200 మంది పంట స్వాధీనం చేసుకున్నారు. ప్రజల సంఘటిత శక్తిని చూసి భూస్వామి వెనక్కి తగ్గాడు.

ఈ పోరాట కొనసాగింపులో భాగంగా 10.4.2000 నాడు దళ నాయకత్వంలో ఇదే గ్రామాలకు చెందిన వంద మంది ప్రజలు పంట స్వాధీన కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోసారి సుమారు పది గ్రామాలకు చెందిన 400 మంది ప్రజలు పంటను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పంట విలువ సుమారు యాభై వేల రూపాయలు వుంటుంది.

భూస్వామి దగ్గరి నుండి పంట లీజుకు తీసుకున్నవారికి నచ్చజెప్పి ఈ భూమిపై సర్వహక్కులు ప్రజలకే వున్నాయని, ఈ లీజు చెల్లదని తెలియజేస్తూ వారిని భూమి నుండి వెళ్ళగొట్టి ప్రజలు పంట స్వాధీనం చేసుకున్నారు. తోటల్లో పని కోసం వచ్చిన కూలీలకు కూడా నచ్చజెప్పి పంపించారు. పంట స్వాధీనంతో ఉత్తేజం పొందిన ప్రజలు భూమి స్వాధీనం కోసం సిద్ధపడుతున్నారు. ఈ పోరాటం ద్వారా భూమిలేని పేద ప్రజల్లో మంచి ప్రభావాన్ని కల్గించింది.

**బానదూళి పెత్తందారి నుండి పట్టాలను స్వాధీనం చేసుకున్న ఆదివాసీలు :**

ఒరిస్సా రాష్ట్రంలోని మల్కన్‌గిరి జిల్లా గుమ్మ బ్లాకు ఏరియాలో బానధూళి గ్రామ పెత్తందారు, రైతులు అడవి నరికి సాగుచేసుకుంటున్న భూమిని ప్రభుత్వం సర్వేచేసి పట్టాలు యిచ్చారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆరుగురి పట్టాలను ఊరి పెత్తందారు తన వద్ద పెట్టుకుని ఆ భూమికి కూడా నాకే పట్టా వుందని వారిని భూమి విడిచిపెట్టాలని బెదిరించి ఆక్రమించుకున్నాడు. మరొకప్రక్క రైతులు భూములు లేక అరకొరగా వున్న భూములు పండక ఆకలితో అలమటిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ గ్రామ ప్రజలు దళాన్ని కలిసి సమస్యను ముందుకు తెచ్చారు. అయితే దళం, ప్రజలు కలిసి ప్రజా పంచాయితీ నిర్వహించగా దళం సమక్షంలో ప్రజలు ఊరి పెత్తందారిని పిలిచి విచారించగా, ఎవరి పట్టాలుగానీ, భూములుగానీ తన వద్ద లేవని గ్రామస్థులను దబాయిస్తుండడంతో, ఆగ్రహించిన రైతులు తిరగబడడానికి సిద్ధమవ్వగా లొంగివచ్చి ఆరుగురు రైతుల పట్టాలను, భూమిని అప్పజెప్పడానికి ఒప్పుకున్నాడు.

**పోలీసు ఏజెంటు టి.కె. చౌదరి గెరిల్లాదళం చేతిలో ఖతం :**

శ్రీకాకుళం జిల్లా మందసా మండలం బుడార్సింగ్ గ్రామ పెత్తందారు, పోలీసు ఏజెంటు అయిన టి.కె. చౌదరిని ముగ్గురితో కూడిన గెరిల్లాదళం మార్చి 9, 2000 నాడు మట్టుబెట్టింది. వీడు 1990 నుండి మన పార్టీకి వ్యతిరేకంగా వుంటూ పార్టీ రహస్యాలను, సంఘ నాయకుల వివరాలను ఎప్పటికప్పుడు పోలీసులకు తెలియజేసేవాడు. మరికొంతమందిని కూడా ఏరియాలో పోలీసు ఇన్‌ఫార్మర్లుగా తయారుచేసుకున్నాడు. చుట్టుప్రక్కల గ్రామాల్లో కార్యక్రమాలను యాక్టివ్‌గా చేస్తున్న ఆర్.వై.ఎల్. కార్యకర్త కా॥ సుభాష్‌ను వీడు, వీడితోపాటు మరికొందరు కలిసి పోలీసుల అండతో చాలా దారుణంగా హత్యచేశారు. అలాగే కంతిగాం గ్రామంలోకి వెళ్ళి ప్రజలకు మందులు యిచ్చి తిరిగి క్యాంపు దగ్గరకు వస్తున్న యిద్దరు కామ్రేడ్స్‌ను వీడిచ్చిన సమాచారంతో పోలీసులు అతి సమీపం నుండి కాల్పులు జరిపి హత్యచేశారు. వీడిని ఈ పనులు మానుకొమ్మని గతంలో కూడా పెద్దయెత్తున ప్రచారం చేసినప్పటికీ వీడి పద్ధతుల్లో మార్పు రాకపోవడంతో ముగ్గురితో కూడిన గెరిల్లాటీమ్ వీడిని ఖతం చేసింది. ❑

**బీహార్**

# రాజ్యాన్ని ధిక్కరించి స్వచ్ఛంద శ్రమశక్తితో ఆనకట్ట నిర్మించుకున్న పలామూ ప్రజలు

ఋతుపవన వర్షాలకంటే ఎక్కువ నిరీక్షించవలసినవి భారత సంక్షేమ రాజ్య విధానాలని పూర్తిగా అర్థం చేసుకోవటానికి, బీహార్‌లోని పలాము కరువు పీడిత ప్రజలకు 53 సం॥లు పట్టింది. ఇక మార్పుకోసం, వారు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడలేదు; బదులుగా వాళ్ళే కార్యం నెరవేర్చారు. ఎప్పటికంటే ఎక్కువ నిర్ణయాత్మకంగా, చేతుల్లో పారలు, తలలమీద మట్టి, పెద్ద బండరాళ్ళతో, స్త్రీ పురుషులు, పిల్లలు, వృద్ధులు రాత్రింబవళ్ళు ప్రకృతితో కుస్తీ పట్టారు.

రెండు సం॥ల పాటు ప్రజలు శ్రమ ఫలితంగా నిరుపయోగమైన ఎండిపోయిన భూముల్లోకి మిలియన్ గాలన్ల నీటిని పంపగల అద్భుతమైన చెక్‌డ్యామ్ వునికిలోకి వచ్చింది. మరోవైపు భీతిల్లిపోయిన ప్రభుత్వం మందలకు మందలు పోలీసు మూకను దింపి భయోత్పాతం సృష్టించి, చెక్‌డ్యామ్ ప్రారంభోత్సవాన్ని విఫలం చేయడానికి జిల్లా అంతటినీ మూసి వేసింది.

బీహార్, పలాము జిల్లా గర్వాలో వివాదాస్పదమైన బెల్దాహ డ్యామ్ దగ్గర జూలై 5 ఒక విశిష్ట దినమైంది. అది ఉత్కంఠ భరితమైన దృశ్యం.

ఆ దృశ్యం పరిసరాలను ఉత్తేజ పరుస్తోంది. పరిస్థితి ఉద్రిక్తంగా వుంది. జిల్లా యంత్రాంగం అంతకు మూడు రోజుల క్రితమే ప్రారంభోత్సవాన్ని తానడ్డుకోబోనంటూ ప్రకటించింది. అయినప్పటికీ, ఈ ప్రకటన చేసిన మరుసటి రోజే పాలనా యంత్రాంగం తీవ్ర చర్యకు సిద్ధమైంది.

''ఇది నక్సలైట్లు నిర్మించిన డ్యామ్, దీని ప్రారంభోత్సవానికి మేము ఎప్పటికీ అనుమతించం'' అని జిల్లా అధికారులు గొంతు చించుకున్నారు. ఏ వాహనాలను తనిఖీ చేయకుండా, ఏ ప్రవేశ మార్గాలను మూసివేయకుండా, శంఖు స్థాపనారాళ్ళను తొలగించకుండా వారు వదిలిపెట్టలేదు. డ్యామ్ ప్రదేశాన్ని చేరుకునే నిషిద్ధ పీపుల్స్‌వార్, వారి సానుభూతిపరులకు అన్ని అడ్డంకులు కల్పించబడ్డాయి. గర్వాకు కొత్తగా నియమితుడైన ఎస్.పి. సుధాంశుకుమార్‌కి ప్రభుత్వం తరపున తానేం చేయాలన్న విషయం బాగా తెలుసు. ప్రభుత్వపు స్వంత ప్రత్యేకాధికారమైన అభివృద్ధి కార్యక్రమాలను నక్సలైట్లు చేపట్టడాన్ని ఎవరయినా ఎలా అనుమతిస్తారు? ఇదెంత అవమానం అని అధికారులు ఆశ్చర్య పడ్డారు.

డామ్‌ని చేరడానికిగాను ముందుకు కదిలే ధైర్యం చేసినవాళ్ళను నిర్బంధించడానికి పాలకులు సమయం వృధా చేయలేదు. జూలై 4న మంఝియావ్ పోలీస్ స్టేషన్ క్రిందికి వచ్చే డ్యామ్ ప్రదేశానికి సమీపంలో వున్న గ్రామం దగ్గర ఐదుగురు ప్రజల్ని గర్వా పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ వ్యతిరేక దాడులు చేయడానికి కుట్ర పన్నినందుకు ఐ.పి.సి. సెక్షన్ 21ఎ, కొత్త నేర చట్ట సవరణ యాక్ట్-17 కింద వారికి వ్యతిరేకంగా కేసులు మోపబడ్డాయి. వారిలో ఒకడైన ఏ.ఐ.పి.ఆర్.ఎఫ్.కు చెందిన సచ్చిదానంద ప్రఖ్యాత డ్యామ్ ప్రాంతం నుండి వెనుదిరిగి పోతున్నపుడు కూడా తాను ఉత్సాహంగా నవ్వుతూనే వున్నాడు.

మరుసటి దినం జూలై 5. ఏర్పాట్లు పూర్తి కావటంతో ప్రారంభోత్సవానికి నిర్ణయించిన రోజు. కానీ అప్పటికే, డ్యామ్ ప్రదేశాన్ని చుట్టుముట్టి పోలీసులు పొజిషన్లు తీసుకున్నారు. భీతి చెందిన వందలాది గ్రామస్థులు కొండల మీదికి తప్పుకున్నారు. కొందరు తలుపులు మూసుకుని వాళ్ళ ఇండ్లలోనే వున్నారు. ఆ ఉద్రిక్త ప్రాంతం చూడటానికి ఒక్కరూ ధైర్యం చేయలేదు. ఎల్లెడలా ఉత్కంఠ. అయితే సమయం గడచిపోయింది సాయంత్రం అయింది. వెనుదిరిగి పోయే ముందు పాలకులు తమ విజయం ఖాయమంటూ విర్రవీగారు. స్టేజి విరగ్గొట్టారు. టెంట్ లాగి పారేశారు. బొంగులు పీకేసి, జెండాలు, బ్యానర్లు చింపేసి, వాళ్ళ శక్తి కొద్దీ లూటీ ప్రారంభించారు.

ఆ తర్వాతే ఊహించని సంఘటన జరిగింది. ప్రజలు తమ అసలు శక్తిని ప్రదర్శించారు. కొండలమీది కొన్ని మూలల నుంచి పోలీసులకు వ్యతిరేకంగా ఎవరో నినాదాలు చేశారు. వెనువెంటనే యాదృచ్ఛికంగా, వందలమంది మిన్నుముట్టిన నినాదాల హోరులో కలిశారు. చుట్టుపక్కలున్న మూడు గుట్టల పైనుంచి నినాదాలతో సుమారు 2000 మంది గుమికూడి క్రిందికి వచ్చి, డ్యాం ప్రాంతంలో బైఠాయించారు. నినాదాల ప్రతిధ్వని, పోలీసులు చావు భయంతో కంపించిపోయేలా నాటకీయ ప్రభావాన్ని కలగజేసింది. ఏదేమైనా అటువంటి 'భయంకరమైన నక్సలైట్ల కోటలో' రాత్రిపూట నిలబడటం పోలీసులకు క్షేమం కాదు. లూటీ చేసిన వాటిని అలాగే వదిలేసి గొప్ప భయంతో దౌడు తీశారు.

నిస్సహాయమైన పోలీసుల పరుగుచూస్తుంటే, ప్రజలు ఇక ఆగలేక పోయారు. వారు గుట్టలమీది నుంచి త్వరగా కిందికి వచ్చి, ప్రారంభోత్సవానికి వెంటనే అవసరమైన ఏర్పాట్లు కొన్ని చేశారు. హర్కుసింగ్ హర్వార్ అనే 'సమితి' సభ్యుడు, రివాజుగా డ్యామ్ ప్రారంభానికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాడు. అతడు రిబ్బన్ కత్తిరించగా, అత్యంత ఉత్సాహంతో రెండువేల జన సందోహం చప్పట్లు చరిచి, ఆనందంతో కేకలు పెట్టారు. మిఠాయిలు పంచిపెట్టారు. డ్యామ్ తలుపులు తెరిచారు, నీరు క్రిందికి ప్రవహించింది. జనం నాట్యం చేశారు. అంతటా పండుగ చేసుకున్నారు.

బెల్దాహ్ డ్యామ్ ఇప్పటికీ పాక్షికమైన రహస్యంగానే వుంది. ఈ విశిష్టమైన ఆలోచన ఎవరిది, ప్రభుత్వాన్ని, అనేకులను కలవరపరుస్తూ ఎలా నిర్మించబడింది. అంటే ''లోగోం నే మిల్‌కర్ బనాయాహై'' (ఇది ప్రజలు నిర్మించింది). ఇక్కడ ప్రతినోటా ఇదే మాట. ప్రతి విషయంలో, ప్రచార క్యాంపెయిన్‌కు, చందాలు పోగుజేయడానికి, 15 గ్రామాల నుండి 'శ్రమదానం' (ఉచిత శ్రమ) కూడగట్టడానికి

పరుగులు పెట్టిన ''సించాయ్ సంఘర్ష్ సమితి'' (సాగునీటి పోరాటకమిటీ) కే ఈ ఖ్యాతి చెందుతుంది.

మంఝియావ్ బ్లాక్‌కి చెందిన 4 పంచాయితీలలోని 17 గ్రామాలు ఈ డ్యామ్ నుండి లబ్ది పొందుతాయి. ఇప్పటి వరకు నిస్సారంగా వున్న విస్తారమైన ఎడారి భూములకు ఇది నీరు పారిస్తుంది. విష్ణుపురా నుండి డ్యామ్ ప్రదేశం వరకు గల దారి వెంబడి ఇప్పటికే ఈ చిహ్నాలు కన్పిస్తున్నాయి. బంజారీ, ఆదర్, సెమ్రీ గ్రామాల భూములు నీళ్ళతో తడిసి, వరినాట్లు మంచి ఊపుమీద వున్నాయి.

గ్రామస్థుల పేరొక్కటి అడక్కపోయినట్లైతే, తమ డ్యామ్ కథ చెప్పడానికి గ్రామస్థులు ఆసక్తిగా వున్నారు. వాళ్ళను మీరు నమ్మినట్లైతే, భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో సంవత్సరాల తరబడి పనిచేసిన అనుభవంతో నమూనా గీయటంలో, నిర్మాణ పనిలో గొప్ప నైపుణ్యాన్ని సంపాదించిన అనుభవజ్ఞులైన తాపీ పనివాళ్ళు అక్కడ వాళ్ళ మధ్య వున్నారు. ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మించిన డ్యామ్‌ని చూస్తే ఎవరయినా ఆశ్చర్యపోతారు. గర్వా ఎస్.పి. సైతం ఒకసారి ఒక ఇంజనీర్‌తో వచ్చి ముఖ్యంగా అదనపు నీరు తప్పించే విధానం చూసి ఆశ్చర్యపోయాడని రిపోర్ట్. ఉచితశ్రమతో కలుపుకుని మొత్తం విలువ 20 లక్షలు వుంటుందని అనధికార రిపోర్టులు చెపుతున్నాయి. 20 రోజులపాటు సాగిన 'శ్రమదానం'లో డ్యామ్ నుండి అన్ని గ్రామాలకు చెందిన ప్రతి వయోజనులూ లబ్ది పొందారు. అదనపు శ్రమకు ప్రతి ఒక్కరికి న్యాయమైన వేతనాలు చెల్లించబడ్డాయి. ఒక్కొక్క కుటుంబం ఎంత మొత్తం భూమి కలిగి వున్నారనేదాని ప్రకారం చందాలు పోగుచేశారు.

రెండు సం॥ల పాటు ప్రజల పాట్లు అన్నీ ఇన్నీ కావు. పోలీసులు నిరంతరం వాళ్ళను వేధించారు. అధికారులు మాటిమాటికీ డ్యామ్ ప్రదేశాన్ని చూడటానికి వచ్చారు, కార్యక్రమాలు తనిఖీ చేశారు. పనిచేసేచోట స్త్రీ పురుషుల్ని ప్రశ్నించారు, పని ఆపించడానికి భయపెట్టడం సైతం చేశారు. డ్యామ్ వెనుక ఎవరున్నారనేది బయటపెట్టడానికే ఈ నిస్సహాయ ప్రయత్నాలన్నీ. పోలీసుల్ని సంతృప్తి పరచడానికి ప్రజలు కొన్ని రోజులు పని ఆపటం, తిరిగి మళ్ళీ ప్రారంభించటం చేశారు. పోలీసుల కోపాన్ని తప్పించుకోవటానికి అనేక రాత్రులు సైతం పనిచేశారు. డ్యామ్ నిర్మాణంలో పీపుల్స్‌వార్‌కి నేరుగా సంబంధం వుందని జిల్లా యంత్రాంగం గట్టిగా అనుమానించింది. ప్రజల విషయానికొస్తే, నిజమైన విప్లవ, ప్రజాస్వామిక, సంస్థ ఏదైనా పీడితులైన పేద ప్రజల శక్తిపై నమ్మకముంచి వారికోసం పనిచేయడాన్ని ప్రజలు స్వాగతిస్తారు. జార్ఖండ్ మజ్దూర్ కిసాన్ సంగ్రామ పరిషత్‌లో అటువంటి సంస్థను వాళ్ళు చూశారు కావచ్చు, వారి ఏరియా ఇన్‌ఛార్జ్, అతి సాధారణంగా కన్పించే యువకుడు కుందన్, బెల్దాహా డ్యామ్ క్యాంపెయిన్ అంతటా కేంద్ర పాత్ర పోషించాడు.

ఏ రకంగా చూసినా వందల ఎకరాల వట్టిపోయిన భూములకు ఇప్పటికే నీటి పారుదల ప్రారంభించిన తమ స్వయం నిర్మితమైన డ్యామ్ గురించి, నిర్లక్ష్యానికి గురైన పేద ప్రజలు నిజంగా గర్వపడుతున్నారు. మొత్తంమీద కొత్త జీవితాన్ని పొందారు. అనేక కష్టాలు, గొప్ప పోరాటం తరువాత వాళ్ళు సాధించిన దానితో వాళ్ళ సంతోషం రెట్టింపయింది. ఫలితంగా, ఆయా కాలాల్లో పనులు వెతుక్కుంటూ, మధ్య బీహార్‌లోని మగధ్, భోజ్‌పూర్ ప్రాంతాలకు ఇకమీదట పోయేది వుండదు. ఒక కల వాస్తవంలోకి మారినట్లు కన్పిస్తున్నది.

కానీ, మరోవైపు ప్రజల చేతుల్లో (వాస్తవంలో నక్సలైట్ల చేతిలో) ఓటమిని ఒప్పుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. రివాజుగా డ్యామ్ ప్రారంభోత్సవం జరిగిన మరుసటిరోజే (ఇది ప్రభుత్వాన్ని నేరుగా చూచిపెట్టికొట్టిన దెబ్బలాంటిదే) ఆ ప్రాంతంలో పోలీసుల అణచివేత చర్యలు ఎక్కువయ్యాయి. ఇంచుమించు ప్రతిరోజు డ్యామ్ ప్రదేశంలో పోలీసులు గస్తీ తిరిగారు; పేద గ్రామస్థుల్లో అంతటా భయోత్పాతాన్ని సృష్టించారు. పోలీసుల కంటబడేందుకు కూడా ముందుకు రానంతగా ప్రజల్ని చాలా భయపెట్టారు. నెలరోజుల తర్వాత కూడా డ్యామ్ ప్రదేశం దగ్గర పోలీసులు వరుసలో వెళ్తుంటే, గ్రామస్థులు వాళ్ళ దృష్టిలో పడకుండా పరిగెత్తుతుండటం, ఈ విలేకరి చూశాడు.

''పోలీసుల ఘోరాల్ని ఎదుర్కోవడానికి మేము సిద్ధంగా వున్నాం. కానీ మేము డ్యామ్ తయారు చేస్తాం'', అని ఆ మధ్యాహ్నం భానుప్రతాప్ చెప్పాడు. మూడు గంటల తరువాత, అతని గ్రూపుమీద పోలీసులు విరుచుకుపడి-ఎనిమిదిమందిని పట్టుకుని, కొట్టి జైళ్లో పెట్టారు. అక్కడ డ్యామ్ కోసం ఏర్పడిన స్థితి అది. మొదటి దృశ్యం చాలా త్వరగా వాస్తవంలోకి వచ్చింది. రెండవ దృశ్యం చాలా దూరపు కల.

భానుప్రతాప్ గర్వా జిల్లా భావంత్‌పూర్ బ్లాక్‌లోని కొన్వార్ గ్రామం దగ్గరి పాండ్వానది మీది ప్రజల డ్యామ్ కోసం ఈ మధ్యనే ఏర్పడిన 'సించయ్ సంఘర్ష్ సమితి' అధ్యక్షుడు. ఆగస్టు 6న ఏ.ఐ.పి.ఆర్.ఎఫ్. బీహార్ శాఖచే నిర్వహించబడిన **''ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రతిగా ప్రజాచోదక శక్తులు''** అనే అంశంపై ఒకరోజు సదస్సుకు ఆ బ్లాకు నుండి చైతన్యవంతులైన వారి బృందం ఒకటి వచ్చింది. వారిలో 10 మంది అద్దెకు తీసుకున్న జీపులో తిరిగివస్తున్నట్లు రిపోర్టు. నగర పొలిమేరల్లో 'పడ్వామోర్' దగ్గర యస్.పి. అతని టీమ్‌తో వున్న పోలీసు జీప్సీ అకస్మాత్తుగా ముందుకు పోతున్న వీళ్ళ జీపును అందుకుని, అటకాయించి చుట్టుముట్టారు. ఇద్దరు తప్పించుకుని పారిపోయారు. డ్రైవర్‌తో సహా మిగతావాళ్ళను అరెస్ట్ చేసి, కొట్టి, చేతుల్లో ఆయుధాలతో నెట్టుకుంటూ గర్వా పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్ళారు. సెక్షన్ 25 (1) బి, 26/35 ఆయుధాల యాక్ట్ (జిఆర్.521/2000, గర్వా పి.యస్. కేసు నం: 150/2000) కింద వాళ్ళకు వ్యతిరేకంగా కేసులు మోపబడ్డాయి. కారణం? మనకు తెలిసిందే, సాలె, నక్సలియోంకే మీటింగ్ మే జాతే హో? (నక్సలైట్ల మీటింగుకు పోవడానికి ఎంత ధైర్యంరా మీకు ) అంటూ వారిని విపరీతంగా బాదారు.

ఇప్పటికే ఇక్కడ బెల్దాహా వుంటే, కొన్వార్, ఇతర డ్యామ్‌లు వెనకబడి వుండగలవా? సుదూరంలో గర్వా జిల్లా పలాముకు చెందిన అసంఖ్యాక కరువు పీడిత గ్రామస్తుల మనసులను ఈ ప్రశ్నే ఉద్వేగ పరుస్తున్నట్లు కన్పిస్తుంది. ఇక్కడ ప్రజలు చేస్తున్న చర్యల వరుసలో బెల్దాహా డ్యామ్ మొదటిది మాత్రమే. ''ప్రభుత్వం మమ్మల్ని

**(తరువాయి 41 వ పేజీలో)**

# సైనిక, వ్యాపార ప్రయోజనాల నేపథ్యంలో పుతిన్ భారత్ పర్యటన!

అదే మౌర్యషెరాటన్ హోటల్, తాజ్‌మహల్ ముందు అదే విధమైన ఫోటో భంగిమ, పార్లమెంట్ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి అదే విధమైన ప్రసంగం... అమెరికా అగ్రరాజ్య బందిపోటు నాయకుడు క్లింటన్‌ను అనుకరిస్తూ భారత పర్యటనలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన ప్రయత్నం నీరసంగా వుంది. ఈ మాజీ కె.జి.బి. గూఢచారాధిపతి, ఎల్ట్సిన్ హయాం పతనం తరువాత అధికారం చేపట్టి మరింత దృఢమైన సామ్రాజ్యవాది పాత్ర పోషించడానికి చూస్తున్నాడు. స్వదేశంలో మాఫియా తరహా ఆర్థిక వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్న ఈ బలహీన సామ్రాజ్యవాద నేత తూర్పు యూరప్‌లోని తన చిట్టచివరి దుర్గమైన యుగోస్లావియా తన పట్టులోంచి బయటపడుతుండటానికి సాక్షీభూతుడై నిలిచాడు.

ప్రత్యేకించి ఆయుధ సామాగ్రి రంగంలో భారతదేశంతో సోవియట్ యూనియన్‌కు వుండిన గత వారసత్వం ఇప్పటికీ అవసరానికి మించే కొనసాగుతుండగా రష్యాతో భారతదేశపు సాధారణ సంబంధాలు చాలా తక్కువ స్థాయిలో వున్నాయి. అటు చెచెన్యాలో ఇటు కాశ్మీర్‌లో పాలకులిరువురూ ఉమ్మడిగా ఎదుర్కొంటున్న జాతుల సమస్య కూడా పరస్పర సంబంధాలను కొనసాగించడంలో సహాయపడి వుండొచ్చు.

కానీ, 17 ఒప్పందాలపై స్నేహపూర్వకంగా సంతకం చేసినప్పటికీ , మునుపటి సోవియట్ కాలం నాటి నమ్మకం ఇపుడు ఉనికిలో లేదు. భారత పాలకులు సర్వశక్తివంతమైన, అగ్రరాజ్య (అమెరికా) పాదాలు నాకుతుండటంతో, దివాళా తీసిన రష్యాకు ప్రాధాన్యత లేకుండా పోయింది. పుతిన్ కూడా పెద్ద ఆయుధాలు, అణు సాంకేతిక సహకారం మీదనే ప్రధానంగా కేంద్రీకరించాడు. భారీ స్థాయిలో తాను అంటగట్టాలనుకున్న ఆయుధాల అమ్మకాలు, విస్తృతంగా అణు సాంకేతిక సహకార విస్తరణకి హామీ పడటం ద్వారా తనకు కావలసింది సాధించుకున్నాడు. యధావిధిగా ఈ బేరంలో భారత పాలకులకు దొడ్డిదారి చెల్లింపులు, సంక్షోభంలో వున్న భారత టీ, పొగాకును రష్యా మరలా కొనుగోలు చేస్తానన్న హామీతో కాసిన్ని రొట్టె ముక్కలు దక్కాయి.

ఇక ఉపఖండంలో, ఆఫ్ఘనిస్తాన్, మధ్య ఆసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ కూటముల నేపథ్యంలో పుతిన్ భారత పర్యటన ప్రాధాన్యతను చూద్దాం.

## బలహీనమైన రాజకీయ బంధం

వాజ్‌పేయి, పుతిన్‌లు ప్రచారార్భాటంతో సంతకాలు చేసిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం, పైన పటారం లోన లొటారమే. ఈ ఒప్పందం రాజకీయాలు, ఆర్థిక, రక్షణ, శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక రంగాల వంటి అనేక రంగాలను తడిమినప్పటికీ సహకారానికి సంబంధించి నిర్దిష్ట చర్యలకంటే, అస్పష్టమైన ఉద్దేశాల ప్రకటనగానే ఇది మిగిలిపోయింది. క్లింటన్ విజన్ స్టేట్‌మెంట్ మాదిరిగా ప్రతి నిబంధనను భారతదేశం నేరుగా అనుసరించాల్సి వుండటంకాక, రష్యాతో ఒప్పందంలో ఆయుధాలు, అణు పరిజ్ఞానం రంగాల్లో, ఆఫ్ఘనిస్తాన్ నుండి ఎదురౌతున్న ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటానికి సహకారంలో మాత్రమే భారత్ నేరుగా తదనంతర చర్యకు పూనుకోవలసి వుంది. ఈ ఒప్పందంమీద సంతకాలు చేస్తున్నపుడు సైతం ఇరుపక్షాల వారు 'ఈ నూతన భాగస్వామ్యం' ఏ దేశానికి లేదా దేశాల కూటమికి నేరుగా వ్యతిరేకమైనది కాదు'' అని ప్రకటించారు.

ఇతర సామ్రాజ్యవాద శక్తుల పంథాకనుగుణంగానే అనేక అంతర్జాతీయ అంశాలమీద పుతిన్ జాగ్రత్తగా దృష్టి సారించాడు. సి.టి.బి.టి. (సమగ్ర అణుపరీక్షల నిషేధ ఒప్పందం) మీద భారత్ సంతకం చేయాలనే డిమాండు చేస్తూ, ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్ సభ్యత్వానికి అస్పష్టమైన మద్దతునిస్తూ, కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో చర్చల ద్వారా పరిష్కారానికి రష్యా పిలుపునిచ్చింది.

ఈ ఒప్పందంలో తాలిబాన్‌ను కట్టడి చేయటంలో సన్నిహిత సహకారంపై ఒక ఉమ్మడి డాక్యుమెంట్ కూడా వుంది. ఆఫ్ఘనిస్తాన్‌పై ఉమ్మడి కార్యాచరణ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. భారతదేశం ఇంతకుముందే అమెరికా, ఇరాన్‌లతో ఇదే విధమైన గ్రూపులను ఏర్పర్చుకుంది.

అగ్రరాజ్యంగా రష్యా క్షీణించి, సోవియట్ యూనియన్ పతనం తర్వాత చెప్పుకోదగిన స్థాయిలో రెండు దేశాల మధ్య బలహీనపడిన సంబంధాలను కొంతమేరకు పునరుద్ధరించడానికి పుతిన్ ప్రయత్నించాడు. రష్యా భారత్‌లో 1993/94లోనే కొన్ని ఒప్పందాలపై సంతకాలు చేసినప్పటికి అమెరికా/యూరోపియన్ యూనియన్/నాటోల రాజకీయ దాడి నుండి తన వెనుకతట్టును కాపాడుకోవడంలో, ముక్కలైన తన ఆర్థిక వ్యవస్థను రక్షించుకోవడంలో మునిగిపోయి భారతదేశం గురించి పెద్దగా పట్టించుకోకుండా వుండిపోయింది.

నిజానికి, 1993 జనవరిలో ఒక మైత్రీ ఒప్పందంపై సంతకాలు జరిగినప్పటికీ, 1971 నాటి ఒప్పందం కంటే ఇది గుణాత్మకంగా భిన్నంగా వుంటుందని స్పష్టంగా చెప్పారు. తిరిగి '94 జూన్‌లో మరో రెండు ఒప్పందాలపై సంతకాలు జరిగినప్పటికీ, ఇవి రెండూ కోరలు పీకిన పాముల్లాంటివే. ఇందులో మొదటిది ''రష్యా సమాఖ్య, భారత రిపబ్లిక్‌ల మధ్య సహకార పెంపుదల మరియు తదుపరి అభివృద్ధిపై ప్రకటన'' కాగా రెండవది ''బహు జాతీయ రాజ్యాల ప్రయోజనాల పరిరక్షణపై మాస్కో ప్రకటన'' ప్రస్తుత ''వ్యూహాత్మక భాగస్వామ్యం''పై ఒప్పందం కూడా మునుపటి మూడు ఒప్పందాలను పోలినదే అయినప్పటికీ, ఆయుధాల, అణుపరిజ్ఞాన సహకార ఒప్పందం, రక్షణపరంగా భారతదేశం రష్యాపై కొంతమేరకు ఆదారపడేటట్లు చేస్తుంది.

## బ్రహ్మాండమైన మిలటరీ బేరాలు

భారత్, రష్యాలు ''మిలటరీ-సాంకేతిక సహకారంపై రెండు దేశాల మధ్య మంత్రిత్వ కమీషన్'' ఏర్పాటు చేసే ఒప్పందంపైనా,

మరొక మూడు పెద్ద రక్షణ ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ''రక్షణపై ఈ అంతర్ ప్రభుత్వ కమీషన్'' ఇరుదేశాల మధ్య సైనిక సామాగ్రిని ఇచ్చిపుచ్చుకోవడంలో పరస్పర సహకారం, నియంత్రణ ఏర్పాటు చేస్తుంది.

మొదటి రెండు రక్షణ ఒప్పందాలలో భారతదేశం 14,000 కోట్ల రూ॥ల విలువైన మేరకు రష్యన్ టి.-90 రకపు 320 ట్యాంకుల్ని పొందటమేగాక ఇద్దరి అవసరాల కోసం హెచ్.ఎ.ఎల్. (హిందూస్తాన్ ఏరోనాట్స్ లిమిటెడ్) లో యస్.యు.-30 యం.కె.1 రకపు 150 సుఖోయ్ యుద్ధ విమానాల తయారీని కూడా పొందుతుంది. 1996లో కుదిరిన ఒప్పందం మేరకు భారత ప్రభుత్వం పొందిన 6,500 కోట్ల రూ॥ల విలువైన 50 సుఖోయ్ యుద్ధ విమానాలకు (ఇంతవరకూ రష్యా 10 విమానాలనే పంపించింది) అదనంగా స్వదేశంలోనే తయారు చేస్తానని భారత ప్రభుత్వం చెప్పిన 150 సుఖోయ్‌లు కూడా చేరుతాయి. ట్యాంకులు, యుద్ధ విమానాల ధరపై ఇరుపక్షాల మధ్య కొన్ని నెలలపాటు బేర వివాదం జరిగిన తరువాత ఈ ఒప్పందాలు ఆగిపోయాయి. రష్యా రక్షణ పరిశ్రమ దివాళా స్థితిలో వుండటంతో, ఈ పెద్ద బేరం దానికి వరం లాంటిదే.

అంతేగాక, సంవత్సరాల తరబడి సాగిన చర్చల తరువాత, రష్యా చివరకు తన కాలంచెల్లిన యుద్ధవిమాన వాహకనౌక అడ్మిరల్ గోర్ష్కోవ్‌ను భారతదేశం తీసుకునేలా చేసింది. ఇది రష్యన్లు సుదీర్ఘకాలం ఉపయోగించుకుని పక్కకుపెట్టిన కాలం చెల్లిన నౌక. ఇండియాకు ఇస్తున్నట్లు చెప్తున్నారు. దీన్ని నామమాత్రపు ధరకు అయితే రష్యా భారీ మొత్తం తీసుకుని, దీన్ని ఆధునీకరణను చేపడ్తుంది. ఈ విమాన వాహకనౌకతోపాటు 40 మిగ్-29కె రకపు విమానాలు, సముద్రంమీద దాడులు చేసే విమానాలు (సీ హారియర్లు), కె.ఎ.-28, కె.ఎ.-31 రకపు ముందుగా హెచ్చరికలు చేసే హెలికాప్టర్లను కూడా కొనుగోలు చేయాల్సి వుంటుంది.

వైమానిక రక్షణ వ్యవస్థలు, రాకెట్లు, సాంప్రదాయక శతఘ్నులు, క్రూయిజ్ మిస్సైళ్ళు మరిన్ని విమానాలు, ఇతర ఆయుధాలతో కూడిన 5 నుండి 7 బిలియన్ డాలర్ల విలువగల ఆయుధాల ఒప్పందాలు భారతదేశంతో సాగుతున్నాయని రష్యన్లు ప్రకటించారు.

ఈ ఆయుధ ఒప్పందాలతో పాటు, అణురంగంలో దీర్ఘకాలిక సహకారానికి చాలా ప్రాముఖ్యత ఇవ్వబడింది. చెర్నోబిల్ అణుప్రమాదపు భయానక అనుభవాన్ని భారత్‌కు చేర వేయాలని రష్యన్లు కోరుకుంటున్నది స్పష్టం. అణుశక్తి శాంతియుత ఉపయోగంలో ద్వైపాక్షిక సహకారాన్ని పెంచే అవగాహనా పత్రంపై అణుశక్తి వున్నతాధికారులు సంతకాలు చేశారు. అనేక భారత నూతన అణుశక్తి పథకాల్లో 50% భాగస్వామ్యానికి రష్యా పథకం వేసింది. సి.టి.బి.టి.పై భారత్ సంతకం చేసినా చేయకున్నా, భారత్-రష్యా అణుసహకారంలో అంతర్జాతీయ పరిమితులు జోక్యం చేసుకోవని రష్యా ప్రకటించింది. రష్యాకు దక్కిన ఈ అణురంగ సహకారానికి వున్న అపార ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి, ముంబాయిలోని బార్క్‌ని (బాబా అణుపరిశోధనా కేంద్రం) పుతిన్ ప్రధానంగా సందర్శించాడు. పోఖ్రాన్ అణుపరీక్ష తరువాత ఐక్యరాజ్య సమితి భారత్‌పై విధించిన పరిమితుల్ని ఈ అణు సహకారం తోసివేస్తోంది.

ఆలస్యంగానైనా ఇజ్రాయిల్, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, బ్రిటన్‌లతో ఆయుధ కొనుగోళ్ళను భారత్ మొదలెట్టినప్పటికీ అది, రష్యామీద ఆధారపడటం కొనసాగుతుందని ఈ ఒప్పందాల పరిమాణం సూచిస్తున్నది. మునుపటి ఆయుధ కొనుగోళ్ళు నాణ్యత లేనివిగా రుజువు అవుతున్నప్పటికీ, రష్యా నుండి దొడ్డిదారి చెల్లింపులు వుండి, రష్యా నుండి కొనుగోళ్ళను భారత్ కొనసాగిస్తుంది.

## దిగజారుతున్న ఆర్థిక సంబంధాలు

భారత ఆర్థిక వ్యవస్థలోని మౌలిక రంగంలోకి మరొకసారి ప్రవేశిస్తూ, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచుకోవడానికి తనవంతుగా, భారత దళారీ బూర్జువాల సి.ఇ.ఓ. (ప్రధాన కార్యనిర్వహణా అధికారులు) సమావేశాన్ని ఉద్దేశించి పుతిన్ ప్రసంగించాడు. కానీ, పెట్టుబడి, సాంకేతిక జ్ఞానంలో రష్యా దిగజారిపోవడం వల్ల రష్యా నుంచి పెద్దగా వచ్చేదేమీ లేదు. సోవియట్ హయాం నుండి వాణిజ్యం పెద్ద ఎత్తున తగ్గిపోవటం వల్ల, భారతదేశంలో టీ, పొగాకు వంటి అనేక నిత్యావసర సరుకుల ఎగుమతి బాగా తగ్గిపోవటంతో, భారత్ ప్రధానంగా వాణిజ్యంపై కేంద్రీకరించింది.

1990 నుండి రష్యాతో ద్వైపాక్షిక వాణిజ్యం 5 బిలియన్ డాలర్ల నుండి కనీసం 1 బిలియన్ డాలర్లకు తగ్గిపోయింది. పేరుమోసిన రూపాయి-రూబుల్ రుణంపై అర్ధ బిలియన్ డాలర్ల మేరకు వాణిజ్యం మనగలుగుతోంది. 2003 నాటికి ఈ అప్పులో చాలా భాగం తొలగిపోగానే ఈ కాస్త వ్యాపారం కూడా కరిగిపోతుంది.

రష్యా నుండి దిగుమతులు, భారత్ మొత్తం దిగుమతుల్లో తక్కువలో తక్కువ 1.3% కాగా, ప్రస్తుతం (1999-2000) రష్యాకు భారత్ ఎగుమతులు, మొత్తం ఎగుమతుల్లో 2.5% మాత్రమే.

ముందుగా, సెప్టెంబర్ 12న రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రెండు దేశాల మధ్య వేగంగా నిరాటంకంగా సరుకుల రవాణాకు అవకాశం గల ఒక అంతర్జాతీయ ఉత్తర దక్షిణ రహదారి (కారిడార్)పై ఒప్పందానికి భారత్, రష్యా, ఇరాన్‌లు సంతకాలు చేశాయి. ఈ రహదారి సముద్ర మార్గం ద్వారా భారత్‌ను ఇరాన్‌కు, తరువాత కాస్పియన్ సముద్రం ద్వారా రష్యాకు కలుపుతూ ఇంకా ముందుకు సాగుతుంది.

## రష్యా భౌగోళిక-రాజకీయ ప్రయోజనాలు

పెద్ద ఎత్తున పేరుకుపోయిన తన మిలటరీ యుద్ధ సామాగ్రిని గుమ్మరించడానికి తప్ప, రష్యా ఎజెండాలో భారత్‌కు ప్రాముఖ్యత లేదు. భారత్‌కు రావడానికి ముందు, మొదటగా యూరప్, తూర్పు ఆసియాల పర్యటనకు ప్రాముఖ్యతనిస్తూ పుతిన్ తన విదేశీ విధానాన్ని సూచించాడు.

కానీ, పుతిన్ భారత్ పర్యటనకు కొద్దిరోజుల ముందు, రష్యన్ అధ్యక్షుడి ప్రత్యేక దూత ఒకరు పాకిస్తాన్ పర్యటించడమే, భారత పాలకవర్గాన్ని దిగ్భ్రాంతిపరచింది. పాకిస్తాన్‌కు ఇంతటి ఉన్నతస్థాయి రష్యన్ అధికారి పర్యటన జరపటం అదికూడా పుతిన్ భారత పర్యటనకు ముందు పర్యటించడం అనేక దశాబ్దాల్లో ఇదే మొదటిసారి. జరగబోయే ఒప్పందంలో భారత పాలకుల బెట్టు చేయాలనే ప్రయత్నానికి, దిమ్మదిరిగేటట్లు ముఖంమీద చరిచిన దెబ్బ

ఇది. ఇది చాలక, పుండుమీద కారం జల్లినట్లుగా, పాకిస్తాన్ పుతిన్‌ను ఆహ్వానించిందని, ఆ రష్యా నాయకుడు పాకిస్తాన్ పర్యటన ఆహ్వానాన్ని అంగీకరించినట్లు, ఈ ప్రత్యేక దూత ఇస్లామాబాద్‌లో (సెప్టెంబర్ 27న) చెప్పాడు. ప్రత్యేక దూత పాకిస్తాన్ పర్యటన, కేవలం, 'ఉగ్రవాద' (మధ్య ఆసియాలో) అంశాన్ని చేపట్టడమే కాదు, పాకిస్తాన్‌తో అర్థవంతమైన చర్చలవైపుగా వేసిన మొదటి అడుగు అని కూడా రష్యా మీడియా వివరంగా తెలియజేసింది.

ఐక్యరాజ్యసమితి సహస్రాబ్ది సమావేశ వేదికపై పుతిన్, ముషారఫ్‌ల మధ్య సమావేశం తరువాత, అంటే ఒక నెలరోజుల ముందుగానే ఈ చర్చల ప్రక్రియ ప్రారంభమైంది. దీని తర్వాత పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ అధ్యక్షుడు మాస్కోను సందర్శించాడు. ప్రత్యేకదూత పాకిస్తాన్‌లో విదేశీ వ్యవహారాల మంత్రి సత్తార్, దేశ వ్యవహారాల మంత్రి హైదర్, ఐ.ఎస్.ఐ. అధ్యక్షుడు జనరల్ మహమూద్‌తో సమావేశమయ్యాడు.

ప్రత్యేకించి, ఇటీవల అమెరికాతో భారత్ సన్నిహిత మైత్రిని దృష్టిలో పెట్టుకుని, ఉపఖండంలోని దేశాలతో సంబంధాలకు సంబంధించి దేన్ని ఎంచుకోవాలనే దాన్ని రష్యా బహిరంగ పర్చాలని ప్రయత్నిస్తున్నదనేది స్పష్టం. అంతేగాక మధ్య ఆసియాలో భయపెడుతున్న ఇస్లామిక్ తీవ్రవాదులకు మద్దతిస్తున్న తాలిబాన్‌కు కళ్ళెం వేయడంలో సహాయానికి పాకిస్తాన్‌తో 'మైత్రి'ని రష్యా ఆశిస్తున్నది. ప్రత్యేకించి, ఈ వేసవిలో జనరల్ మసూద్‌కి చెందిన ఉత్తర కూటమిపై తాలిబాన్ పెద్ద విజయాలు సాధించటంతో, చెచెన్యాలో కొనసాగుతున్న గెరిల్లా దాడులతో రష్యా తీవ్రంగా భయపడుతున్నది.

ఉత్తర కూటమికి చెందిన అనేకమంది దళ నాయకులు లొంగిపోతున్నందువల్ల, తాలిబాన్ ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్‌లో 90% భూభాగంమీద పట్టు సాధించింది. ఉత్తర కూటమి ఆధీనంలో వున్న భూభాగం తాలిబాన్ ఏరియాలకు, తజకిస్తాన్‌కి, మిగతా మధ్య ఆసియాకు సంధాన ప్రాంతంగా కనిపిస్తుండటంతో, ఉత్తర కూటమిని మాస్కో చురుగ్గా ప్రోత్సహిస్తోంది. తజకిస్తాన్‌లో ప్రవేశించే తాలిబాన్ బలగాలు ఇస్లామిక్ తీవ్రవాదులతో పోరాటానికి ఐదు సి.ఐ.ఎస్. (కామన్ వెల్త్ ఆఫ్ ఇండిపెండింట్ సేట్స్) దళాలతో సైనిక కూటమిని రష్యా ఇటీవలే ఏర్పాటు చేసింది.

మొత్తం పరిస్థితి నిరంతరం మారుతున్నది. ఆఫ్ఘనిస్తాన్‌పై ఒత్తిడి తేవడానికి ఇస్లామిక్ వ్యతిరేక కేంద్రంలో భాగంగా భారత్‌ను ఉపయోగించుకోవడానికి, భారత్‌తో వున్న సంబంధాలను సుదీర్ఘకాలం స్థిరపరచుకోవడానికి రష్యా ప్రయత్నిస్తూనే, మరోవైపు భారత్‌ను పూర్తిగా నమ్మకుండా మధ్య ఆసియాలో తిరుగుబాటుదారులకు ఇస్లామిక్ మద్దతును నివారించడానికి పాకిస్తాన్‌తో మైత్రికి ప్రయత్నిస్తున్నది.

మొత్తానికి, ఈ రాజకీయ క్రీడలన్నింటి నుండి, ఈ దేశాల ప్రజలకు దక్కే లాభం స్వల్ప మాత్రమే. దక్షిణాసియాలో భారత్ ఆధిపత్యాన్ని సులభతరం చేస్తూ, ప్రజా ఉద్యమాలను అణచివేసే క్రమంలో భారత్ పొరుగుదేశాలకు, భారత ప్రజలకు వ్యతిరేకంగా రష్యా ఆయుధాలు ఉపయోగపడుతాయి. అంతేగాక, కాశ్మీర్, చెచెన్యా, మధ్య ఆసియా రిపబ్లిక్ తదితర ప్రజల జాతీయ ఆకాంక్షలను బలప్రయోగంతో అణచివేయడానికి భారత్, రష్యా నాయకుల రాజకీయ విన్యాసాలు గురిపెట్టబడ్డాయి. భారత్, రష్యాల మధ్య ఈ 17 ఒప్పందాలు రెండు దేశాల దొంగల ముఠా నాయకులు, నేరగాళ్ల మధ్య బేరమే. అన్ని రకాల అభివృద్ధి నిరోధకులకు, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త ఉమ్మడి పోరాటంలో భాగంగా, ఈ ఒప్పందాలను భారత్, రష్యా ప్రజలు తప్పక ఉమ్మడిగా అడ్డుకోవాలి. ❑

---

**(13వ పేజీ తరువాయి)**

ఇజ్రాయిల్‌కు మద్దతునిచ్చినట్లే! అమెరికా ఇజ్రాయిల్‌ను బహిరంగంగానే సమర్థిస్తూ అరాఫత్ మీద తనకున్న ప్రభావాన్ని ఉపయోగించి ఇజ్రాయిల్ అనుకూల ఒప్పందాన్ని చేయాలని ప్రయత్నిస్తుండగా, భారత్ మొట్టమొదటిసారిగ అరబ్-అనుకూల వైఖరిని వదిలేసి జియొనిస్టుల్తో చేతులు కలిపింది. అందుకనే బాగా ప్రచారం అయిన జశ్వంత్‌సింగ్ సౌదీ అరేబియా మూడురోజుల ప్రయాణాన్ని ఆఖరి నిముషంలో సౌదీ అరేబియా ప్రభుత్వం రద్దు చేసిందంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. అయితే బి.జె.పి. రెండు నాల్కల వైఖరికి అనుగుణంగా ఇజ్రాయిల్ చేసిన అధిక బలప్రయోగాన్ని ఖండిస్తూ ఐక్యరాజ్య సమితిలో 92 దేశాలు చేసిన తీర్మానాన్ని బలపరిచింది.

## ఏకాకులైన అమెరికా-ఇజ్రాయిల్ దోపిడీ దొంగలు

నేడు గతంలో ఎన్నడూ లేని విధంగా అమెరికా, ఇజ్రాయిల్ దోపిడీ దొంగలు ఏకాకులయ్యారు. ఇటీవలే, ఒకటెనుక ఒకటి అనేక దేశాలు ఇరాక్‌మీద ఐక్యరాజ్యసమితి విధించిన ఆంక్షలను బహిరంగంగానే ఉల్లంఘించాయి. పాలస్తీనా ఘటనలపై జరిగిన అరబ్ సమావేశంలో ఎక్కువ దేశాలు పాల్గొన్నాయి. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా పరిమిత చర్యలకు ఈ సమావేశం పిలుపిచ్చింది. అయితే ఇజ్రాయిల్‌తో సంబంధాలు తెంచుకోవాలనే అరబ్ ప్రజల డిమాండుకు ఇది ఇంకా చాలా దూరమే.

ప్రపంచ ప్రజలు బహిరంగంగానే ఇజ్రాయిల్ క్రూరత్వాన్ని వ్యతిరేకించారు. ఇతర మధ్యప్రాచ్యం ఘటనలపై మౌనం వహించాయి. ఈ ప్రాంతంలో తాము కూడా తలదూర్చే అవకాశాల కోసం ఆశిస్తూ అమెరికాకు మరింత సన్నిహితంగా వుండే మూడవ ప్రపంచ దేశాల పాలకులు కూడా బహిరంగంగా అమెరికాకు, జియొనిస్టులకు మద్దతును ఇవ్వలేక పోయారు. అయితే అంతిమ విశ్లేషణలో ప్రజా బలగాలే ఈ అంతర్జాతీయ దోపిడీ ముఠాలను నాశనం చేయగలరు. పాలస్తీనా ప్రజలు మరో 'ఇంతిఫాదా' (సాయుధ పోరాటం)లోకి దూకాలి. ఇక పట్టాల్సింది కర్రలూ, రాళ్ళూ కాదు-తుపాకులూ, తూటాలు; ఆత్మాహుత దాడుల స్థానంలో గెరిల్లా యుద్ధతంత్రం రావాలి'. జియొనిజం, దాని మద్దతుదారులైన అమెరికన్ సామ్రాజ్యవాదులకు చావు తప్పదు. ఇదే ప్రపంచ పీడిత ప్రజల ముఖ్యంగా అరబ్ దేశాల, పాలస్తీనా ప్రజల రణన్నినాదం కావాలి! ❑

# మునుపటి టాడాను తలదన్నేలా నూతన నిర్బంధ చట్టం అమలుకు కోరలు చాస్తున్న కేంద్ర ప్రభుత్వం

2000 సం॥ బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టిన 'నేర చట్ట సవరణ' బిల్లు (క్రిమినల్ లా అమెండ్‌మెంట్), మునుపటి టాడా (టెర్రరిస్ట్ మరియు విధ్వంసక కార్యకలాపాల నిరోధక చట్టం) కంటే ప్రమాదకరమైనది. వాస్తవంలో, బ్రిటీషు పాలకులు శాసనబద్ధం చేసిన ఏ నిర్బంధ చట్టం కంటే కూడా ఈ నేర చట్ట సవరణ (సి.యల్.ఏ.) బిల్లు దుర్మార్గమైనది'' అని ఢిల్లీలో ఏప్రిల్ 8న ''ప్రజా ప్రయోజన న్యాయ సహాయ పరిశోధ కేంద్రం (PILSARC-Public Interst Legal Support And Reserch Centre)'' నిర్వహించిన సమావేశంలో చెప్పబడింది. జస్టిస్ జీవన్‌రెడ్డి నాయకత్వంలోని లా కమీషన్‌చే గత డిసెంబర్‌లో తీర్మానించబడిన ఈ సూపర్ టాడా చట్టానికి ముఖ్య ప్రతిపాదన ఆరంభకుడు హోంమంత్రి అద్వానీ.

## చారిత్రక నేపథ్యం

మునుపటి టాడా చట్టానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జరిగిన ఉద్యమాల ఫలితంగా 1995 మేలో అది రద్దయింది. అది ఉనికిలో వున్న దశాబ్ద కాలంలో అసమ్మతి వర్గాలన్నింటిని అణచివేయడానికి ఆయుధంగా ఉపయోగపడింది. 76,000 మంది ప్రజల్ని జైళ్ళపాలు చేసింది. భూసంస్కరణల కోసమో లేక అప్పటి డంకెల్ డ్రాఫ్ట్‌కు వ్యతిరేకంగానో ఆందోళన జరిపిన రైతులు, ఉద్యోగుల తొలగింపు (రిట్రెంచ్‌మెంట్)కు వ్యతిరేకంగా నిరసన చేసిన కార్మికులు మరియు ప్రత్యేకించి, హిందూ మతోన్మాదుల దాడులను ప్రతిఘటించడానికి ప్రయత్నించిన వేలాది ముస్లిం యువకులు వీరిలో వున్నారు. మునుపటి టాడా ఒకటి లేక అనేకసార్లు న్యాయవాదులు, జర్నలిస్టులు, కళాకారులు, నాటక రచయితలు, విద్యావేత్తలు అరెస్ట్ చేయబడ్డారు. టాడాను నిరంకుశంగా ఉపయోగించినందుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చెలరేగటంతో దాని రద్దుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేబడింది. వేలకు వేలు ముస్లింలు వీధుల్లోకి వచ్చారు; దేశమంతటా పౌరహక్కుల కార్యకర్తలు వారి గళమెత్తారు; మరియు విద్యావేత్తలు, మేధావులు సమాజంలోని అన్నివైపుల నుండి నిరసన తెలియజేశారు.

అయినప్పటికీ, ప్రభుత్వం దొడ్డి దారి గుండా టాడాను తిరిగి ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నది. దీని రద్దుకు ఒక వారం ముందు '95 మే 23న ప్రభుత్వం రాజ్యసభలో సి.యల్.ఏ.ను ప్రవేశపెట్టింది. ఉగ్రవాద వ్యతిరేక చట్టానికి మరింతగా శాశ్వతత్వం కల్పించడానికి ప్రయత్నించింది. ఏకీభావం లోపించటం వలన అప్పుడు ఇది ఆమోదం పొందలేదు. దీర్ఘకాలిక ప్రాతిపదికన మరింత నిరంకుశత్వంతో కూడిన 1995 సి.యల్.ఏ.ను పునరుద్ధరించేందుకు ఇప్పుడు బిజెపి ప్రయత్నిస్తున్నది. అంతేగాక సి.యల్.ఏ. దానికదిగా ఎక్కువ మతతత్వమైనది. దేశంలోని చాలా ప్రాంతాల్లో జరిగిన హిందూ ఫాసిస్టుల మతోన్మాద చర్యల్ని పేర్కొనకుండా, ముస్లిం సంప్రదాయ వాదులకు మరియు ఈశాన్య క్రైస్తవులకు బహిరంగంగా గురిపెట్టింది.

ఫాసిస్టులకు ఎప్పటినుంచో అలవడిపోయిన రెండు నాలికల ధోరణితో కూడిన ప్రసంగంలో అద్వానీ, కేంద్రం టాడాను పునరుద్ధరించే అవకాశం లేనే లేదంటూనే, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వంత మినీ టాడాలను ప్రవేశపెట్టడానికి ప్రోత్సహించాడు, పైగా సి.యల్.ఏ. బిల్లు రూపంలో దొడ్డి దారి గుండా ఇప్పుడు కేంద్రం కూడా దీన్ని ప్రవేశపెట్టింది.

ఈలోపు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లు తమ టాడాలను ప్రవేశపెట్టాయి. మహారాష్ట్ర సైతం మహారాష్ట్ర వ్యవస్థీకృత నేరాల నియంత్రణ చట్టం రూపంలో 1999లో టాడాను తీసుకొచ్చింది. ఇక '99 ఫిబ్రవరి 2న హోం మంత్రిత్వ శాఖ 1995 సి.యల్.ఏ.లోని కొన్ని సవరణలను వదులుకుంది. దీని ద్వారా మొట్టమొదటి టాడా నిరంకుశ షరతులను పునరుద్ధరించి నట్లయింది. చివరిగా, అసలైన టాడాను మరింత నిరంకుశంగా తయారుచేస్తూ అనేక కొత్త ఉపాఖ్యాలను లా కమీషన్ ప్రవేశపెట్టింది మరియు దానికి గౌరవనీయతను కల్పించడానికి, జాతీయ మానవహక్కుల కమీషన్ ఛైర్మన్‌తో సహా అనేకమంది 'అనుభవజ్ఞులు' దీన్ని సిఫారసు చేశారు.

## ఫాసిస్టు న్యాయ వ్యవస్థ

మునుపటి టాడా అమలులో వుండగా అది రెండు సం॥ల పాటు కొనసాగుతూ, తర్వాత సమీక్షకు గురయ్యేది. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం సమీక్షించకుండా అడ్డంకులు కల్పిస్తూ నూతన టాడా 5 సం॥లు చెల్లుబాటులో వుంటుంది. అంతేగాక, మునుపటి టాడా అమలులోకి వచ్చేముందుగా ఒక ప్రాంతాన్ని ముందుగా కల్లోలిత ప్రాంతంగా ప్రకటించేవారు. ఇప్పుడు దేశం మొత్తంగా దీని ఆధిపత్యం క్రిందికి వస్తుంది మరియు నూతన టాడా ఉగ్రవాదం నిర్వహించడానికి గల అవకాశాన్ని విస్తరిస్తూ, ప్రభుత్వ న్యాయశాఖ అధికారాలను తగ్గించివేస్తూ, పాలనాధికారుల, పోలీసుల అధికారాలను విస్తారంగా పెంచుతుంది.

### ఎ. ఉగ్రవాది ఎవరు?

ఉగ్రవాది (టెర్రరిస్ట్) అనే పదం యొక్క నిర్వచనంపై ఈ బిల్లు చాలా అస్పష్టంగా వుంటోంది. దీని ఫలితంగా ప్రభుత్వం తాను ఉగ్రవాదిగా ముద్రించాలనుకునే ఎవరికైనా ఈ బిల్లు టెర్రరిస్ట్ ముద్ర వేయగలదు. ''టెర్రరిస్టు గ్రూపు సభ్యత్వ'' గురించి బిల్లు ప్రత్యేకించి సూచించినది; అటువంటి 'గ్రూపు' ఎవరితో ఎవరినైన కూడ టెర్రరిస్ట్‌గానే ఇది చేరుస్తుంది. అంటే ఈ విధంగా 'ఉగ్రవాదుల' బంధువుల, స్నేహితులు మొదలైన వారిని బాధించడానికి కూడా ఇపుడు అధికారాలు ఇవ్వబడ్డాయి. 'టెర్రరిస్ట్' లక్ష్యానికి ఏ విధంగానైనా సరే సానుభూతి చూపే ప్రసంగానికి, మీడియాలో ప్రచురితమయ్యే వ్యాసాన్ని కూడా పై విధంగా ముద్రకొడుతూ వాక్ స్వేచ్ఛను అడ్డుకుంటోంది. సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించే ఇతర 'ప్రజా ఉద్యమాలు' లేక ట్రేడ్ యూనియన్లు కూడ ఇందులో కలపబడ్డాయి. ఆ విధంగా ప్రభుత్వ విధానాలను అడ్డగించటం లేక వ్యతిరేకంగా సంఘటితం కావటం మొదలైన హక్కులకు అడ్డంకులు

కల్పించబడుతున్నాయి. కనుక, నిషేధిత సంస్థకు చెందిన నాయకుణ్ణి ఇంటర్వ్యూ చేసే జర్నలిస్టు, ప్రజా వ్యతిరేక ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరసన జరిపిన వ్యక్తిగాని, పని మానేసే రైల్వే ఉద్యోగులుకానీ, నిషేధిత సంస్థలకు చెందిన సభ్యుల కేసులు వాదించే లాయర్లుగానీ, ప్రభుత్వ సాయుధ బలగాల దౌర్జన్యాలపై రిపోర్టుల వార్తలు ప్రసారం చేసే టీ.వీ. ఛానెల్‌గానీ, బాంబు ప్రేలుడు జరిగిన ప్రదేశంలో కనిపించి వ్యక్తి సైతం ఉగ్రవాది అవుతాడు.

### బి. పోలీసుల, పాలనాధికారుల నిరంకుశాధికారాలు

30 రోజుల పోలీసు కస్టడీకి అనుమతించటం, పోలీసు అధికారి దాఖలుచేసిన అఫిడవిట్ ప్రాతిపదికన ప్రతి 6 నెలలకొకసారి తిరిగి అనుమతించటం ద్వారా ఈ బిల్లు వాస్తవంగానే చిత్రహింసలకు లైసెన్స్‌ని ఇస్తుంది. క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో సాక్ష్యాలు చెప్పడాన్ని, నేరస్తులను గుర్తించడాన్ని రహస్యంగా ఉంచేందుకు అనుమతిస్తుంది; ఆ విధంగా తప్పుడు సాక్ష్యాలు సృష్టించడానికి పోలీసుల, ప్రభుత్వం చేతికి అడ్డు లేకుండా చేస్తుంది. ఛార్జిషీటు తయారు కాకుండానే ఎవరినైనా 6 నెలలు రిమాండు చేయడానికి పోలీసులను అనుమతిస్తుంది. ఆ విధంగా, పోలీసులకు నిరంకుశ అధికారాలను ఇస్తున్నది. మామూలు కేసు అయినా కోర్టు కాకుండా, పోలీసులే ఆస్తులు జప్తు చేయడాన్ని ఇది అనుమతిస్తుంది. చట్టరీత్యా ఒక వ్యక్తిపై చర్య తీసుకోక ముందు సైతం ఆస్థులు జప్తు చేయడాన్ని ఇది అనుమతిస్తుంది. చట్టరీత్యా ఒక వ్యక్తిపై చర్య తీసుకోక ముందు సైతం ఆస్థులు జప్తు చేయడాన్ని అనుమతించటం మరీ ఘోరం. ఈ జప్తు కోర్టే చేయనవసరం లేదు, ఒక పాలనాధికారి చేసినా చెల్లుతుంది. సంక్షిప్త విచారణల్లో సైతం రెండు సంవత్సరాల వరకు జైళ్లో పెట్టవచ్చు. ఈ శిక్షా కాలం మామూలుగా మూడు నెలలు వుండేది.

నేరం రుజువు కానంత వరకు నిందితుడు నిరపరాధే అనే సహజ న్యాయక్రమాన్నే ఇది తిరస్కరిస్తుంది. పాలనాధికారి ఆదేశం మాత్రంతోనే ఒక వ్యక్తి నేరస్థుడుగా ఈ బిల్లులో పరిగణింపబడుతూ, అతని/ఆమె తన నిర్దోషిత్వాన్ని తానే రుజువు చేసుకోవాల్సి వుంటుంది. అంతేగాక, ముద్దాయిగాని, వారి తరపు లాయర్‌గాని హాజరు కాకుండానే విచారణ జరపవచ్చు. ఇది బెయిల్ తయారు కావడాన్ని మరింత కష్టతరం చేస్తున్నది. ఇది హైకోర్టుకు అర్జీ పెట్టుకోవడాన్ని అడ్డగిస్తుంది, సుప్రీంకోర్టుకు అర్జీ పెట్టుకోవడానికి 30 రోజులు అనుమతిస్తుంది. ఈ బిల్లు ద్వారా సివిల్ కోర్టు అధికారాలన్నింటినీ పాలనాధికారి తీసుకుంటాడు, నేరారోపణ చేసే, శిక్షించే, ఆస్తులు జప్తు చేసే అధికారాలుంటాయి.

ఇది బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వ కపట నాటకమనేది స్పష్టం. ఒకవైపు అది ప్రజాస్వామ్యం గురించి, పాకిస్తాన్‌లో నియంతృత్వానికి వ్యతిరేకంగా ఇల్లెక్కి కూస్తుంది. మరోవైపు అది ఏ మిలటరీ నియంతృత్వాన్నైనా విభేదించేది నామమాత్రమే. ఈ నేరచట్ట సవరణ (సివిల్ లా ఎమెండ్‌మెంట్-సి.యల్.ఏ.) ఇప్పటికే అమలౌతున్న కల్లోలిత ప్రాంత చట్టం, సాయుధ బలగాల ప్రత్యేకాధికార చట్టం మొదలైన వాటికి మరొక అదనపు కూర్పు మాత్రమే. వాస్తవానికి భారతదేశంలో పాలకులకు ఏ చట్టాలతోనూ పనిలేదు. వేలాదిమందిని ఇక్కడ నిర్భయంగా, పచ్చిగా చంపుతారు. వాటిని ఎన్‌కౌంటర్ హత్యలుగా ముద్ర వేసేస్తారు. భారతదేశంలో ఇటువంటి న్యాయాతీత చావులు పేరుమోసిన క్రూర నియంతలను సైతం మించిపోయాయి.

### ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా విశాల ప్రజాస్వామిక ఉద్యమాన్ని నిర్మించండి!

మునుపటి ‘టాడా’, మైనారిటీ, అసమ్మతి వర్గాలపై దాడికి ఒక రాజకీయ ఆయుధంగా ఉపయోగించబడిందనేది స్పష్టం. గుజరాత్‌లో ‘టాడా’ క్రింద పెద్ద సంఖ్యలో అరెస్టులు జరిగాయన్నది పచ్చి నిజం. ‘ఉగ్రవాద’ కార్యకలాపాలని పిలవబడుతున్నవేవీ అక్కడ లేకున్నా, ట్రేడ్ యూనియన్ కార్మికులకు (రిలయన్స్ కార్మికులకు), మైనారిటీ, అసమ్మతి వర్గాలకు వ్యతిరేకంగా ఇది చురుకుగా ఉపయోగించ బడింది. జరిగిందానికి సాక్ష్యమేమిటంటే, టాడా క్రింద అరెస్టయిన వాళ్ళలో ఒక్క శాతం మాత్రమే నేరారోపణ ఎదుర్కొన్నారు. మరో మాటలో చెప్పాలంటే, ‘నేర’ కార్యకలాపాలకు సంబంధించిన సాక్ష్యం లేకుండా, వేలమంది టాడా కింద సం॥ల తరబడి జైలు జీవితం గడిపారు. వాస్తవానికి 25% కేసులు ఛార్జిషీటు తయారు కాకముందే రద్దయిపోయాయి. 35% మాత్రమే నేర విచారణకు తీసుకు రాబడ్డాయి, ఇందులో 95% నిర్దోషులను తేలిపోయింది. కానీ, ఈ క్రమంలో వేలమంది సం॥ల తరబడి జైళ్లలో గడిపారు.

ప్రస్తుత టాడా సైతం మరింత కర్కశంగా వుండేదే. ఇప్పటికే వేలాదిమంది కాల్చిచంపబడ్డారు, చిత్రహింసలకు గురయ్యారు, నిరంకుశంగా అరెస్టు చేయబడ్డారు. ఇప్పుడు ఉనికిలో వున్న చట్టాలతోనే ప్రభుత్వోద్యోగుల ట్రేడ్ యూనియన్ నిరసన జనవరిలో కర్కశంగా నలిపివేయ బడింది. చిన్నపాటి అసమ్మతి సైతం ప్రభుత్వ ఉక్కు పిడికిలి తాకిడికి గురయింది. అందువల్ల, ఇలాంటి నిరంకుశ చట్టాలు లేకుండానే ప్రభుత్వం రాక్షస చర్యలు తీసుకుంది. ఇక ఈ టాడా దేనికి దారి తీస్తుందో ఎవరికి వారు ఫలితమేమిటి అనేది ఊహించుకోవచ్చు.

టాడా విధింపు అవసరానికి ప్రాతిపదికగా ‘ఐ.ఎస్.ఐ. చర్యలు’, ‘మృదు స్వభావంగల ప్రభుత్వం’ వగైరా వగైరా గురించి పాలకుల, ప్రసార మాధ్యమాల ప్రచార ఉధృతి మితిమీరి పోయింది. కానీ, దాని వెనుక వాస్తవం మరొకటి. భారత పాలకులు సామ్రాజ్యవాదానికి మరింత మరింతగా దాసులుగా మారటంతో, వాళ్ళు ఆజ్ఞాపించిన విధానాలు ఇక్కడ అమలౌతూ, ఇప్పటికే పేదరికం బారిన పడిన ప్రజాసమూహాలు తీవ్ర నిస్సహాయ పరిస్థితులకు నెట్టబడ్డాయి. సామూహికంగా ఉద్యోగుల సంఖ్య తగ్గింపు, వేతనాల కోతలు, ధరల పెంపు, సబ్సిడీలలో కోత మొదలైనవి సంఘటిత కార్మికవర్గం, మధ్యతరగతి వర్గంలోని ఒక పెద్ద సెక్షన్‌ను సైతం దెబ్బతీస్తున్నాయి. ఉన్నత వర్గంలోని ఒక చిన్న సెక్షన్ మరియు టి.ఎన్.సి.లు తప్ప మొత్తం దేశం వినాశనం వైపు నెట్టబడుతున్నది. ధనిక, పేద వర్గాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసం బద్దలయ్యే పరిస్థితికి దారి తీస్తుందని పాలకవర్గాలకు తెలుసు. రాబోయే విస్ఫోటనం నుంచి తమను తాము రక్షించుకోడానికి టాడా లాంటి చట్టాలతో వాళ్ళకు వాళ్ళు సంసిద్ధ మౌతున్నారు మరియు పోలీసు, రక్షణ వ్యవస్థల ఖర్చుల కేటాయింపుల్ని పెద్ద ఎత్తున హెచ్చించటం ద్వారా ఆయుధాలను పెంచుకుంటున్నారు.

పెరుగుతున్న ఈ వర్గ పోరాట పరిస్థితిలో మనోస్థైర్యం లేని వాళ్ళు మాత్రమే సాయుధ పోరాట మార్గాన్ని వదిలిపెట్టాలని కబుర్లు చెప్తూ, 'పార్లమెంటరీ ప్రధాన స్రవంతి'లో కలసిపోతారు. పాలకులే ప్రాథమికంగా 'పార్లమెంటరీ ప్రధాన స్రవంతి'కి వెలుపల పనిచేస్తుంటే, అవినీతి, లంచగొండితనం, కుట్రలతో కుళ్ళి క్రుశించి పోయిన పాలకవర్గ డంబాచారాల ద్వారా సాధించేదేమీ లేదని ప్రజలు తెలుసుకున్నారు. ప్రజల్ని అణచివేస్తే, గోడకు కొట్టిన బంతిలా యాదృచ్ఛికంగా, హింసాత్మకంగానే వాళ్ళు తిరగబడతారు. ప్రజల ఈ కోపాన్నే కుల, మత ఆగ్రహావేశాల్లోకి మళ్ళించడానికి పాలకులు ప్రయత్నిస్తున్నారు. అందువల్ల 'పార్లమెంటరీ ప్రధాన స్రవంతి' గురించి ఉపన్యాసాలిస్తూ, భద్రంగా జీవించాలని ప్రయత్నించే మధ్యతరగతి వర్గం లేక తమ ఒంటి స్తంభం మేడల్లోంచి పనికిమాలిన చెత్త గురించి అమాయకంగా వాగుతున్న, బాగా మేపబడుతున్న స్వచ్ఛంద సంస్థలు (యన్.జి.ఓ.లు) తప్పక క్రింది విషయం గుర్తించాలి. భవిష్యత్తులో విప్లవహింస లేకపోతే మతపరమైన హింస, లేక అరాచక హింస ఏదో ఒకటి రాజ్యహింసతో పాటు కొనసాగుతుంటాయి. శాంతి, సుస్థిరత వగైరా ఉపన్యాసాలకు, ప్రజా సమూహాల (ఓట్ల) కోసం, డబ్బుకోసం, నిష్ప్రయోజనమైన ఆందోళనల కోసం రాజ్య/కుల దౌర్జన్యానికి పవిత్రత కల్పించబడుతున్నది.

అందువలన, శ్రామిక ప్రజలమీద పూర్తి స్థాయి దాడి నేపథ్యంలోనే టాడా ప్రవేశపెట్టడాన్ని చూడాలి. ఇటీవల, కేంద్ర మంత్రిమండలి ట్రేడ్ యూనియన్ చట్టానికి సంబంధించిన తాత్కాలిక షరతుల్ని కూడా సవరించడానికి నిర్ణయించింది, ఆ విధంగా కార్మికవర్గ యొక్క హక్కుల్ని ఇంకొంత అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నది. పనిలోకి తీసుకోడానికి, ఎప్పుడుపడితే అప్పుడు పనిలోంచి తొలగించడానికి అనువుగా వుండే మరింత సరళ-అస్థిరమైన కార్మిక వ్యవస్థ కావాలంటూ సామ్రాజ్యవాదులు చాలా కాలం నుండి డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఆ దిశలో వేసిన మొదటి అడుగే ట్రేడ్ యూనియన్ చట్టంలో సవరణలు. అది మరింతగా కొనసాగుతుంది.

నేడు, పెరుగుతున్న పాలకవర్గాల ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా నిజమైన ప్రజాస్వామిక వాదులంతా వీధుల్లోకి వచ్చి, మిలిటెంట్‌గా పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. సి.ఎల్.ఏ. బిల్లు శాసనంగా మారకుండా అడ్డుకోవడానికి విశాల ప్రజాస్వామిక ఉద్యమం అవసరం. ప్రజల ఆగ్రహంపట్ల బిజెపి, దాని తొత్తులు జాగరూకతతో వుండేలా చేద్దాం. అంతేగాక, తాను స్వంతంగా సృష్టించిన సిసలైన ఉగ్రవాద-వ్యతిరేక చట్టంచే తనే జీవితఖైదు విధించబడిన నవాజ్‌షరీఫ్ (పాకిస్తాన్) ఉదంతం నుంచి వీళ్ళంతా సరైన గుణపాఠం నేర్చుకోవటం మంచిది. ❑

(35వ పేజీ తరువాయి)

అణచివేయటం ఆపితే, మరిన్ని డ్యామ్‌లు మేము నిర్మిస్తాం'' అని వాళ్ళు అంటున్నారు. 'జవహర్ రోజ్‌గార్ యోజన' కింద, ప్రభుత్వం నిర్మించిన చెక్‌డ్యామ్‌లు అన్నిచోట్లా మమ్మల్ని నిరుత్సాహపరిచాయని వాళ్ళు వేలెత్తి చూపుతున్నారు. ప్రజలు ఇప్పుడు ప్రభుత్వంమీద పూర్తిగా నమ్మకం కోల్పోయినట్లు కన్పిస్తున్నది.

ఖాయంగానే, జరుగనున్న పోరాటం ముందుంది, భానుప్రతాప్, అతని సహచరులు వారి కొత్త డ్యామ్ కొరకు పథకాల గురించి ఉత్సాహంగా వున్నారు. 'క్వెన్వర్ బీర్‌స్కీమ్' ప్రాజెక్టుకు చాలా కాలం క్రితమే ప్రభుత్వం సర్వే పూర్తి చేసిందని, 70ల నాటి జయప్రకాశ్ ఉద్యమ కాలం (నారాయణ్) నుంచి అది పెండింగులో వుందని వాళ్ళు చెప్పారు. ఇంతవరకు పని జరిగిందేమీ లేదని, మా స్వంతంగా మేమే ఇప్పుడు చేస్తామని మిగతావాళ్ళు గొంతు కలిపారు. మొత్తం ఖరీదు రెండు కోట్లకు తక్కువ కాదని వాళ్ళు అంచనా కట్టారు. సుమారు 50,000 ఎకరాల భూమికి ఈ డ్యామ్ నీరు పారిస్తుందని, 30 గ్రామాలు లబ్ధి పొందుతాయని ఊహిస్తున్నారు.

అంచనా కట్టిన 2 కోట్లు ప్రజలు ఎలా తేగలరు? ప్రజల నుండి 'చందా సుమారు 80 లక్షల రూ॥లను సేకరించగలమనే నమ్మకం వుందని, 'శ్రమదానం'లో ప్రతి గ్రామం వుంటుందని, 'సమితి' కార్యదర్శి శివకుమార్ సింగ్ హర్వార్ చెప్పాడు. వాస్తవంలో, ప్రతి గ్రామం ఒక్కొక్క దానికి ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేకమైన 'సమితి' కలిగి వుండి, శ్రమదానం, నిధులు ప్రోగుచేయటాన్ని అది పర్యవేక్షిస్తుంది.

ఏదో కొందరు క్వెన్వర్ ప్రజల శ్రద్ధతో చేపట్టబడింది కాదు బెల్దాహ్ డ్యామ్. అటువంటి ఇంకొన్ని డ్యామ్‌లు కండ్లముందు కన్పిస్తున్నట్లున్నాయి. ధోబాని నదిపై కవల్‌దాగ్ డ్యామ్, ఫుల్వార్ డ్యామ్ రెండూ నిర్దిష్ట పథకాలు రూపొందించబడుతున్నాయి. ఇంకా సెనేరి, బీర్‌బంధా, సోనాదిహ్ వద్ద డ్యామ్‌ల నిర్మాణానికి నూతన కమిటీలు ప్రారంభించాలనే పథకాలు కూడా వున్నాయి. లెస్లీగంజ్‌లో పీరీనదిపై ప్రభుత్వం నిర్మించిన పెద్ద డ్యామ్, కాలువ చాలా సం॥లుగా నిద్రాణమై వుంది. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు దీనివైపుగా పనిచేయడానికి ఇప్పటికే కమిటీలు నిర్మించారు.

ఇక్కడ ఇప్పుడు ప్రజలు స్వయం అభివృద్ధికి అనంతమైన అవకాశాలు కల్పించే నూతన ఝార్ఖండ్ దృష్టితో వున్నారు. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటివి నిర్మించటంతో అలాంటి ప్రజాచోదక శక్తులు మరెన్నింటినో మన ఝార్ఖండ్ చూడనున్నదని వాళ్ళు చెప్పారు. మా అభివృద్ధిలోనూ, నిర్బంధం తీసుకు రావటంలోనూ ప్రభుత్వం జోక్యం చేసుకోవద్దు అనే షరతు ఒకటి వాళ్ళు చేర్చారు.

బహుశా నేడు గర్వా జిల్లా పలాము ప్రజలకు నూతన రాష్ట్రం గురించి, దాని నూతన ప్రభుత్వం గురించి బాధపడే కంటే, ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై పోరాటమే ముఖ్యమైనది. ❑

**ప్రభుత్వ హంతక బలగాల కిరాతకత్వానికి నేలరాలిన వీరనారల పెద్దాండ్ల**
**మహిళా అమరవీరులకు విప్లవ జోహార్లు!**

# సామ్రాజ్యవాద బందిపోట్ల ముఠా నాయకుడి ఎన్నిక

ఎట్టకేలకు, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి చెందిన జార్జి బుష్ గెలిచాడు. డెమొక్రటిక్ పార్టీకి చెందిన అల్‌గోర్ ఓడిపోయాడు. కానీ, వీళ్ళిద్దరిలో ఎవరు గెలిచి, ఎవరు ఓడినా తేడా ఏమైనా వుందా? అమెరికా ప్రజలకు గానీ, ప్రపంచంలోని ఇతర దేశాల ప్రజలకు గానీ వాళ్ళలో ఎవరు గెల్చినా ఏమాత్రం ప్రయోజనం లేదు. ప్రయోజనమల్లా, వీళ్ళలో ఎవరో ఒకరికి మద్దతిచ్చిన శక్తివంతమైన వ్యాపార వర్గాలకే!

అమెరికా చరిత్రలోనే పోటాపోటీగా జరిగిన ఈ ఎన్నికల సందర్భంగా, అమెరికా ప్రజల సమస్యలు ఏవైనా ముందుకు వచ్చివుంటే, ఎన్నికల ఫలితాల నాటికి అవి పూర్తిగా మరుగున పడిపోయాయి. రెండు పార్టీల కేండిడేట్లూ ప్రపంచంలోకెల్లా అత్యంత శక్తివంతమైన అమెరికా అధ్యక్ష స్థానం చేజిక్కించుకోవటం కోసం ఎంత హీనస్థాయికైనా తలపడిపోయారు. బ్యాలెట్ పేపర్లు తప్పుల తడకలతో ఉన్నాయని, ప్రత్యేకించి నల్లజాతి లేక ఆఫ్రికన్ జాతి అమెరికన్లకు బ్యాలెట్ పేపర్లు ఇవ్వలేదని, ఓట్లు వేయనీయకుండా భయపెట్టారని బుష్, గోర్‌లు ఒకరిపై ఒకరు నిందలు మోపుకుంటూ పోరాటం అంతా న్యాయస్థానాల్లో మొదలుపెట్టారు.

అమెరికా ఎన్నికల పద్ధతిలోని ప్రత్యేకత ఏమిటంటే, అధ్యక్ష ఎన్నిక ఫలితం నిర్ణయించేది సామాన్య ప్రజల ఓట్లు కాదు, ఎలక్టోరల్ కాలేజీలో వచ్చే మెజారిటీ మాత్రమే నిర్ణయిస్తుంది. మొత్తం 538 'ఎలక్టర్స్' ఓటర్లు తమ ఓట్లు వేస్తారు. ఆ రాష్ట్రాల పరిమాణాన్ని (సైజ్) బట్టి, ఏ రాష్ట్రానికి ఎన్ని ఎలక్టోరల్ సీట్లు అన్నది పంపిణీ చేస్తారు. ఇలా వాషింగ్టన్, కాలిఫోర్నియా, ఫ్లోరిడా మొదలైన పెద్ద రాష్ట్రాలే అధ్యక్ష ఎన్నికల విజయంలో కీలకపాత్ర వహిస్తాయి. ఎందుకంటే, అక్కడే ఎక్కువ సంఖ్యలో ఎలక్టోరల్ సీట్లు వున్నాయి. ఎన్నికల్లో వివాదాస్పద రాష్ట్రంగా మారిన ఫ్లోరిడాలో ప్రస్తుతం 25 'ఎలక్టోరల్ కాలేజి' ఓట్లున్నాయి. ఈ ఓట్లలో ఏ అభ్యర్థికి ఈ రాష్ట్రంలోని ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ వస్తే, ఆ అభ్యర్థికే మొత్తం (25) ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు వస్తాయి (12 ఒకరికి, 13 ఒకరికి వచ్చినా, 13 వచ్చిన వాళ్ళకే మొత్తం 25 వచ్చినట్లు లెక్క). మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో, ఫ్లోరిడా మినహాయించి గోర్‌కి 260 ఓట్లు, బుష్‌కు 249 ఓట్లు వచ్చాయి. కానీ, ఫ్లోరిడాలో ఎవరికి మెజారిటీ వస్తే, వాళ్ళే అధ్యక్ష పదవిని గెలుచుకుంటారు. మొత్తం పోలయిన 970 లక్షల ఓట్లలో, 2 లక్షలు ఓట్లు గోర్‌కే అధికంగా వచ్చినా, ఫలితం ఏమీ వుండదు. ఇలాంటి విచిత్ర ఎన్నికల పద్ధతిలో పలుమార్లు పావులు అటూ ఇటూ కదిలాక అంతిమంగా బుష్షే 'గెలిచాడు'.

కానీ, దీనివలన నిజంగా ఏమైనా తేడా వుందా? పేద ప్రజలను దెబ్బతీసేలా, వ్యాపార వర్గాలకు మరింత సంపద పోగుపడేలా అమెరికా ఆర్థిక వ్యవస్థలో 'సంస్కరణలు' ప్రవేశపెట్టాడు 'రిపబ్లికన్' రీగన్. 'డెమోక్రాట్ క్లింటన్' తన హయాంలో ఆ సంస్కరణలను మరింత తీవ్రంగా అమలుచేసి, ఒకప్రక్క ప్రజలకు సాంఘిక భద్రత కల్పించే విషయాలలో కోతపెడ్తూ, మరోప్రక్క వందలకొద్దీ అతిపెద్ద కోటీశ్వరులను తయారుచేశాడు.

అరబ్ ప్రజలకు వ్యతిరేకంగా, జాత్యహంకార ఇజ్రాయిల్‌కు గట్టిగా మద్దతు పలకటం ద్వారా గోర్, బుష్‌లిద్దరూ యూదు ఓటర్లకు గాలం వేయటంలో ఒకరికొకరు ఏ మాత్రం తీసిపోలేదు. ఇరాక్‌పై యుద్ధాన్ని, అమెరికా ప్రెసిడెంట్‌గా బుష్ తండ్రి (అతగాడి పేరూ బుష్షే) ప్రారంభించగా, డెమోక్రాట్ క్లింటన్ దాన్ని కొనసాగించటమే కాదు, ఇరాక్‌పై దుర్మార్గమైన ఆంక్షలు విధించటం ద్వారా, లక్షలాది ఇరాక్ ప్రజలు, ముఖ్యంగా అమాయక మహిళలు, పిల్లల మరణానికి కారణమయ్యాడు. కొసావో, బాల్కన్స్ పైకి కూడా తన దాడిని విస్తరించాడు. మరి, ఈ ఇద్దరు అభ్యర్థులు లేదా రెండు పార్టీల మధ్య ఏం తేడా వుంది?

అభ్యర్థులకు నిధులివ్వటం ద్వారానూ, నిలబెట్టడం ద్వారానూ డబ్బు సంచులుగల లాబీల ప్రాబల్యం ఎటువంటిదో కూడా ఈ ఎన్నికలు నగ్నంగానే ప్రదర్శించినాయి. గెలిచిన అభ్యర్థి కూడా బహిరంగంగానే ఈ లాబీలకి తగిన ప్రతిఫలం కట్టబెడ్తాడు. వాళ్ళు ఖర్చుపెట్టిన డబ్బు చూస్తే కళ్ళు చెదరక మానవు. అధ్యక్ష ఎన్నికలకు, కాంగ్రెస్ ఎలక్షన్స్‌కు 1996 ఎన్నికలలో ఖర్చుపెట్టిన దానికంటే రెండు రెట్లు ఎక్కువగా అంటే 4 బిలియన్ డాలర్ల మేరకు (18 వేల కోట్ల రూపాయలు) భారీ మొత్తంలో ఖర్చు పెట్టారు. నేర చరిత్ర గల వాళ్ళకు ఓటు హక్కు లేకుండా చేయటం ద్వారా, విస్తృతమైన ప్రజానీకాన్ని ఎన్నికల్లో భాగస్వాములు కాకుండా చేసారు. దాదాపు 3వ వంతు నల్లజాతి ప్రజలపై ఆ విధంగా నేరాలు మోపటం ద్వారా, ప్రత్యేకించి వాళ్ళకు ఆ ప్రాథమిక హక్కే లేకుండా చేసారు.

ఈ ఎన్నికల్లో ప్రత్యేకించి రోత పుట్టించే అంశం ఏమిటంటే, భారతీయ అమెరికన్ల పాత్ర. భారతదేశంలోని ఫాసిస్టు బిజెపికి మద్దతిస్తున్న ఈ యన్.ఆర్.ఐ.లు (నాన్ రెసిడెంట్ ఇండియన్స్) భారతదేశంలోని నిరుపేదల కొరకు పైసా కూడా ఖర్చు చేయటానికి సిద్ధపడటం లేదు. కానీ, ఈ 'భారతీయ అమెరికన్లు' అమెరికా అధ్యక్ష ఎన్నికల కొరకు 10 మిలియన్లు (47 కోట్ల రూ॥లు) ఖర్చు పెట్టారు. అదేగాక, హిల్లరీ క్లింటన్ సెనేట్‌కు ఎన్నిక కావటం కొరకు 1 మిలియన్ డాలర్లు (4.5 కోట్ల రూ॥లు) ఖర్చుపెట్టారు. హిందూత్వ సంస్కృతిని విదేశాలలో వ్యాపింప చేస్తున్నట్లుగా కపట నాటకమాడుతున్న బానిస బుద్ధిగల ఈ మోసగాళ్ళు, భారతదేశంలో అమెరికన్ సామ్రాజ్యవాదపు విధానాలు అమలు చేయించటం కోసం ముఖ్యమైన ఏజెంటుగిరీనే చేస్తున్నారు. అమెరికా ఎన్నికలలో ఈ విధమైన 'సామంత సేవలు' ద్వారా విదేశీ యజమానులపట్ల తమ విధేయతను యన్.ఆర్.ఐ.లు చాటుకుంటున్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెల్చినా, ఇంటా బయటా దాని సామ్రాజ్యవాద విధానాల్లో ఎటువంటి మార్పులు రాకపోయినా, ప్రసార మాధ్యమాలు మాత్రం అధ్యక్ష ఎన్నికలు ప్రపంచం మొత్తానికి అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నట్లుగా హడావిడి చేసాయి. అయితే, ఒక్కటి మాత్రం నిజం. ఏకైక అగ్రరాజ్యంగా కొనసాగుతూ, అమెరికా సామ్రాజ్యవాదం నేడు ప్రపంచ ప్రజలకు ప్రథమ శత్రువుగానే వున్నది. అందువలన, అమెరికా అధ్యక్షుడు అంటే సామ్రాజ్యవాద బందిపోట్ల ముఠాకు నాయకుడే తప్ప మరోటి కాదు. విజేత బుష్‌ని ప్రపంచ పీడిత ప్రజలు నెంబర్‌వన్ బందిపోటుగానే తప్ప మరోలా చూడలేరు కూడా... ❑

**(44వ పేజీ తరువాయి)**

ప్రజా గెరిల్లా సైన్యం ఆవిర్భావాన్ని ప్రకటించిన క్షణాల్లో ఉత్తేజ భరితంగా సాగిన సంఘటనల పరంపర ఇది.

పి.జి.ఏ. ఆవిర్భావం సందర్భంగా రోజుపొడవునా కార్యక్రమాలు జరిగాయి. పార్టీ, పి.జి.ఏ. పతాకావిష్కరణలు, స్థూపావిష్కరణ, పి.జి.ఏ. ఆవిర్భావ ప్రకటన, సి.సి. సందేశం, ఇతర రాష్ట్ర కమిటీల సందేశాలు, కేంద్రకమిటీ మొదలుకుని మహిళా కామ్రేడ్స్, స్పెషల్ స్క్వాడ్ కమాండర్ల వరకు, చేసిన ప్రసంగాలు, వక్తల ప్రసంగాల మధ్య ఉత్తేజకరంగా జననాట్యమండలి సాంస్కృతిక కార్యక్రమాలు, కొత్త పాటలు, నృత్యాలు, 'స్కిట్'లూ పి.జి.ఏ. ఆవిర్భావ సందర్భాన్ని ఉత్తేజకరంగా మల్చాయి.

**కార్యక్రమ వివరాలు :**


వాయిద్యాల కవాతుభేరీకి అనుగుణంగా వందమంది పోరాట యోధులు, కామ్రేడ్స్ పిడికిళ్ళెత్తి పార్టీ ఎర్రజెండాకు, ప్రజా గెరిల్లా సైన్య జెండాకు, అమరవీరుల స్మారక స్థూపానికి రెడ్‌శాల్యూట్స్ చేశారు.

ఈ భారత ప్రజా గెరిల్లా సైన్యపు విన్యాసానికి, భారత దళారీ, కేంద్రకమిటీ సభ్యుడు మిలటరీ వ్యవహారాలపై కేంద్ర సబ్‌కమిటీ కార్యదర్శి కా॥ బసవరాజ్ పి.జి.ఏ. ఏర్పాటును ప్రారంభించాడు. **''భారత విప్లవంలో ఇదొక మలుపు''** అని ఆయన చాటాడు. తరువాత పి.జి.ఏ. ఆవిర్భావం భారత విప్లవంలో గుణాత్మకమైన అడుగు అని ప్రకటించాడు. ప్రధాన, ద్వితీయ పునాది బలగాలనే మూడు బలగాలూ పి.జి.ఏ.లో మూడు విభాగాలుగా వుంటాయని ఆయన చెప్పాడు.

పి.జి.ఏ.కి. చెందిన ఏ.పి. విభాగానికి కా॥ బసవరాజ్ కేంద్రకమిటీ సందేశాన్ని చదివి వినిపించాడు. ''ప్రజాసైన్యం లేకుండా ప్రజలకుండేదేమీ లేదు'' అనే ముఖ్యమైన మావో సూక్తిని సి.సి. సందేశం ఉటంకించింది. ''ఇది భారతదేశ కార్మికవర్గపు మొట్టమొదటి రెగ్యులర్ గెరిల్లా సైన్యం అని కూడా ఆ సందేశం ప్రకటించింది. దేశంలో భూస్వామ్యవాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించే భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించే పీడిత ప్రజల సైన్యమిది అంటూ ఆ సందేశం తెలిపింది.

కా॥ బసవరాజు పి.జి.ఏ. ప్రతిజ్ఞ చదవగా, పి.జి.ఏ.కు చెందిన కమాండర్లు, మహిళా, పురుష పోరాటయోధులు తిరిగి ప్రతిజ్ఞ చేశారు.

## చిరస్మరణీయుడు



**ఉదయం నుంచి ఎక్కడ చూసినా పి.జి.ఏ. ఆవిర్భావపు ఆనందోత్సాహాల పెనుసందడి; మాటలు, చెణుకులు, నవ్వులు, నినాదాలు, కలబోతలు; ఒక విప్లవోద్యమ మూలమలుపులో, ఒక మహా చారిత్రక ఘటనలో పాల్గొంటున్న అనిర్వచనీయానుభూతితో, ఆనంద విషాదాలు మూర్తీభవించిన భారమైన వాతావరణంలో కామ్రేడ్స్ అందరి మనసుల్లో కలుక్కుమంటూ ఓ చేదునిజం, ఓ విషాద స్మృతి... అందరి హృదయాల్లో ఓ మనిషి గురించిన జ్ఞాపకం. ఓ నెత్తుటి జ్ఞాపకం గురించిన అనుభూతి. మహేష్ లేడు.' సత్యాన్ని సాయుధంగా వుండమంటూ' మనిషిని ప్రేమించిన, కా॥ మహేష్ అక్కడ లేడు. గత కొన్నేళ్ళుగా ఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి రూపురేఖలు తీర్చిదిద్దిన నేత ఇపుడక్కడ లేడు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇక్కడే, ఈ లోయలోనే ఈ పచ్చని అడవిలోనే రాష్ట్రకమిటీ సమావేశంలో పాల్గొని రాష్ట్ర ఉద్యమ దిద్దుబాటు ముసాయిదాను రూపొందించి బయటకు వెళ్ళిన కా॥ మహేష్ కేవలం 15 రోజుల లోపే బెంగుళూరు కోవర్టు కుట్రలో చిక్కుకుని అమరుడయ్యాడు. అక్కడ బారులు తీరి నిల్చున్న కామ్రేడ్స్‌లో దాదాపు ప్రతి ఒక్కరికీ కా॥ మహేష్ పరిచయమే. విప్లవోద్యమ సంస్కృతిలో క్లుప్తతకు, స్పష్టతకు, నిరాడంబరతకు ప్రతీకగా నిలిచిన మహేష్ తన సహచరనేతలతో సహా అమరుడయ్యాడు. కనురెప్పపాటులో జరిగిన విద్రోహం..... ఉద్యమం పూడ్చుకోలేని ఒక వెలితి.... సరిగ్గా సంవత్సరం తరువాత అదే అడవి.... అదే సహచరులు.... అవే కలయికలు.... కానీ ఓ కొత్త సృష్టి.... ప్రజాగెరిల్లా సైన్యం.... భారత ప్రప్రథమ ప్రజాసైన్యం.... ఆ వీరుల వీరత్వాన్నే తిరిగి ఇప్పుడీ నేల వెచ్చగా కలగంటోంది. నిజమే... జీవితాన్ని ప్రేమించిన వాళ్ళ అమరత్వం అంతమయ్యే జీవితం కాదు. అది ఓ మహోన్నత సజీవ సత్యం... పి.జి.ఏ. ఆవిర్భావ సంఘటనలో పాల్గొన్న, ఆ అడవిలో మహేష్ మాట, బాటతో పరిచయమున్న కామ్రేడ్స్ అందరిలో ఇవే భావాలు, బాధామయ అనుభూతులు. నిజమే... ఎర్రజెండా ఎరుపెక్కింది.... నెత్తుటి నిప్పు ముద్దల సాక్షిగా ఎర్రజెండా ఎరుపెక్కింది.**

భూస్వామ్య పాలకవర్గాలు కంపిస్తాయి.

ఆంధ్రరాష్ట్ర కార్యదర్శి కా॥ శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించాడు. ఈ సందర్భం ప్రాముఖ్యతను గురించి క్లుప్తంగా వివరిస్తూ వుపన్యసించాడు.

మిలటరీ కార్యక్రమాలపై ఏ.పి. రాష్ట్ర సబ్ కమిటీకి చెందిన కా॥ బాలక్రిష్ణ పి.జి.ఏ. జెండాను ఆవిష్కరించాడు. సుత్తి కొడవలితో మిళితమైన రైఫిల్ చిహ్నంగల ఎర్రజెండా చిరుగాలికి రెపరెపలాడింది.

జననాట్యమండలికి చెందిన కా॥ ఉమ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించింది. భారత నూతన ప్రజాస్వామిక విప్లవానికి తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల గురించి ప్రసంగించింది.

భారత పీడిత ప్రజల సుదీర్ఘ స్వప్నం నిజమైంది.

కర్నాటక నుండి కా॥ సురేష్, తమిళనాడు నుండి కా॥ రఘు, ఢిల్లీ నుండి కా॥ శ్రీకాంత్‌లు కూడా ఈ సందర్భంగా ఉపన్యసించారు.

కా॥ సురేష్ భారత విస్తరణవాదంపై మాట్లాడాడు. భారత విస్తరణవాదం అర్ధవలస-అర్ధభూస్వామ్య స్వభావం కలదని, ఇది దక్షిణాసియా జాతులు, ప్రజలను భారత రాజ్యంతో వైరుధ్యంలోకి తీసుకొస్తున్నదని చెప్పాడు. భారతదేశంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పురోగమనానికి ఇది అనుకూలాంశం. ఇది దక్షిణాసియా ప్రజలతో ఐక్య సంఘటనకు సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్], పి.జి.ఏ.లకు మంచి అవకాశాలను కల్పిస్తుందని అన్నాడు.

**(తరువాయి 24వ పేజీలో)**

# భారత ప్రజా గెరిల్లా సైన్యం ఆవిర్భావం

**స్థలం** : ఆంధ్రప్రదేశ్‌లోని దట్టమైన అడవుల్లో ఒకానొక ప్రాంతం.

**తేదీ** : డిసెంబరు 2, 2000.

**సందర్భం** : సి.పి.ఐ. (యం-యల్) [పీపుల్స్‌వార్] కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీలు అమరులైన సం॥రం తరువాత.

**లక్ష్యం** : పి.జి.ఏ. ఏర్పాటును అధికారికంగా ప్రకటించడం.

భారత ప్రజాయుద్ధ చరిత్రలో అదొక చిరస్మరణీయమైన

లెఫ్ట్, రైట్, లెఫ్ట్, .....

లెఫ్ట్, రైట్, లెఫ్ట్....

దిక్కులు పిక్కటిల్లేలా యుద్ధ భేరీని మోగిస్తున్న సైనిక వాయిద్య బృందం... ప్రజా గెరిల్లా సైన్య ఆవిర్భావపు చారిత్రక ఘట్టంలో పాల్గొంటున్న భావోద్వేగంతో సైనిక వాయిద్యాలకు అనుగుణంగా కదంతొక్కుతూ ముందు ప్రధాన బలగాలు (ప్లాటూన్), ఆ తర్వాత ద్వితీయ బలగాలు (ఎస్.జి.యస్., యల్.జి.యస్, జె.యన్.యం.లు), ఆ వెనుక పునాది బలగాలు (ప్రజా మిలీషియా); మిలటరీ గ్రౌండ్‌లో బారులు తీరిన



ఘట్టం. నక్సల్బరీ వసంత మేఘ ఘర్జన కాలం నుండి గడచిన 30 సం॥ల పైగా పీడిత ప్రజల విముక్తి కోసం కోసం, నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యం కోసం అచంచల దీక్షాదక్షతలతో పోరాడుతూ, నిస్వార్థ త్యాగాలతో నేలకొరిగిన వందలాది, వేలాది ప్రజాయుద్ధ వీరుల ఆశయ సాఫల్యం కోసం భారతదేశంలో నూతన సైనిక నిర్మాణం ఏర్పడిన విశిష్టమైన ఘటన అది. అది ప్రజాగెరిల్లా సైన్యం. అది భారతదేశపు ప్రప్రథమ రెగ్యులర్ గెరిల్లా సైన్యం. కా॥ మావో పేర్కొన్న మూడు మంతదండ్రాలలో ఒకటైన ప్రజాసైన్యం. భారతదేశ విప్లవచరిత్రలో ఆవిర్భవించిన మహత్తర దినం అది. నాటి రష్యా, చైనా, వియత్నాంలతోపాటు, నేటి ఫిలిప్పైన్స్, పెరూ, తదితర దేశాల విప్లవ గెరిల్లా యుద్ధ పంథాను అధ్యయనం చేస్తూ వాటిని మనదేశ పరిస్థితులకు అన్వయిస్తూ గత మూడు దశాబ్దాలుగా దేశంలో విప్లవోద్యమం గడించిన అనుభవాలు నేడు ప్రజాగెరిల్లా సైన్య రూపంలో ఫలించాయి.

వందమంది ప్రజాగెరిల్లా సైన్య యోధులు, కమాండర్లు, స్త్రీ పురుషులు.... హృదయాల్లో రక్తం వుప్పొంగించే అమరుల చిరస్మృతులతో చేతుల్లో ఎర్రని బావుటాలు, రంగురంగుల ప్లేకార్డులు పట్టుకుని దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ సాగిన ఊరేగింపూ.... ఆలీవ్‌గ్రీన్ యూనిఫారాలు, రెడ్‌స్టార్ పొదిగిన టోపీలు ధరించి, భుజాల మీద తుపాకులు వేలాడుతుండగా సాగిన ఆ ఊరేగింపు పొడవునా ప్రజా గెరిల్లాల నినాదాలు....''ప్రజాగెరిల్లా సైన్యం వర్ధిల్లాలి'', ''కొయ్యూరు, తాళ్ళవెల్లి, చంద్రగిరి, పెదతూండ్ల, జెహనాబాద్, యాక్షన్ టీమ్ అమరవీరులకు జోహార్లు'' ''అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం'', ''గ్రామరాజ్య కమిటీలు నిర్మిద్దాం'' ''విముక్తి ప్రాంత లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం'', ''పి.జి.ఏ.ను శత్రు ఆయుధాలతో సాయుధం చేద్దాం'' వంటి నినాదాలతో ప్రతిధ్వనించిపోయిన లోయ.....

**(తరువాయి 43వ పేజీలో)**